CC-O. In Public Domain. Digitized by eGangotri

బాలల
మహాభారతం

మూడవ భాగం



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

బాలల
మహాభారతం

మూడవ భాగము

ఆంగ్ల మూలం: శ్రీ రాఘవేశానంద స్వామి
తెలుగు సేత: శ్రీ జ్ఞానదానంద స్వామి
చిత్రములు: పద్మవాసన్

శ్రీరామకృష్ణ మఠము
మైలాపూరు : : మద్రాసు – 600 004

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

Published by :
© The President.
Sri Ramakrishna Math,
Mylapore, Madras 600 004

All Rights Reserved
First Edition
I-10M 3C-5-94
ISBN 81-7120-647-6
ISBN 81-7120-318-3

Printed in India at
Sri Ramakrishna Math Printing Press,
Mylapore, Madras 600 004.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri



విషయసూచిక

విరాటపర్వం

పుట

1. పాండవుల రహస్యాలోచన - విరాటనగర ప్రవేశం ... 1
2. విరటుని కొలువులో - పాండవులు ... 3
3. కీచకుని నీచ దృష్టికి గురైన ద్రౌపది ... 5
4. ద్రౌపది భీముని ఆశ్రయించుట ... 7
5. కీచక వధ ... 7
6. గోగణ హరణం ... 9
7. ఉత్తరుని ప్రజ్ఞలు ... 11
8. అర్జునుడు ఉత్తరకుమారునికి ధైర్యము చెప్పుట ... 12
9. ఉత్తర గోగ్రహణం ... 14
10. దుర్యోధన గర్వభంగం ... 16
11. నిజరూపాలలో - పాండవులు ... 18

ఉద్యోగపర్వం

12. ద్వారకలో - దుర్యోధనార్జునులు ... 20
13. సంధి ప్రయత్నములు ... 24
14. సంజయ రాయబారం ... 24
15. దుర్యోధనుని యుద్ధకాంక్ష ... 26
16. సంధి ... సమరం - ? ... 29
17. ద్రౌపది విన్నపం ... 31
18. కృష్ణునికి ఘనస్వాగతం ... 33
19. విదురుని ఆతిథ్యం ... 34
20. కౌరవసభలో కృష్ణుడు ... 35
21. దుర్యోధనుని వితండవాదం ... 38
22. శ్రీకృష్ణుని విశ్వరూపం ... 39
23. కర్ణుడికి వాసుదేవుని ఉపదేశం ... 42
24. కుంతి - కర్ణుడు ... 44
25. యుద్ధ సన్నాహాలు ... 46
26. రాయబారిగా - ఉలూకుడు ... 48
27. భీష్ముని ఏకైక శత్రువు ... 49



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ముందుమాట

బాలల మహాభారతం రెండవ భాగంలో వీరులు, ఉత్తములు ఐన పాండవులు ఎలా దురాత్ములైన తమ కౌరవ దాయాదులచేత వంచించబడి పన్నెండేళ్లు వనవాసానికి పంపబడిందీ మనం చూశాం. వనవాసానంతరం వారు ఒక సంవత్సరంపాటు అజ్ఞాతవాసంలో వుండాలి. ఈ భాగంలో ఆ సంవత్సరకాలంలో జరిగిన అద్భుత సంఘటనలను మనం చూస్తాం. చిట్టచివరకు పాండవులు తమ అజ్ఞాతవాసం పూర్తిగావించి, తమ రాజ్యభాగాన్ని కోరగా, కౌరవులు ఒక్క అంగుళం నేలను కూడా యివ్వటానికి నిరాకరించారు. శ్రీకృష్ణుడు స్వయంగా రాయబారిగా వెళ్లినా, ఫలితం శూన్యమే అయింది. కుంతి కూడా దుర్యోధనుడికి అండగావున్న తన ప్రథమ సంతానమైన కర్ణుణ్ణి తమ పక్షానికి త్రిప్పుకోవాలని ప్రయత్నించినా, ఫలించలేదు. ఒక ఘోరసంగ్రామం అనివార్యమైంది.

ఈ భాగం మనలను ఆ ఘోర విషాదాంతం అంచులకు తీసుకెళుతుంది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

విరాటపర్వం

1. పాండవుల రహస్యాలోచన – విరాటనగర ప్రవేశం

పాండవులు, ద్రౌపది - ధౌమ్య సమేతంగా ఒక ఏకాంత ప్రదేశంలో - భవిష్యత్తులో తమరి కర్తవ్యాన్ని గురించి ఆలోచించి నిర్ణయం తీసుకుందుకు సమావేశ మయ్యారు.

ధర్మరాజు అర్జునుడితో - ''అర్జునా! మనం శత్రువులకు తెలియకుండా ఒక యేడాదిపాటు మరుగ్గా ఉండి గడిపేందుకు వీలైన ప్రదేశ మేదంటావ్'' అని సలహా అడిగాడు.

అందుకు అర్జునుడు: నా దృష్టిలో పాంచాల చేది మత్స్య మగధ శూరసేన కళింగ విదేహ బాహ్లీక - ఇవన్నీ కూడ కౌరవ రాజ్యానికి దూరంగా ఉన్న సుభిక్షమైన రాజ్యాలే. వీటిలో ఏదైనా ఎన్నుకోడం క్షేమం అన్నాడు.

''ఆ... అయితే మత్స్యదేశం మన అజ్ఞాతవాసానికి అన్ని విధాలా అనువైంది. ఎందుకంటే, మత్స్యదేశపు రాజైన విరాటుడు వయసులో పెద్దవాడు - సుజనహితుడు, ఉదారుడు, శక్తిమంతుడూను..., అందుకు - అంతా సరే'' నన్నారు.

'నేను బ్రాహ్మణుడిలా మారువేషం వేసుకుంటాను. కంకుడు అనే పేరుతో ఉంటాను. జూదరిగా, పాచికలాటలో ఆ రాజును సంతోషపెడుతూంటాను. శాస్త్రపాండిత్యమున్న వాడిని. పంచాంగం గుణించగలను - జ్యోతిష్యం చెప్పగలను, పుణ్యకథాకథనం చేస్తూ వినోదమూ కల్గించగలను. ఒకవేళ రాజు నా యోగ్యతావివరా లడిగినట్లయితే - ధర్మరాజుకి మిత్రుణ్ణి, ప్రాణతుల్యుణ్ణి' - అని చెబుతానంటూ తన నిర్ణయాన్ని చెప్పి, భీముణ్ణి నీ యుక్తేమిటని అడిగాడు.

భీముడు, 'తాను వలలుడు అనే పేరుతో వంటలవాడుగా పాక కళాప్రవీణుడుగా ప్రవేశిస్తాను. ఇంతకు మును పెన్నడూ రుచిచూసి ఎరుగని రకరకాల వంటలు, పిండివంటలు చేసి రాజును తృప్తిపరుస్తా' నన్నాడు.

అప్పుడిక యుధిష్ఠిరుడు అర్జునుని వంకతిరిగి - 'అర్జునా! నీ పన్నాగ మెట్టిదో...? ఏ రకమైన వృత్తిని చేపట్టాలను కుంటున్నావ్? నీ శౌర్యాన్ని ఎలా మరుగు పరచదలచావ్?' అనడిగాడు.

''...నేను బృహన్నల అనే పేరుతో పేడిరూపంలో ఉండదలచాను. ధనుస్సు మోపడంవల్ల భుజంమీద, పిడికిలి బిగించి నారి సారించినందువల్ల ముంజేతులమీది మచ్చలు గురుతులు కనబడకుండా దాచడం వేరోవిధంగా కష్టం కనుకనే ఆ వేషాన్ని ఎన్నుకున్నాను. ముంజేతి గుర్తులు కనబడకుండా తెల్లని



3MB2

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శంఖుగాజులు ధరిస్తాను. ఆడవారిలా జడ వేసుకుంటాను. అంతఃపుర స్త్రీలకు ఆటా - పాటా నేర్పిస్తాను. ఆ ధర్మరాజు రాజ్యంలో ద్రౌపదిని తన నాట్య - గానాల నలరించే నేను, ఇప్పుడు ఉద్యోగాన్వేషణలో ఇంతదూరం రావలసి వచ్చిందని'' చెబుతా నన్నాడు.

''భేష్... భేష్...''

మరైతే, నకులా! నీ ఉద్యోగ మేమిటో! అసలే నీకు మొహమాటం, బిడియమూను...,

'నేను దామగ్రంథి అనే పేరుతో విరాటరాజు అశ్వశాలలో అశ్వరక్షకుడుగా పనికి చేరుతాను. నాకూ మీలా గుఱ్ఱాలంటే మక్కువే గదామరి...' అంటూ బదులు చెప్పాడు.

సెబాష్...!

అయితే, సహదేవా! నీ ఉద్దేశం...?

''నేను తంత్రీపాలుడనే నామధేయంతో విరాటుని పశుగణాన్ని కాపాడుతుంటా'' నన్నాడు. ఇంకేం... బావుంది - అంటూ చివరికి ధర్మరాజు ద్రౌపదిని - ''ఓ ద్రౌపదీ! నీవు మా కందరికీ, మా ప్రాణాలకంటె కూడ ప్రియమైన దానివి. నీవు మమ్మల్ని తల్లిలా కాపాడుతూ ఉన్నావు... అక్కలా ఆదరణ చూపుతున్నావు. నీవు సద్వంశంలో జన్మించినదానవు - సంస్కారవంతురాలవు... మహారాణివి. కష్టపడి పనిచేయడ మంటే, ఏమాత్రం అలవాటు లేనిదానివే... ఏం చేద్దామని నిర్ణయించుకున్నావ్'' అని ప్రశ్నించాడు.

అంతా విని ద్రౌపది చిరునవ్వు నవ్వి, - ''విరాటుని రాణివాసంలో మహారాణికి పరిచారికనై ఉంటాను. సైరంధ్రి అనే పేరుతో పరిచర్యలు చేస్తూంటాను. యుధిష్ఠిరుని రాణివాసంలో చెలికత్తెగా సేవలందించానని బుకాయిస్తానని'' బదులు చెప్పింది.

భేషోభేషు...! అయితే ఒక్క విషయం గమనించాలి సుమా... ''ప్రపంచంలో ఎన్నో వక్రమార్గాలున్నాయి. నీకు ఈ ప్రపంచం పోకడ అంతగా తెలియదు. అందుకని జాగ్రత్తగా వ్యవహరించాలి. విషయలోలురు, దుండగులు, కిరాతకుల దృష్టికి నీవు గురికాకుండా అనుక్షణం మెలకువతో మసులుకోవాలి సుమా'' అంటూ హెచ్చరిక మరీ చేశాడు.



అటుపిమ్మట ధర్మరాజు - ధౌమ్యుడు, మిగిలిన విప్రులతో - 'మా అజ్ఞాతవాసానికి అనువైన ఏర్పాట్లు తృప్తిగా సమకూరాయి కనుక మీరిక మీ మీ నివాసాలకి తిరిగి చేరుకోవచ్చు' - అనగానే, ధౌమ్యుడు మిగిలినవారు వారిని ''దైవం అనుకూలించేనని, పునర్దర్శన మయ్యేనని'' దీవించి, సెలవుతీసుకు వెళ్లిపోయారు.

అప్పుడిక పాండవులు తమ కత్తులు డాళ్లు మున్నగు ఆయుధాలు, ఊసరవెల్లి చర్మాల చేతిమేజోళ్ళు వెంటదీసుకుని యమునా నదికి దక్షిణతీరాన నున్న మత్స్యదేశం వైపు ప్రయాణం సాగించారు.

''ఆహా, వచ్చేసినట్లే... అదుగో విరాటరాజు రాజధానీ నగరపు జాడలు ఇంత దూరానికే ఎంత బాగానో కనబడుతున్నాయి. ఈ రాత్రికి యిక్కడే విశ్రాంతి తీసుకుందాం. నాకు బాగా అలసటగా ఉంది. ఇక అడుగు ముందుకు నడవలేను'' - అన్నది ద్రౌపది.

కానీ, ఆగకుండా ప్రయాణం సాగించి ఇంకొంత ముందుకు వెడితే, నగరానికి చేరువైనట్లు ఉంటుందిగదా! అని ఆలోచించి ధర్మరాజు అర్జునునితో - ''ద్రౌపదిని బుజాలపై ఎక్కించుకుని నడవ'' మన్నాడు. సరేనని అర్జునుడు ద్రౌపదిని బుజాలపై ఎక్కించుకుని మోసుకుంటూ ఎలాగైతేనేం... అంతా విరాటుని రాజధాని నగర పొలిమేరకు చేరుకున్నారు.

ఇప్పుడిక ఆయుధాల్ని ఎక్కడ దాచడం - అంటూ ధర్మరాజు ప్రశ్నించాడు.

'ఆ స్మశానానికి చేరువను కొండమీదున్న జమ్మిచెట్టు మీద దాచిపెడదా' మన్నాడు అర్జునుడు.

సరే, ఆ దట్టమైన కొమ్మల చాటున ఆయుధాలు దాచేందుకు పద మన్నారు... నకులుడు చెట్టుపైకి ప్రాకి, బలమైన చిటారుకొమ్మల సందున ఆ ఆయుధాలన్నిటిని గట్టిగా కట్టి పదిలంగా పెట్టాడు. చూసేవారికి దూరాన ఏదో శవం వేలాడుతున్నట్లు కనబడుతుందంతే...

అక్కడున్న గొఱ్ఱెల కాపరులు కొందరు - వారిని ''మీరా చెట్టెక్కి ఏం చేస్తున్నారని'' అడిగారు.

అప్పుడు పాండవులు - ''అది 180 సం. ల తమ తల్లిగారి మృతదేహమని, అలా మృతదేహాలను చెట్టుకొమ్మలకు వేలాడదీయడం తమ వంశాచార'' మని చెప్పారు.

ఆ తరువాత వారు - జయ, జయంత విజయ జయత్సేన... జయద్బల - అనే సంకేతనామాలతో వారనుకున్న ప్రకారం రాజధానిలో ప్రవేశించారు.



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

2. విరటుని కొలువులో - పాండవులు

విరాటనగరంలో అడుగుపెడుతూనే ధర్మరాజు మనసులో జగజ్జనని దుర్గామాతను ప్రార్థించాడు, జపించాడు... ఆమె గుణాలను స్తుతించాడు.

జగన్మాత అతడి భక్తికి మెచ్చి ప్రసన్నురాలై ఎదుట సాక్షాత్కరించి, ''ఓ యుధిష్ఠిరా! తొలుత నీవు కోల్పోయిన రాజ్యాన్ని త్వరలోనే తిరిగి పొందగలవంటూ'' దీవెన లిచ్చింది.

యుధిష్ఠిరుడు విరాటరాజు కొలువుకూటానికి చేరుకున్నాడు. ఉట్టిపడే రాజసంతో ఆస్థానంలో అడుగుపెడుతున్న అపర ఇంద్రునిలా ఉన్న ఆ యుధిష్ఠిరుని చూడగానే విరాటరాజు - ''ఎవ్వరీతడు? పరివారమూ, రథాలూ, ఏనుగులు వెంటలేకపోయినా రాజఠీవితో వెలిగిపోతున్న ఈతడెవర్రై యుంటాడని'' మంత్రుల్ని అడిగాడు:

అంతలోనే యుధిష్ఠిరుడు రాజును సమీపించి, ''రాజా! నేనొక విప్రుణ్ణి, సర్వం పోగొట్టుకున్నవాణ్ణి. తమ సాయంకోరి వచ్చా'' నని ప్రాధేయపూర్వకంగా అన్నాడు.

ఎంతమాట... తప్పకుండాను. అయితే మీరెవరో, ఎక్కణ్ణుంచి వచ్చారో - ముందుగా మీ వివరాలు చెప్పండి అనడిగాడు.

అప్పుడు యుధిష్ఠిరుడు, 'తానొక బ్రాహ్మణుడనని, ధర్మరాజుకి మిత్రుడనని, పేరు కంకుడు - పాచికలాడటంలో బహునేర్పరినని, సకల విద్యాపారంగతుడనని' - పరిచయం చెప్పుకున్నాడు. చెప్పిందే తరువాయి అన్నట్లు విరాటుడు తన ఆస్థానంలో స్థాన మివ్వడమేకాదు - తన ఆంతరంగిక సలహాదా

Sri Vidyabharathi Book Centre, Sri...

CC-O. In Public Domain. Digitized by eGangotri



రుగా కూడ స్వీకరించాడు. గౌరవంగా జీవయాత్ర సాగించేం దుకు వీలైనంత పూర్తి స్వేచ్ఛను కట్టబెట్టాడు. ఇంకా విరాటుని ఔదార్య మెంతటి దంటే-

''ఈ రాజ్యం నాదనే కాదు - మీదిగానే భావించండి. వేరుగా ఎంచకండని'' కూడ మరీ చెప్పాడు.

తరువాత భీముడు పెద్ద పొడుగుపాటి గరిటె, అట్లకాడ చేతబట్టుకుని మృగరాజులా ఠీవిగా, గంభీరంగా వచ్చాడు. ఆ శౌర్యమూ, సౌందర్యమూ చూసి విరాటరాజు విస్తుపోయాడు.

''అయ్యా! నేను వంటలవాణ్ణి. నా పేరు వలలుడు. నేను పాక కళలో ప్రవీణుణ్ణి. దయచేసి నన్ను మీ రాజప్రాసాదంలో పాచకునిగా నియోగించవలసింది'' అని కోరాడు.

ముఖవర్చస్సు, అందచందాలు, ఆ శరీర సౌష్టవం చూస్తే పాచకుడ వంటే నమ్మలేకుండా ఉన్నానన్నాడు విరాటరాజు.

''ఓ రాజా! ఒకప్పుడు నేను యుధిష్ఠిరుని దగ్గర వంట వాణ్ణి. నేను పాక కళలోమాత్రమే కాదు - ముష్టియుద్ధంలో గూడ ప్రావీణ్యం కలవాణ్ణి సుమా! నిరంతరం నేను ఏనుగులతో, సింహాలతో కలియబడి పోరాడుతూ జనాని కెంతో వినోదం కల్గించగలవాణ్ణి'' - అంటూ వివరించాడు. విరాటరాజు - 'ఇకమీదట మా వంటశాలలో ప్రధానపాచకుడుగా నిన్ను నియ మించా' నన్నాడు.

ఆ తరువాత అర్జునుడు వచ్చాడు. చెవులకు బంగారు లోలకులు, చేతి నిండుగా శంఖుగాజులు, మెళ్లో రకరకాల హారాలు, పతకాలు, వదులుగా పొడవైన జడతో ఎంతో అందంగా వయ్యారంగా ఆడవేషంలో - రాజును సమీపించి,

''నా పేరు బృహన్నల. నేను పాడతాను - నాట్యమాడు తాను. వాద్యాలన్నీ వాయిస్తాను. మీ రాకుమారి ఉత్తరకు నాట్యో పాధ్యాయుడుగా నియమించవలసిందిగా అడుగుతున్నాను. అదే నా కోరిక. ఈ పేడిరూప మేమిటని మాత్రం దయచేసి నన్నడగకండి... అది యెంతో బాధాకరమైన గాథలెండి'' - అన్నాడు.

''నీ గతచరిత్రను అంతగా గుచ్చిగుచ్చి అడిగి నిన్ను బాధించనులే. నీవు కోరినట్లు నిన్ను నాట్యోపాధ్యాయునిగా నియమించాం''... అన్నాడు రాజు.

అటుతరువాత నకులుడు, - 'తాను అశ్వరక్షణలో దక్షుడనని, తన పేరు దామగ్రంథి' అని ఎంతో పొంకంగా చెప్పడం - నియమితుడవడం జరిగిపోయింది.

నకులుని తరువాత సహదేవుడు వచ్చాడు. 'తాను ఒకా నొకప్పుడు, పాండవుల గోగణ రక్షకుడనని, చేతిచలువ గల పశువుల కాపరినని, తనకు పని యిచ్చి పుణ్యంగట్టుకోమని' రాజుకు చెప్పి వొప్పించి ఉద్యోగం సంపాయించుకున్నాడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ద్రౌపది - 'సైరంధ్రి' అనే పేరుతో విరాటుని రాణి సుధేష్ణాదేవికి పరిచారికగా నియమించబడింది. ఆమె రాణిగారి అంతఃపురంలో చెలికత్తెగా అన్ని రకాల కార్యకలాపాలను, అలంకారాలు, అమరికలు - సమర్థవంతంగా చూసుకునేది.

3. కీచకుని నీచదృష్టికి గురైన ద్రౌపది

ద్రౌపది తన సుఖాల నన్నిటిని ఆవలకు నెట్టి పరుల సేవల్లోనే విధిలేక కాలం గడుపుతూంది. సుధేష్ణను సంతృప్తి పరచేందుకు ఇంకా రాణివాసంలోని తదితర స్త్రీల మెప్పు పొందేందుకని ఎంతో శ్రమించి, ఎన్నోవిధాల పరిచర్యలు, అమరికలు, అందింపులు చేసేది. అజ్ఞాతవాసం - చివరి రోజుల్లో ద్రౌపది, మహారాణి సుధేష్ణాదేవి సోదరుడు - విరాటరాజు సైన్యాధ్యక్షుడు అయిన కీచకుడి కంట బడటం జరిగింది.

లోలోపల రగులుతున్న కామంతో అతడు సోదరి దగ్గరకు వెళ్ళి, 'ఎవరా అందాలరాశి? ఆమె సౌందర్యం సరికొత్త మధువులా నాకు మత్తు కలిగిస్తూంది. అంతటి అందగత్తె నీకిలా పరిచర్యలు చేస్తూ ఉండటాన్ని నే నెంతమాత్రం సహించలేను. ఆమెను తనతో పంపించెయ్యి' మని అడిగాడు.

అక్కణ్ణుంచి సరాసరి ద్రౌపదిని సమీపించి, ''ఎవరు నీవు? నీ అందచందాల్ని గురించి చెప్పాలంటే మాటలే చాలవు. నీవు నన్ను అంగీకరించాను - అంటే చాలు. నేనిక నా భార్యలందరిని వదిలేసి వారందరినీ నీకు పనిగత్తెల్నిగా చేస్తాను. నేనూ నీ చరణదాసుడనై ఉంటాను. నిన్ను నెత్తిన పెట్టుకు గౌరవిస్తాను. నీ మాటకు లోబడి ఉంటాను. నా మాట కాదనకు'' మని బ్రతిమాలుకున్నాడు.

అందుకు ద్రౌపది - 'నేను సైరంధ్రిని. కులం తక్కువదాన్ని. అంతేకాకుండా వివాహితను. అందువల్ల నేను మీరూహించినట్లు మీకు తగినదాన్ని కాను. ఉన్నతస్థితిలో ఉన్న మీబోటివారి కిది తగని పని' అని బదులు చెప్పింది.

కానీ కీచకుడు ఆపరాని మోహావేశంలో పడి, ''ఒక్కసారి నా వంక చూడు. జనులు కావాలని కోరుకునే సర్వమూ నాదగ్గర ఉన్నాయి. యౌవనముంది, అందముంది, ఐశ్వర్యమూ ఉంది. పరాక్రమంలోనా నన్నెదిరించగల ధీరుడెవ్వడూ ఈ లోకంలో లేడు. నీవు 'ఊ' అంటే చాలు నా రాజ్యమంతా నీ కర్పిస్తాను. నన్నంగీకరించు. నాతో కలిసి రాజ్యసుఖాలన్నిటిని సంతోషంగా అనుభవించు'' మని ప్రాధేయపడ్డాడు.

అదంతా విని ద్రౌపది, ''ఓరీ దురాత్మా! కీచకా! నీవూ..., నేను నిస్సహాయురాలనని ఒంటరిదాన్నని ఊహించకురా! నన్నెప్పుడూ అయిదుగురు గంధర్వులు వెన్నంటి కాపాడుతూ ఉంటారు. ఏమనుకున్నావో? వారికి కోపం తెప్పించి రెచ్చగొట్టావంటే వారు నిన్ను సర్వనాశనం చేస్తారు జాగ్రత్త. నీ చేజేతులా కీడు తెచ్చుకోకు. అది నీకు క్షేమం కాదు'' - అంటూ ఉరిమింది.

అప్పుడా కీచకుడు మళ్లీ తన సోదరి దగ్గరకు వెళ్ళి, 'అక్కా! నాకా యువతి మీద చెప్పలేనంత మోహంగా ఉంది. నీ వెలాగైనా సరే ఆమెతో నాకు వివాహం జరిగే విధాన మాలోచించాలి' అని మొరపెట్టుకున్నాడు.

సోదరుని స్థితికి జాలిపడి అక్క సుధేష్ణ - 'నేనూ, పర్వదినం అనే వంకపెట్టి నా కిష్టమైన మద్యం పట్టుకురమ్మని ఆమెను నీ నివాసానికి పంపుతాను. అదను చూసి, ఆమె మనోప్రవృత్తిని కనిపెట్టి మంచిగా మాలిమిచేసుకో... నటనగా వల్లోవేసుకో' - అని సలహా చెప్పి పంపింది.

కానీ సుధేష్ణ ద్రౌపదిని కీచకుని భవనానికి వెళ్ళి మద్యం పట్టుకురమ్మని ఆజ్ఞాపించగానే, ఆమె 'నే నక్కడికి వెళ్లను. అందులోనూ ఛీ... ఆ సిగ్గుమాలిన వాడింటికి అసలు పోను' అని నిక్కచ్చిగా సమాధానం చెప్పింది.

'నీ విలా అంటావని నాకు తెలిసే నిన్ను పంపుతున్నాను. కానీ, అతడు నీ కెట్టి హానీ తలపెట్టడని నేను నీకు హామీ ఇస్తున్నా' వెళ్లిరమ్మంది సుధేష్ణ



CC-0. In Public Domain. Digitized by eGangotri

అప్పుడిక గత్యంతరం లేక ద్రౌపది - 'కర్మసాక్షియైన సూర్యదేవుని తన శీలాన్ని కాపాడ' మని వేడుకుని, భయంతో గజగజలాడిపోతూ కీచకుడి భవనానికి మద్యం తెచ్చేందుకు వెళ్లింది.

సూర్యభగవానుడు ఆమె ప్రార్థన నాలకించాడు. ఆమెను రక్షించేందుకు ఒక రాక్షసుని తక్షణమే పంపాడు. ఆ క్షణం నుంచి ఆ రాక్షసుడు కనబడకుండా కూడానే ఉంటూ ద్రౌపదిని వెయ్యికళ్లతో కాపాడసాగాడు.

తన భర్తలు తనను కాపాడాలని మనసారా ప్రార్థిస్తూ ఆమె భీతిల్లిన లేడికూనలాగా ఆ కీచకుడి యింట అడుగుపెట్టింది.

'ఓహ్... వచ్చావా నీవు. ఈ రాత్రికి నేను చాలా అదృష్ట వంతుణ్ణన్నమాట' - అన్నాడు కీచకుడు. ''నీ కోసమని బంగారు కంకణాలు, హారాలు, విలువైన మణులు తాపిన ఎన్నో ఆభరణాలు ఉంచాను. అవన్నీ నేను నీ కివ్వాలనుకున్న కానుకలు. అంతేకాదు, నీకోసమని ఒక అపూర్వమైన తల్పం తయారుచేయించాను - తెలుసా? రా... వచ్చి నా సరసను కూర్చో. ఈ తీయని మధువును కలిసి తాగుదాం - రా... మహారాణికి మద్యం పంపే ఏర్పాట్లు నే చేస్తాగదా!'' అన్నాడు. ద్రౌపది ''నాకు మద్యం త్వరగా ఇప్పించండి. నేను వెళ్లాలి'' అన్నది.

'నీవు వెళ్లక్కర్లేదు. అందుకు వేరే మనుష్యుల్ని నియమించాంలే' - అంటూ కీచకుడు ఆమె కుడిచేతిని పట్టుకున్నాడు.

''నే నెన్నటికి నా భర్తలకి ద్రోహం చెయ్యను. అట్టి తలంపు మనసులో గూడ చొరనీయను'' - అంటున్నప్పటికి కీచకుడు ఆమెను వదలకుండా బలాత్కరించబోయేసరికి ఆమె పెనగులాడి తప్పించుకుని పారిపోయింది. పోతూపోతూ తనను ఒక్క తోపుతోసి నేలమీద విసురుగా పడేసి మరీపోయింది. కోపంతో భగ్గుమన్నాడు కీచకుడు. ద్రౌపది - ''రక్షించండి... రక్షించండి'' - అంటూ రాజసభలో ఉన్న యుధిష్ఠిరుడి దగ్గరకు ఒక్క పరుగున వచ్చింది. అప్పటికీ కీచకుడు ఆమెను

Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

వెంబడించి తరుముతూ వచ్చి, ఆమె కొప్పుపట్టి లాగి, ఈడ్చి నేలమీద పడేసి... ఆ యుధిష్ఠిరుని ముందే ఆమెను తన్నాడు.

ఆ పరిస్థితిలో మరుగున ఉన్న రాక్షసుడు కీచకుణ్ణి ఒక్క పట్టుపట్టాడంతే... అంత కీచకుడు స్పృహతప్పి నేలను ఒరిగాడు. భీమసేను డిదంతా చూశాడు. ఒళ్లు తెలియని క్రోధావేశంతో, పటపటా పళ్లుకొరుకుతూ కీచకుణ్ణి చంపేందుకు ముందుకి ఉరికాడు.

యుధిష్ఠిరుడు - తాము బయటపడిపోతారేమో... ఎక్కడ తమల్ని గుర్తుపట్టేస్తారో అనే భయంతో, 'వద్దు - మానమని' భీముని బొటనవేలు నొక్కిపెడుతూ, ''పో... వెళ్లి వంటకి కావాల్సిన వంటచెరుకు కొట్టుకురా - వెళ్లు'' అంటూ ఆజ్ఞాపించాడు.

అప్పుడు ద్రౌపది విరాటరాజుతో 'అతడు నన్నెంతగా అవమానించి, దౌర్జన్యం చేశాడో చూశారా ఆర్యా! నేను అయిదుగురు గంధర్వులకు విశ్వాసపాత్రురాలనైన ఇల్లాలిని. ఈ రాజ్యంలో ధర్మమన్నదే లేదా ప్రభూ? రక్షించేవా రొక్కరూ లేరా?' - అనడిగింది. అందుకు విరాటుడు, 'మీకున్న విరోధమేమిటో మాకు తెలీదు. అటువంటప్పుడు అపరాధు లెవరో మేమెలా నిర్ణయించగలం?' అన్నాడు.

కానీ, ద్రౌపది విరాటరాజుని అడిగిన ప్రశ్నలకు సభికులంతా సంతోషించారు. సెబాష్...! అని ఎంతో మెచ్చుకున్నారు. కీచకుడి అవినీతి చర్యను అసహ్యించుకున్నారు.

యుధిష్ఠిరుడు, మొహంమీంచి చెమటబిందువులు రాలుతుండగా - 'ఆ... సైరంధ్రీ! నీ నివాసానికి వెళ్లిపో. శూరులైనవారి భార్యలు తమ భర్తలను కాపాడుకుందుకు ఇట్టి బాధలు భరించక తప్పదులే. బహుశా నీ గంధర్వభర్తలు కూడ ఈ దుర్మార్గుణ్ణి శిక్షించేందుకు ఇది అదను కాదనే ఊరుకుని ఉండొచ్చు. ఏదిఏమైనా వారు వదిలిపెట్టరులే. నీ పట్ల దుర్మార్గంగా ప్రవర్తించిన ఆ దుండగుని శిక్షించి, శాస్తిచేసి నీకు వాటిల్లిన దుఃఖాన్ని పోగొడతారంటూ' అప్పటికి వలసిన ఓదార్పుమాటలు చెప్పి పంపాడు.

4. ద్రౌపది భీముని ఆశ్రయించుట

సైరంధ్రి విలపిస్తూ తన నివాసాన్ని చేరుకుంది. అక్కడికి చేరుకున్నాక ఒక్కక్షణం తనలో తా నిలా ఆలోచించుకుంది.

''నేనేం చెయ్యాలి, ఎక్కడికి వెళ్లాలి? అందుకు భీముడే తగు - ప్రతీకారం తీర్చుకునే శక్తి భీముడికే ఉంది. వేరెవ్వరికీ అంతటి బింకం లేదు'' అంటూ గొణుక్కుంటూ ఆమె ఆ రాత్రి భీముని నివాసానికి వెళ్లింది. అత డప్పటికి ఆదమరచి సింహంలా గుర్రుపెడుతూ నిద్రపోతున్నాడు. వెళ్లి, నిద్రలేపి కూర్చోబెట్టింది. ఎంతో తిన్నగా, తియ్యగా చెప్పడం మొదలుపెట్టింది. 'ఒకవైపు నేను ప్రాణాపాయంలో చిక్కుకుని అల్లాడిపోతుంటే, నీకేమీ పట్టనట్లు పడి నిద్రపోతున్నావే?' ఆ దుర్మార్గుడు కీచకుడు నన్ను బలాత్కరించబోయాడు. లొంగనందుకు పరాభవించాడు. వాణ్ణి, ఆ దురాత్ముని నీవిక ప్రాణాలతో వదిలిపెట్టరాదు. నేనీ అకృత్యాన్ని ఎంతమాత్రం సహించను. ఆ ఛండాలుని, ఆ కీచకుణ్ణి నీవు తక్షణం చంపి తీరాల్సిందే. మనందరి మేలుకోరే, నే నీ దాసీపనికి ఒప్పుకుని చేస్తున్నాను. అయినా నేను కించపడటం లేదు.

నాడు అత్తగారు కుంతీదేవికి మీ అయిదుగురికి సేవ చేసిన ఈ చేతులే... నే డెలా తయారయ్యాయో చూడు. ఇక్కడున్న ఈ అడ్డమైనవారికి ఊడిగం చేసిచేసి అరచేతులన్నీ పగుళ్లు... ఎంతగా కమిలిపోయాయో చూడు - నీకే తెలుస్తుంది.

ఆ కీచకుడు నన్ను వెంటాడి వేధిస్తున్నాడు. 'నాకు అయిదుగురు గంధర్వభర్త లున్నారు - నీవు కనుక నామీద అత్యాచారం చేశావో నిన్ను వారు చంపి పారేస్తారని ఎంతగానో హెచ్చరించాను గూడ. అయినా వాడేమాత్రం లెక్కచెయ్యడం లేదు. వాడు పరమనీచుడు, దురహంకారి, కామాంధుడు. వాణ్ణి నీ వెలాగైనాసరే అంతం చెయ్యాలి. నీవు వాణ్ణి హతమార్చకపోయావంటే ఏ విషమైనా పుచ్చుకుని ఆత్మహత్య చేసుకుంటానని' బెదిరించింది. మనసులో కరడు కట్టిన వేదన నంతా ఒక్కమారు కుమ్మరించింది. రెండు చేతులా మొహం కప్పుకుని వలవలా ఏడ్చింది.

భీముడిక భరించలేకపోయాడు. ఆమె చేతులు పుచ్చుకుని, ఎంతో ప్రేమగా ఓదార్చాడు. అప్పటికే తాను మనసులో ఒక గట్టి నిర్ణయానికి వచ్చేశాడు... భీముడు - ''ద్రౌపదీ! విచారించకు. నాకు యుధిష్ఠిరుని వాగ్దానంతోనో, అర్జునుని సలహాతోగానీ ప్రమేయమేం లేదు. నేను రేపే కీచకుణ్ణి వధిస్తానని నీకు మాట యిస్తున్నాను... సరా? వెళ్లి అతణ్ణి కలుసుకో - నాట్యశాలకు ఒంటరిగానే రమ్మని ఆహ్వానించు, చాలు. ఆపైన సంగతి నే చేసుస్తా'' అన్నాడు... అప్పటికి ద్రౌపది మనస్సెంతో తేలికపడింది.

5. కీచక వధ

మర్నాడు కీచకుడు ద్రౌపదితో - 'నిన్న నీ ఉన్న అపాయస్థితిలో ఎవ్వరు నిన్ను రక్షించేందుకు ముందుకు వచ్చారో చెప్పు చూద్దాం. బహిరంగంగా సభాభవనంలో అందరి ఎదుట నిన్ను నేను తన్నుతుంటే ఎవరొచ్చి నీ గతి పట్టించుకున్నారో చెప్పు... కాబట్టి తెల్సిందా? ఇక్కడ ప్రభు వెవరో...? నేనే ప్రభువుని, విరాటుడు పేరుకి మాత్రమే రాజుగానీ... కనుక

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఇప్పటికైనా మించిపోయిందేమీ లేదు. నన్ను అంగీకరించి, వివాహం చేసుకో. అప్పుడు నేనిక నీకు దాసుణ్ణి అవుతాను. ఈ రాజ్యమంతా నీవు హాయిగా, ఆనందంగా అనుభవించవచ్చు'... అన్నాడు.

సైరంధ్రి అందుకు సమ్మతించినట్లు నటించింది. ''నీ సలహా నాకు నచ్చింది. నా కిష్టమే. నా భర్తలకు ఝడుస్తున్నా కానీ..., పోనీ, ఒకపని చేద్దాం. మన వ్యవహారం ఎవరికీ తెలియకుండా ఆఖరికి మీ బంధు మిత్రులకి కూడ తెలియకుండా గుట్టుగా ఉంచుతానని మాటయిస్తే, నే వచ్చేందుకు సిద్ధమే'' - అన్నది. కీచకుడు సైరంధ్రి పెట్టిన షరతును సంతోషంగా అంగీకరించాడు. అప్పుడు సైరంధ్రి ఆ రాత్రికే నాట్యశాలకు రమ్మని కీచకుని ఆహ్వానించింది.

ఆ రాత్రి ఇక కీచకుడు అందమైన మంచి దుస్తులు, ఆభరణాలు, హారాలు, మాలలు ధరించాడు. విలువైన సుగంధద్రవ్యాలను వొంటిన చిలకరించుకుని, పూసుకుని నాట్యశాలకు తరలివెళ్లాడు. అక్కడ తలుపులు తెరిచి ఉండటం గమనించాడు. ఠీవిగా లోపల ప్రవేశించాడు. తను కోరుకున్న ఆనందాన్ని అనుభవించబోతున్నందుకు వేగంగా గుండె కొట్టుకుంటుంది.

ఆ మసకచీకట్లో అక్కడ శయ్యమీద, ఎవరో పడుకున్నట్లు చూశాడు. దగ్గరకు వెళ్లి మర్యాదగా ఆ వ్యక్తిమీద చెయివేశాడు. అక్కడ ఉన్న వ్యక్తి ఎవరోకాదు... భీముడే. కీచకుడి రాకకోసం అంతసేపు నిరీక్షిస్తున్నాడు. చెయిపడటమేమిటి అమాంతం ఆ మంచం మీంచి లేచి కీచకుడి మీదికి ఉరికి అతడి జుట్టు గుప్పెట బిగించిపట్టాడు. అంతట కీచకుడు దెబ్బతిన్నట్లు భయవిస్మితుడైపోయాడు. కానీ, అధైర్యపడలేదు. తన ప్రాణాన్ని కాపాడుకుందుకు పోరాటం సాగించాడు. భీముడు దబ్బుమని నేలమీద పడ్డాడు. అయితే తక్షణమే పిడుగులా వేగాన లేచి వెళ్లి కీచకుడి గుండెలమీద ఒక్కపోటు పొడిచాడు. అలా పోరాటం కొనసాగుతూనే ఉంది. చివరికి భీముడు దౌర్భాగ్యుడైన ఆ కీచకుడి చేతులు విరిచిపట్టి నేలను కూలేసి ఈడ్చి ఊపిరాడకుండా మెల్లిగా గొంతు నొక్కేశాడు. కీచకుడిక భీముడి మారణవ్యూహంలోంచి బయటపడి తప్పించుకోలేకపోయాడు. చివరి శ్వాస వదిలేశాడు. అలా కొట్టుకు కొట్టుకు ఆగిపోయిన కీచకుడి కళేబరాన్ని భీముడు నేలమీద పడేసి దొర్లించాడు. పొర్లిగింతలు పెట్టించాడు. బలంగా పోట్లు పొడిచాడు. పిడిగుద్దులు గుద్దాడు. రక్తమాంసాలు బయట తెగిపడేటట్లు కాళ్లతో కుమ్మి కుమ్మి వదిలిపెట్టాడు. ఆ తరువాత కీచకుడు హతుడైనాడన్న సంతోషకరమైన వార్తను ద్రౌపదితో బయటపెట్టాడు. ఇతరుల కెవరికీ తెలియకుండా వడివడిగా తన నివాసాన్ని చేరుకున్నాడు.

తనని వేధించుకు తిన్న ఆ దుర్మార్గుడు అంతమైనందుకు ద్రౌపది ఎంతగానో సంతోషించింది. కావలివారిని లేపి తన గంధర్వపతులు కీచకుని వధించారని చెప్పింది.

వేలకొలది రక్షకభటులంతా చేత కాగడాలు పుచ్చుకుని పరుగు పరుగున వెళ్లారు. అక్కడ నుగ్గు నుగ్గయి పడి ఉన్న

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కీచకుని మృతదేహాన్ని చూశారు. విభ్రాంతులయ్యారు. అదేదో మానవాతీతమైన శక్తికలవారి కృత్యమే అయ్యుంటుందని భావించారు. ఆ చేరువనే సైరంధ్రి నిలబడి ఉండటం గమనించిన కీచకుని మిత్రులు కొందరు, ఆమే ఈ ఘాతుకచర్యకి కారకురాలని విరాటరాజుకి చెప్పి ఆయన అనుమతిని పొంది, ఆమెను కూడ కీచకునితోబాటు దహనం చేసెయ్యాలనే తలంపుతో దారుణంగా ఆమెను పట్టితెచ్చారు. పాడెమీద పడుకోబెట్టారు - స్మశానానికి బయల్దేరారు. అప్పుడు ద్రౌపది రక్షించమని కేకలు పెట్టింది.

ఆ ఆర్తనాదాన్ని భీముడు విన్నాడు. తక్షణమే పక్కమీంచి లేచాడు. మారువేషం వేసుకున్నాడు. పరుగందుకున్నాడు. రాజభవనంలోంచి ఇవతలకు పాకుతూ గోడలు ఎక్కి దూకి బయటపడి, ఒకచెట్టు మొదలంటా పెల్లగించి తలక్రిందుగా చేతపట్టుకుని స్మశానభూమిని చేరుకున్నాడు. అతణ్ణి చూసి అక్కడి వారంతా తమకూ మరణం సమీపిస్తున్నంతగా బెదురు పుట్టి గడగడ వణికిపోయారు. ''అదుగో వాడే మహాబలవంతుడు... గంధర్వుడు వస్తున్నా'' డని పరస్పరం చెప్పుకోసాగారు. ఆపళంగా సైరంధ్రిని అక్కడే వదిలేసి ఎవరికివారు పారిపోదామనుకుంటూండగా - భీముడు వెళ్లడం... వెనక ముందు చూడకుండా వందలమందిని హతం చేసి ద్రౌపదిని తీసుకుని,పారిపోయాడు.

పురజనులు రాజుగారి వద్దకు పరుగిడిపోయి సైరంధ్రి తప్పించుకుపోయింది. కీచకుడి పరిజనులంతా హతులైనారు. ఆ సైరంధ్రి అందగత్తె కావడంవల్ల తన సౌందర్యంతో అందరిని ఊరిస్తూంది... పురుషు లందర్నీ మోహింపజేస్తూంది... కాబట్టి ఏం చేయడం మేలో మీరే ఆలోచించండన్నారు.

రాజుగారికి చెప్పలేనంత బెదురు పుట్టింది. రాణీ సుధేష్ణతో... ''ఆ సైరంధ్రి తిరిగి రాగానే రాజ్యం లోంచి వెళ్లిపొమ్మని ఆజ్ఞాపించు. గంధర్వుల రక్షణలో ఉన్న ఆ మనిషితో నేనే స్వయంగా చెప్పేందుకు సాహసించలేకుండా ఉన్నాను'' - అన్నాడు.

ద్రౌపది తన నివాసానికి తిరిగి చేరుకుంది. అక్కడికి రాగానే రాణీ ఆమెతో ''సైరంధ్రీ! మీ గంధర్వపతు లంటే రాజుగారికి భయంగా ఉంది కనుక నీవు మమ్మల్ని ఇంతటితో విడిచి నీ యిష్టమైన చోటికి వెళ్లవలసిందంటూ'' విరాటుడు చెప్పమన్న మాటల్ని చెప్పేసింది. అందుకు సైరంధ్రి - 'అమ్మా! ఇంక పదమూడు రోజులు మాత్రం నన్నిక్కడ ఉండనీయండి... అప్పుడు నా గంధర్వపతులు వచ్చి నన్ను తీసుకువెడతారు. అంతవరకు ఆశ్రయమిప్పించండి - చాలు. వారుకూడ మీరు చేసిన మేలుకు ఎంతో సంతోషిస్తారు. అని ప్రాధేయపడింది'... ఆమోదాన్ని పొందింది.

6. గోగణ హరణం

అట్టి పరిస్థితుల్లో - దుర్యోధనుని వేగులవారు పాండవులు దాక్కునేందుకు అనువైన ప్రదేశాలన్నిటిని మాసాల తరబడిగా గాలిస్తూ వచ్చారు. ఎక్కడా ఆచూకీ చిక్కలేదు. వారు పడిన శ్రమంతా వృథా అయింది. చివరికి వారు దుర్యోధనునికి - 'పాండవులు బహుశా మరణించే ఉంటా' రని తెలియజేశారు.

అదే సమయంలో మహాబలుడైన కీచకుడు ఒక గంధర్వ యోధుని చేత హతుడైనట్లు వార్త అందింది. దుర్యోధను డా వార్తవిని విస్తుబోయాడు. వ్యవధేమో చాలా తక్కువ. ఏం చేయడమా - అని ఆలోచించాడు. అప్పుడు కర్ణుడు, ''పాండవులున్నారో, లేరో ఎవరికి తెలుసు. ఒకవేళ అడవులలో క్రూరమృగాల వాతబడి ఉండవచ్చు లేదా ఏ అపాయాల్లోనో ప్రమాదవశాత్తు మరణించి ఉండొచ్చు. ఇక వారిని గురించి మర్చిపోవడం మంచిదేమో'' అన్నాడు.

కానీ, త్రిగర్త రాజు సుశర్మ - తరచుగా కీచకుడి చేతిలో ఓటమి పొందుతూండేవాడు - అన్నాడుగదా! ''కీచకుణ్ణి గంధర్వుడే కనుక నిజంగా చంపినట్లయితే, ఇప్పుడిక విరాటరాజు నిస్సహాయుడే.. అతడు మా శత్రువు. మా పొరుగునున్న రాజ్యమే అది - కాబట్టి మనం ఆ మత్స్యదేశం మీద దండెత్తితే...?'' అన్నాడు. కర్ణుడు ఆయన అభిప్రాయాన్ని అభినందించి బలపరిచాడు.



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సుశర్మ మత్స్యదేశం దక్షిణ దిక్కును ముట్టడించేటట్లు, అప్పుడిక విరాటరాజు సైన్యమంతా ఆ దిశని రక్షించేందుకు తరలి వస్తుంది గదా... ఆ అదను కనిపెట్టి దుర్యోధనుడు కౌరవ సైన్యంతో విరాటరాజు ఊహించని విధంగా ఉత్తర దిశవైపు దండెత్తివస్తే సరి... అప్పుడిక ఎటూ రక్షించుకోలేని పరిస్థితి ఏర్పడుతుంది - అని నిర్ధారించారు.

బహుళ అష్టమి నాడు కౌరవ రాజులు రెండు సైనిక దళాలను పంపి విరాటరాజు పశుగణాన్ని దొంగలించి తేవాలని పన్నాగం పన్నారు.

అది పాండవుల అజ్ఞాతవాసానికి ఆఖరి రోజు. విరాట రాజు పశుగణాన్ని దొంగలించారు. పాపం పసులకాపరులు తమ గోవుల్ని రక్షించుకోలేకపోయారు. తక్షణం రాజుగారి కొలువు కూటానికి పరుగుదీశారు. వినయంగా రాజును సమీపించి, 'ఓ రాజా! త్రిగర్తులు వచ్చి మన వేలాది పశువుల్ని తోలుకుపోతు న్నారు. వారు పట్టుకుపోకుండా త్వరగావెళ్లి మన గోవుల్ని విడిపించి తేవాలి ప్రభూ...' అని విన్నవించారు. వెంటనే రాజు - (గజ, రథ, వాజి, పదాతి దళాలను) ఏనుగులు, రథాలు, గుర్రాలు, కాలిబంట్లు - అనే నాలుగు విధాలైన సైన్యసన్నాహా లతో శత్రువులను తరిమేందుకు సిద్ధమయ్యాడు.

విరాటుని తమ్ములు శతానీకుడు, మదిరాశ్వుడు, ఆయన పెద్దకుమారుడు శంఖుడు యుద్ధసన్నద్ధులై నిలిచారు. రాజుగారి రథానికి పూన్చేందుకు గుర్రాల్ని తెచ్చినప్పుడు విరాటుడు తన, సోదరులు శతానీకుడు, మదిరాశ్వుడు, కంకుడు, వలలుడు, తంత్రీపాలుడు ఇంకా శౌర్యవంతుడైన దామగ్రంథి సాయపడగలవారు కాబట్టి వారందరికీ రథాలు కవచాలు తెప్పించాడు. అప్పుడు పాండవుల్లో అర్జునుడు తప్ప మిగిలిన నలుగురు రాజాజ్ఞ ప్రకారం ఉత్సాహంగా రథ మెక్కారు.

సైన్యం నగరాన్ని దాటి పొలిమేరవైపు ప్రయాణం సాగిం చింది. పోరు ప్రారంభమైంది. త్రిగర్తాధీశ్వరుని సోదరులు బలశా లురైన యోధులు. కీచకుడే జీవించి ఉన్నట్లయితే, తక్షణమే అవతలవారి సైన్యం వచ్చిన దోవపట్టి పోయి ఉండేది. అతడు లేకపోవడంవల్ల రాజు ఆ శత్రురాజైన సుశర్మను ప్రబలుడుగా భావించాడు. సుశర్మ విరాటుని కలుసుకున్నాడు. ఇరువురికి ద్వంద్వయుద్ధం జరిగింది.

నేలమీంచి నన్నటెదుమ్ము లేస్తుందని యుద్ధరంగ మంతా ముతక కంబళి పరచారు. సుశర్మ మత్స్యపతిని ఖైదు చేశాడు. విరాటుని వింటిని రెండు ముక్కలు చేశాడు. అతడు తన రథాన్ని కోల్పోయాడు... కానీ, ప్రాణాలతోనే ఉన్నాడు. అప్పుడు సుశర్మ అతణ్ణి తన రథంమీద ఎక్కించుకుని వడివడిగా రథాన్ని పోనిస్తున్నాడు. తమ రాజును చెరబట్టి శత్రురాజు తీసుకువెడుతుండటం చూసిన మత్స్యరాజ సైనికులు భయపడి తలొకదారినబడి పారిపోతున్నారు. వెంటనే యుధిష్ఠిరుడు భీమునితో - "భీమా! వెళ్లి రాజును విడిపించుకు తీసుకురా...



Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఆయన శత్రురాజుల చేజిక్కి ఖైదీగా ఉండటానికి వీల్లేదు'' - అనడమేమిటి, అంతే. భీముడు దగ్గర్లో ఉన్న నో చెట్టును అమాంతంగా వేళ్లతోసహా పెల్లగించేశాడు. అంతట యుధిష్ఠిరుడు నవ్వి, 'భీమా... నా మాటవిను. అటువంటి పనిమాత్రం చెయ్యకు. మనల్ని ఎవరూ గుర్తుపట్టరాదు. నీవు కనుక ఇది ప్రయోగించావంటే మాత్రం గుర్తుపట్టేస్తారు. కాబట్టి దయచేసి మిగతావారి మోస్తరే పోరాడాలి సుమా!' - అని హెచ్చరిక చేశాడు.

అప్పుడు భీముడు, అతని సోదరులైన నకులుడు, సహదేవుడు రథం మీదెక్కి వేగంగా సుశర్మ వైపు పోనిచ్చారు. యుధిష్ఠిరుడు వారిని అనుసరించాడు. త్రిగర్తాధీశుని ఆ నలుగురు సోదరులు పోరుకి కవ్వించారు. ఆ నలుగురు యోధుల అండచూసుకుని విరాటుడు ఎక్కడలేని బలంతో సుశర్మ రథంమీదే కూర్చుని అతడితో పోరు సల్పాడు.

ఉన్నట్లుండి భీముడు సుశర్మ రథంలోకి ఒక్కదూకు దూకాడు. ఆ సుశర్మ మెడపట్టుకున్నాడు - తీసుకువచ్చి తన రథంమీద కూర్చోబెట్టి యుధిష్ఠిరుని ఎదుట నిలబెట్టాడు. యుధిష్ఠిరుడు సుశర్మని వదిలిపెట్టమని, అత డెలాగూ విరాటునికి లొంగిపోయినట్లే నని - అంతకుమించి శిక్షించడం అనవసరం... వదిలిపెట్టెయ్యమని చెప్పాడు.

సుశర్మ అవమానం రగిలి సెగలు కక్కుతున్న మొహంతో వారి ఎదుట నుంచి నిష్క్రమించాడు. ఈ విధంగా శత్రువుని తరిమికొట్టి గోగణాన్ని పట్టితెచ్చారు పాండవులు. ఆ నలుగురు పాండవులు చేసిన సహాయానికి విరాటరాజు చెప్పలేనంత సంతోషించాడు. తరువాత విరాటరాజు ఆనందభరితుడై పాండవులకు ధన్యవాదా లర్పించాడు.

''ఈ నాడు నన్ను రక్షించింది మీ పరాక్రమమే. విజేతనంటూ నాకు కీర్తి కట్టబెట్టింది మీ శౌర్యమే. అందువల్ల ఈ మత్స్యదేశానికి మీరంతాగూడ ప్రభువులనే భావిస్తున్నాను. నా సంపదలన్నీ - మీకూ సంపదలే. మీ ఋణం నే నెలా తీర్చుకోవాలో, ఎలా తీర్చుకోగలనో చెప్పండి'' అని అర్థించాడు.

అప్పుడు యుధిష్ఠిరుడు - ''ఓ రాజా! మేము ఏదో తగుపాటి సాయం చేయగలిగినందుకు మా కెంతో సంతోషంగా ఉంది. మీరు మాకు ఉండేందుకు ఆశ్రయమిచ్చారు. దాని ముందు మేము మీకు చేసిందేపాటి... కేవలం కృతజ్ఞత చెప్పుకుందుకు మా కిదో తరుణం కలిసివచ్చిందంతేగానీ...'' అన్నాడు. అంతగా చెప్పినప్పటికి - రాజు మాటలతో సంతృప్తి చెందలేదు.

''...రండి, మీరందరూ మత్స్యదేశాధీశులే... మిమ్మల్నందరినీ నేను పట్టాభిషిక్తుల్ని చేయాలి. మీ అందరికి నేను సాష్టాంగవందనం చేయాలి. సమయానికి నాకు మీ రందించిన అండదండలవల్లే నే నీ రోజున నా రాజ్యాన్ని మళ్లీ చూడగల్గుతున్నందుకు - నా కృతజ్ఞతనూ తెల్పుకోవాలనే'' - అన్నాడు.

యుధిష్ఠిరు డప్పుడు - రాజుగారిని, - మీ విజయవార్తను నగరంలో నలుమూలలా ప్రకటించేందుకు సేవకుల్ని పంపవలసిందంటూ మన్ననగా అడిగాడు. దానితోబాటు విజయవంతంగా తమ రాజు రాజధానికి తిరిగి వచ్చిన సందర్భంలో విజయోత్సవానికి కావాల్సిన ఏర్పాట్లన్నీ చేయించమని ఆదేశించాడు. వారంతా రణరంగంలోనే ఆ రాత్రంతా ఎంతో సంబరంగా గడిపారు. సూర్యోదయానంతరం నగరానికి వెళ్లాలని నిశ్చయించుకున్నారు.

7. ఉత్తరుని ప్రజ్ఞలు

విరాటరాజు త్రిగర్తాధీశుని వెంబడించి తరిమేందుకు వెళ్లిన సమయం కనిపెట్టి దుర్యోధనుడు భీష్ముడు ఇంకా మరికొందరిని తీసుకుని విరాట రాజ్యాన్ని ఉత్తర దిశను ముట్టడించాలని పన్నాగం పన్నారు.

కౌరవ సైన్యం 'తగినంత కట్టుదిట్టంగా బయల్దేరి వెళ్లి వారి అసంఖ్యమైన పశుగణాన్ని చుట్టుముట్టింది.

అప్పుడు పసులకాపరుల ముఖ్యుడు వెంటనే రాజధాని నగరానికి పరుగున వెళ్లి - విరాటరాజు కుమారుడైన ఉత్తరునితో, 'ఓ రాకుమారా! కౌరవులు దండెత్తి వచ్చారు. వారు మనల్ని, మన గోగణాన్ని దోచుకుంటున్నారు.

విరాటరాజుగారు త్రిగర్తాధీశుడైన సుశర్మతో పోరాటానికి దక్షిణ దిశకు వెళ్లారు. ఇట్టి పరిస్థితుల్లో మా కేం చేయాలో తోచడంలేదు. ఇప్పుడు మమ్మల్ని రక్షించేందుకు ఎవరూ లేరు. మీరు రాకుమారులుగదా' - కనుక, మేము మీరే మమ్మల్ని రక్షించాలని కోరుతున్నాం.

''రాజ్యంలో ఇంత ప్రమాదస్థితి సంభవించి, కల్లోలంగా ఉంటే మీపాటికి మీరు హాయిగా వీణ వాయించుకుంటూ కూర్చుంటారా? ఆ వీణ ముందు అవతలపెట్టి, విల్లు చేతబట్టండి. నారిసారించి ఇంపైన నాదాన్ని నింపండి. వింట బాణం సంధించి శత్రువుల గుండెల్ని గుభేలు మనిపించండి. ఇప్పుడు మనకు అటువంటి సంగీతం కావాలి...'' అన్నాడు.

ఆ పసులకాపరుల నాయకు డా విధంగా రాకుమారునితో అందరి యెదుట ముఖ్యంగా అంతఃపురస్త్రీల యెదుట ఫిర్యాదు చేయడంతో రాకుమారుడు రోషపడి - డాంబికంగా ధైర్యాన్ని ప్రదర్శిస్తూ తీవిని వొలకబోస్తూ... ''నాకు తగిన రథసారథి లేక ఆలోచిస్తున్నా గానీ, లేకపోతే నాకిదో లెక్కా... ఇట్టే శత్రువుల్ని చెండాడి, అట్టే గోగణాన్ని విడిపించనా...!'' ఇటీవలే నా సారథి ఒక ఘోరయుద్ధంలో మరణించాడు. సుమారుగా ఒకనెల గడిచింది.

Sri Vidyabharathi Book Centre, Srinagar

CC-O. In Public Domain. Digitized by eGangotri

నాకు తక్షణమే ఒక మంచి సారథి కావాలని చెబుతూనే ఉన్నాను. నేను శత్రువుల్ని చూసి బెదిరేవాణ్ణి కాను. యుద్ధంలో పోరాడుతున్నప్పుడు నన్ను చూసినవారు - 'అర్జునుడే అను కుంటారు... అంతబాగా పోరగలవాడు, అతణ్ణి మించినవా రెవరున్నారు...? నాపై నాకంతటి నమ్మకముంది' అని బింకాలు పలికాడు.

ఉత్తరుడు చెబుతున్న మాటలన్నీ విన్న ద్రౌపది రాకు మారి దగ్గరకు పరిగెత్తుకువెళ్లి 'రాకుమారీ! మీ సోదరుడు తమకు తగిన సారథి లేనందువల్ల పోరుకి పోలేనంటున్నాడు. నాకు తెలిసిన ఒక సారథి ఉన్నాడు. అతడు సహాయపడగలడు... సమర్థుడు అని నా ఉద్దేశం. ఎవరో కాదు - బృహన్నలే. అతడు మంచి రథసారథి... అర్జునుడికి రథసారథ్యం వహించేవాడు. నేను అప్పట్లో పాండవుల రాణి ద్రౌపదిదేవికి పరిచారికనై ఉన్నప్పుడు ఇతడు అర్జునుడి వద్దనే ధనుర్విద్యాభ్యాసం చెయ్యడం గూడ నే నెరుగు. అందుకని రాకుమారుడు ఉత్తరు నికి సారథ్యం వహించి రథం నడపమని బృహన్నలని ఆజ్ఞాపిం చండి' అని సలహా చెప్పింది.

సమయానికి కావలసిన అంత చక్కని సలహా నందించినం దుకు ఎంతో సంతోషపడింది రాకుమారి. తక్షణమే సోదరుని చేరుకుని - 'బృహన్నల సారథ్యం వహించడంలో మహానైపుణ్యం ఉన్నవాడట. అర్జును డంతటివాడికి కూడ సారథ్యం నెరపా డట... అని సైరంధ్రి నాకు చెప్పగా తెలిసింది కనుక, అతణ్ణి నియమించుకో... బయల్దేరు - మనవారిని రక్షించు, నీ ప్రతాపం చూపించు' - అని పోరి పోరి చెప్పింది.

8. అర్జునుడు ఉత్తరకుమారునికి ధైర్యము చెప్పుట

రాకుమారుని ఒప్పించి తక్షణమే రాకుమారి నాట్యశా లకు పరుగిడిపోయి - బృహన్నలతో, 'మీరు సారథ్యం వహిం చాలి. అత్యవసరం'... అంటూ పరిస్థితిని తెలియజెప్పింది.

బృహన్నల యుద్ధానికి వెళ్లేందుకు వలసిన సామగ్రుల్ని, పరికరాలన్నిటిని రాకుమారి సిద్ధం చేయించింది. కానీ బృహ న్నల తానేమీ ఎరుగనట్లు - ఏంచేయాలో, ఎలా ధరించాలో తెలియనట్లు నటించసాగాడు. ఆ అంతఃపురంలో ఉన్న ఆడపిల్ల లంతా నవ్వుకునేటట్లు మూర్ఖుడిలాగా ప్రవర్తించాడు. అప్పు డిక రాకుమారుడే బృహన్నలకు కవచం తొడిగాడు. ఆ తతంగ



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

మయ్యాక ఉత్తరుడితో - 'నేను సిద్ధమే... రాకుమారా! ఎక్కడికి వెళ్లాలంటే అక్కడికి తీసుకువెడతా' - చెప్పండి, అన్నాడు. అప్పుడు ఉత్తరుడు - ''ఆ కౌరవులున్న చోటికి తీసుకువెళ్లు... నా శత్రువు లెదుర్కునే వరకు నాకు నెమ్మది లేదు... పద'' అన్నాడు. సరే, ఆదేశించిన ప్రకారం బృహన్నల కౌరవులున్న దిశకు రథం పోనిచ్చాడు.

రణభూమిలో వ్యూహరచనావిధానంగా అమర్చబడి ఉన్న శత్రుసైన్యాన్ని చూశారు. పెద్ద పెద్ద సైనికదళాలతో మహాసముద్రంలా ,కనబడుతూంది. కర్ణుడు, దుర్యోధనుడు, భీష్ముడు - ఆ కురుసైన్యానికి ప్రధానులై నడిపిస్తున్నారు. ఉత్తరుడి నరనరాలు బలహీనమైపోయాయి. చాలా శోచనీయ మైన. స్థితిలో పడిపోయాడు. గడగడ వణికిపోతూ, బృహన్నలతో - ''ఈ యుద్ధం నా వల్లకాదు... కానేకాదు, తిరిగి వెళ్లిపోతాను. ఆ కౌరవులు గోవుల్ని తీసుకుపోతేపోనీ... నే నేమాత్రం లెక్కచెయ్యను. వారా ఊహించలేనంత మహాబలశాలురు. వారిముందు నే నెంత - నా బలమెంత...? అంతటి శక్తిమంతులతో నే తలపడడంలో అర్థంలేదు... నిష్ఫలం, అందుకని రథం మళ్లించమంటున్నా... రథం రాజభవనానికే పోనీ - లేకపోతే నేనీ రథం మీంచి దూకుతా... నడిచైనా పోతాగానీ - యుద్ధం మాత్రం చెయ్యను'' - అంటూ తన రాజమర్యాదను ఠీవినీ విడనాడుకుని రథంమీదినుంచి ఒక్క దూకు దూకాడు. ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని నగరంవైపు పరుగు లంకించాడు.

అప్పుడిక - ఇదికాదని బృహన్నల అతణ్ణి పోనీయకుండా ఎలాగైనా ఆపాలని ''ఓ ఉత్తరకుమారా! బ్రతకాలనుకుంటే క్షత్రియుడిలాగానే బ్రతకాలి. పిరికియై బ్రతకడంకన్నా... మరణం మేలు'' అని హెచ్చరికలు చేస్తూ వెంటబడ్డాడు. ఉత్తరుడు వందగజాలు గూడ వెళ్లకుండానే బృహన్నల అతణ్ణి పట్టేశాడు.

బృహన్నల చేతచిక్కిన ఉత్తరుడిక ఏంచేయలేక... ఏడ్పు మొదలుపెట్టాడు. ''ఓ బృహన్నలా! రథం మళ్లించు వెళ్లిపోదాం... ఊపిరితో ఉంటే ఉప్పు అన్నం తిన్నా చాల్లే - బ్రతికుంటే భాగ్యమే దొరకదా - నా మాట వినవా... నే చెప్పినట్లు చేశావంటే, నీకు వంద మేలిమి బంగారు నాణాలు బహూకరిస్తా'' - నని కాళ్లా వేళ్లాబడి బ్రతిమాలుకున్నాడు. కానీ బృహన్నల అతణ్ణి వదలకుండా గట్టిగా పట్టుకుని, 'ఓ రాజకుమారా! నీవు నీ శత్రువులతో యుద్ధం చెయ్యొద్దనుకుంటే పోనీ, చూడు... వచ్చి ఈ గుర్రాల్ని అదుపులోపెట్టు... నేను వెళ్లి వారితో పోరాడతాను' - అంటూ అతడు ఉత్తరుని శమీవృక్షం దగ్గరకు తీసుకువెళ్లాడు.

''ఊ... ఇప్పుడిక త్వరగా చెట్టుపైకి ఎక్కి ఆ చిటారు కొమ్మల గుబుర్లలో పాండవుల ఆయుధా లుంటాయి. వాటిని క్రిందికి పట్టుకురా... ఎక్కు'' అన్నాడు.



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

''అయ్యో! అక్కడేదో శవం వేలాడుతుందే. ఎలా ఎక్కను. నే నింతటి మహారాజునై యుండి నా చేతులతో దాన్నెలా ముట్టుకోను?'' - అంటూ బిక్కమొహం పెట్టాడు.

''భయపడకు... అక్క డే శవమూ లేదు. అక్కడున్నది ఆయుధాలే'' అన్నాడు బృహన్నల. బిక్కుబిక్కుమంటూ ఉత్తరుడు చెట్టుపైకి ఎక్కాడు. తళతళ మెరిసిపోతున్న ఆ ఆయుధాల కట్టను క్రిందికి తెచ్చాడు.

''ఈ ఆయుధా లెవరివి?'' అనడిగాడు ఉత్తరుడు. ''ఈ ధనుస్సుందే... దీన్ని గాండీవము అంటారు. ఇదేమో అర్జునుడిది. ఈ గద భీముడిది. ఈ మిగతావన్నీ యుధిష్ఠిరుడు, నకుల సహదేవుల వన్నమాట'' - అని బదులు పలికాడు బృహన్నల.

''అయితే వారంతా యేరీ? ద్రౌపది ఎక్కడుంది?'' అని ప్రశ్నించాడు ఉత్తరుడు.

''నేను అర్జునుణ్ణి... మీ తండ్రిగారి ఆప్తుడై రాజసభలో ఉన్నాడు యుధిష్ఠిరుడు. భీముడు మీ రాజభవనంలో వంటలవాడు. మీ గుర్రాలను, గోవులను సంరక్షించేవారే నకుల సహదేవులు... మా అర్ధాంగి ద్రౌపదియే రాణివాసంలో కేశాలంకరణాదులు చేసే సైరంధ్రి'' - అని సూటిగా బదులు చెప్పేశాడు.

ఆ మాటల్ని ఉత్తరుడు నమ్మలేకపోయాడు. అయితే, ఒకపని చెయ్యాలి... ''నీవు కనుక అర్జునుడి కున్న పది పేర్లేవో చెప్పగలిగితేనే నేను నీ మాటలు నమ్ముతాను - అంతవరకూ నమ్మను...'' అన్నాడు ఉత్తరుడు. అప్పుడు అర్జునుడు నవ్వి, 'అయితే విను శ్రద్ధగా; చెబుతా, ఆ పది పేర్లూ...' అంటూ,

''అర్జున, ఫల్గున, పార్థ, కిరీటి, శ్వేతవాహన, భీభత్సుడు, విజయుడు, జిష్ణుడు, సవ్యసాచి, ధనంజయుడు'' - అంటూ పేర్లన్నీ ఏకరువు పెట్టి, (అర్జునము= ఏరుమద్ది అని - ఒక చెట్టు పేరు. తెలుపు, బంగారు, పరిశుద్ధము)

(1) చేతలలో పరిశుద్ధుడు... దేహచ్ఛాయ బంగారు వన్నె, కాబట్టి - 'అర్జునుడు' అని,

(2) ఉత్తర ఫల్గుణీ నక్షత్రంలో జన్మించబట్టి - 'ఫల్గును' డని,

(3) కోపమే రాదు... వచ్చిందంటే ఎవ్వరూ దగ్గరకు రాలేరు. ఇతరులకు జయింప నలవికానివాడు, ఇంకా శత్రువులకు భయంకరుడు కనుక - 'జిష్ణు' డని,

(4) 'పృథ' అను తల్లికి తనయుడు కనుక - 'పార్థుడు' అని,

(5) యుద్ధంలో ఎప్పుడూ తెల్లని గుర్రాలు పూన్చిన రథమే ఎక్కుతాడు కనుక - 'శ్వేతవాహను' డని

(6) ఎంతటి వీరులనైనా గడగడ లాడించి భీతికలిగిస్తాడు కనుక - 'భీభత్సు' డని

(7) అపజయ మన్నది ఎరుగనివాడు కనుక - 'విజయు' డని

(8) పోరాడే సమయంలో తలపై సూర్యోదయమైనట్లు కాంతులీనే ఇంద్రుడిచ్చిన కిరీటం అమరినందువల్ల - 'కిరీటి' అని

(9) రెండు చేతులా బాణప్రయోగం చేయగలవాడు కనుక - 'సవ్యసాచి' అని

(10) రాజసూయయాగంలో ధరణంతా గెల్చి ధనరాశులు తెచ్చినందువల్ల - 'ధనంజయు' డని - పేర్లు గలిగాయని వివరంగా చెప్పాడు.

ఉత్తరుడు తృప్తిపడ్డాడు. అప్పుడిక అర్జునుని సగౌరవంగా దరిచేరి, 'నా అదృష్టంవల్ల మిమ్మల్ని చూడగలిగాను. నే నజ్ఞానం చేత పొరబాటున ఏదైన మాట్లాడి ఉండే మన్నించండి. నే నిక మీకు సారథి నవుతాను... ఎటువెళ్లాలో సెలవియ్యండి... అటు తీసుకువెడతా' నని మన్ననగా అడిగాడు.

''నీవు సారథ్యం వహిస్తానన్నందుకు నాకూ సంతోషంగా ఉంది. నేను మీ శత్రువు లందర్నీ చెండాడుతాను. హతమార్చేస్తాను. అమ్ముల పొదులనన్నీ తెచ్చి రథానికి కట్టేసెయ్. బంగారు పిడితో ఉన్న కత్తిని మాత్రం నీవు ధరించు'' అన్నాడు.

9. ఉత్తర గోగ్రహణం

అర్జునుడి రథం పిడుగుపాటు వేగాన వెడుతూంటే భూమి కంపించిపోయింది. అర్జునుడు మత్స్యపతుల జెండాను తీసి, రథంపై వానర చిహ్నితమైన తన కపిధ్వజాన్ని ఎగురవేశాడు. గాండీవమనే ధనుస్సు నారి సారించాడు. ఆ ధ్వని చెవిన బడగానే కౌరవసేన భయంతో దద్దరిల్లిపోయింది. వారి గుండెలు దడదడ లాడాయి.

గాండీవ నాదాన్ని, దేవదత్త మను శంఖనాదాన్ని విని ద్రోణుడు పులకరించిపోయాడు. ఆశ్చర్యచకితుడై, 'అడుగో అర్జునుడు... ఇటే వస్తున్నాడు. అతడంటే మన సైన్యానికి హడలే. ముందు మన సైన్యం చెల్లాచెదరైపోకుండా చూడాలని' హెచ్చరించాడు - ఆచార్య ద్రోణుడు.



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ద్రోణుడు అర్జునుని పొగడటం దుర్యోధనుడికి ఏమాత్రం నచ్చలేదు. సహించలేకపోయాడు. అందుకు దుర్యోధనుడు - ''అదేమిటి? పాండవులు పన్నెండేళ్లు అరణ్యవాసం చేసి, తరువాత ఒక యేడాది అజ్ఞాతవాసం చేస్తామని శపథం చేశారుగదా... ఈ యేడాది వారికి అజ్ఞాతవాసం. ఇంకా పదమూడో యేడు పూర్తికాకుండానే అర్జునుడు ముందుగా ఎదురయ్యాడు... నియమోల్లంఘనమైంది. కాబట్టి పాండవులు తిరిగి పన్నెండేళ్లు వనవాసం చేయ్యవలసిందే'' - అన్నాడు.

భీష్ముడు హెచ్చు తగ్గులు రాకుండా అరణ్య, అజ్ఞాతవాస కాలాన్ని సరిగ్గా లెక్కవేసి మనకు తెలియజేస్తాడు. ప్రస్తుత పరిస్థితిలో అర్జునుని ఎదుర్కోవడం మన కర్తవ్యం... అని, అంతటితో ఆగక, అర్జునుడు వస్తున్నాడు - భీష్ముడు, ద్రోణుడు, కృపాచార్యుడు తమతమ రథాలెక్కి మెదలకుండా కూర్చున్నా రంతే.

''అర్జునుడు వస్తేమాత్రం...? అంత భయపడాల్సిన అగత్యమేమిటి? అతడిని చూసి ఎందుకు బెదరాలి? అక్కర్లేదే... అనవసరం. మనం మన సైన్యాన్ని వారు బెదరగొట్టలేని తీరున మనమే అమర్చుకోవాలి'' అన్నాడు.

అప్పుడు కర్ణుడు కల్పించుకుని, పెద్దల నుద్దేశించి, 'మీ ముఖాల్లో ఏదో విపరీతమైన భయమూ, యుద్ధమంటే అయిష్టత - నాకు కనబడుతూంది!'

నే నొంటరిగానే పోరుతాను. పోరి, నేను దుర్యోధనుని కిచ్చిన మాట నెరవేర్చుకుంటాను - అదే యుద్ధంలో అర్జునుని హతమార్చి తీరుతాను. అంటూ మామూలు ధోరణిలో తన ప్రతాపం వెలిబుచ్చాడు.

కర్ణుని మాటల వైఖరి కనిపెట్టి కృపాచార్యుడు - 'అది వట్టి బుద్ధిహీనత. మనం గెలవాలనుకుంటే, అర్జునుని ఎదుర్కోవాల్సిన తీరుతెన్నులు మనమే నిర్ధారించుకోవాలి. అప్పుడైతేనే మనం గెలవగల్గుతాం. అందువల్ల అక్కరమాలిన ప్రజ్ఞలు, ప్రతాపాలు, విరోధాలు కట్టిపెట్టడం మంచిదే' - అని చీవాట్లు పెడుతున్నట్లు చెప్పాడు. కర్ణుడికి పట్టరానంత కోపమొచ్చింది.

''ఆచార్యులకు ఎప్పుడూ అర్జునుని ఘనత చెప్పుకోవడం, ఆతణ్ణి ఎత్తిపట్టడంలోనే అమితానందం. అంత భయస్తులెవరైనా ఉంటే యుద్ధం చెయ్యక్కర్లేదు. వారు నే చేసే యుద్ధాన్ని తటస్థంగా ఉండి చూస్తే చాలు'' అని యద్దేవాగా మాట్లాడాడు కర్ణుడు.

కర్ణుడు పెద్దల్ని ఆ విధంగా అగౌరపరచడం అశ్వత్థామకి గిట్టలేదు. అప్పుడు అశ్వత్థామ-

''ఎందుకొచ్చిన ప్రగల్భాలివి... ఈపాటికి యుద్ధమై గెల్చి, గోగణాన్ని హస్తినాపురానికి చేర్చడం గూడా జరిగి ఉండేదిగదా! ఔనూ, అసలు ఈ డంబాలు చెప్పే శూరులంతా పాండవుల్ని ఏ యుద్ధంలో ఓడించారో?''

మీరు కులకాంతయిన ద్రౌపదిని సభలోకి ఈడ్చుకు వచ్చారు. అదో ఘనకార్యమనుకుంటున్నారు. అర్జునుడితో యుద్ధం చెయ్యటమంటే, 'పాచికలాటలో పాచికలు విసిరేసినట్లు కాదు... చూస్తారుగా మీకే తెలుస్తుందిలెండి' - అంటూ ఉన్న మాట చెప్పేశాడు. ఆ మాటలు విన్న తరువాత కౌరవసైన్యాధిపతుల సహనం పూర్తిగా సన్నగిల్లిపోయింది. ఇదంతా చూస్తూ భీష్ముడు అమితవేదన పడ్డాడు.

''ఈ బుద్ధిమంతుడు తన గురువులను దూషించరాదు, అవమానించరాదు. ఓ అశ్వత్థామా! నీవు కర్ణుని మాటలను అంతగా పట్టించుకోనక్కర్లేదు. విరోధాన్ని పెంచేందుకు, భేదాభిప్రాయాల్ని నాటేందుకు ఇది సమయం కాదు. నా మాటవిని ద్రోణుడు, కృపాచార్యుడు, అశ్వత్థామ మర్చిపోండి, మన్నించండి - మనమందరం ఏకమై పోరాడితేనే అర్జునుని మాత్రం గెల్వగలం'' అని భీష్ముడు వారికి హితవు చెప్పాడు.

తరువాత భీష్ముడు దుర్యోధనునితో, 'పాండవు లిచ్చిన మాటప్రకారం పదమూడు సంవత్సరాల - అరణ్య, అజ్ఞాతవాస కాలవ్యవధి నిన్నటితోనే ముగిసింది. ఆ తరువాతనే అర్జునుడు కనబడటం జరిగింది కనుక నీ ఊహ తప్పు' - సరైంది కాదు.

ఆ గాండీవాన్ని సారించిన నాదం నా చెవినబడగానే అనుకున్నా, ఇక నీ పాలనకి ఉద్వాసన అయినట్లే నని, అర్జునుడు యుద్ధానికి రానున్నాడని అప్పుడే తెలిసింది.

అర్జునుడితో యుద్ధానికి దిగేముందు ఆలోచించి మరీ దిగు. నీవు కనుక పాండవులతో విరోధభావం లేక సఖ్యతగా, శాంతిగా ఉండాలనుకుంటే ఇదే సరియైన తరుణం... ఆలోచించి చూడు.

''నీకు ఘనత, గౌరవమిచ్చే సంధి కావాలా? లేక అందరిని హతమార్చి అనర్థాలు కలిగించే యుద్ధం కావాలా?'' అనడిగాడు. అందుకు దుర్యోధనుడు - ''నేను సంధి కోరుకోడం లేదు. నేను పాండవులకు ఆఖరికి ఒక్క ఊరుగూడ ఇవ్వను...



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అందుకని యుద్ధానికే సిద్ధ'' మంటాను. అప్పుడు భీష్ముడు - అయితే తక్షణం నాల్గోవంతు సైన్యాన్ని నగరంవైపు మళ్లించు. మిగతా సైన్యంలో కొంత గోగణంపై ముట్టడి జరపాలి. వశం చేసుకోవాలి. ఆ మిగిలిన సైనికబలసాయంతో అర్జునునితో పోరాడాలి - అంటూ దుర్యోధనుని పంపి, భీష్ముడు సైనికదళాలను యుద్ధభూమిలో వ్యూహరచనా విధానంలో ఏర్పాటుచేసి యుద్ధానికి సన్నద్ధం చేశాడు.

కర్ణుడు ఎదురుగా నిలబడి అర్జునిపై బాణవర్షం కురిపించాడు. కానీ అర్జునుడు ఒంటరిగానే అంతమంది కౌరవ వీరులను ఎదుర్కోడానికి సిద్ధంగా నిలిచాడు. అతడి బాణాలకి వందలమంది నేల కొరిగారు. అర్జునుడి బాణకౌశలాన్ని చూసి ద్రోణుడు విస్తుబోయాడు. సైనికులంతా భయావహమైన ఆ దృశ్యాన్ని చూస్తూ నిశ్చేష్టులై నిలబడిపోయారు. అర్జునుడు బాణవర్షం కురిపించడంతో భీష్ముడి శరీరంలో పదిచోట్ల బాణాలు నాటుకున్నాయి. దాంతో ఆయన వెనుకంజ వేశాడు. అప్పుడు అర్జునుడు ఉత్తరుడితో - ''దుర్యోధనుడేడీ... కనబడలేదే... కొంపదీసి తన ప్రాణాలు దక్కించుకోవాలని పారిపోయాడేమో... మన మిప్పుడు తక్షణమే అతణ్ణి వెంటాడాలి. ఉత్తరా! రథాన్ని దుర్యోధనుడి వైపు నడపాలి. పోనీ...'' అన్నాడు.

కృపాచార్యుడు అర్జునుని అభిప్రాయాన్ని గ్రహించాడు. ''అర్జునుడు దుర్యోధనుని వెంబడించాలనుకుంటున్నాడు. మనం వెళ్లి అర్జునుని ముట్టడిద్దాం. అతడు క్రోధావేశంలో ఉన్నప్పు డతనితో ఎవ్వరూ ఒంటరిగా వెళ్లి అతణ్ణి ఎదిరించడం సాధ్యంకాదు. దుర్యోధనుడే మరణిస్తే, ఆ గోవులు, సంపదలూను ఎవరు కావాలనుకుంటారు - పద'' మన్నాడు.

అంటూండేలోపలే అర్జునుడు సైనికులపై తీవ్రంగా బాణవర్షం కురిపిస్తూ తన రాకను తెలియజేశాడు.

అంతటా బాణాలతో ముంచెత్తేప్పటికి ఆ యోధులకు అంతా చీకటై అలుముకుంది. ఏమీ కనబడలేదు. వారికిక ఎటూ తోచని పరిస్థితి ఏర్పడింది... తప్పించుకుని పారిపోయే మార్గమేదీ తెలీనే లేదు. అంతే, అర్జునుడు శత్రువుల్ని ఆక్రమించుకున్నాడు. గోవుల్ని పట్టేశాడు. అప్పుడిక దుర్యోధనుడి వైపు ప్రయాణించాడు.

10. దుర్యోధన గర్వభంగం

ఒకవైపు నుంచి కర్ణుని పక్షంలోని శక్తిమంతులైన యోధులు అర్జునునిపై దాడిచేశారు. మరోవైపు నుంచి భీష్మ, ద్రోణ, కృపాచార్యులు అతణ్ణి ముట్టడించారు. వారిమధ్య అప్పుడొక భయంకర పోరాటం విజృంభించింది.

అర్జునుని గుర్రాలు గాయపడ్డాయి. అయినా అతడు వెనుదీయలేదు. తన గాండీవాన్నే చేయూతగా చేసికొని రణరంగం నుంచి తప్పించుకుని పారిపోతున్న కర్ణుని తీవ్రంగా గాయపరిచాడు. కర్ణుడు నిష్క్రమించగానే, సూర్యుడు తన కిరణాలతో నేలంతా కప్పిపెట్టినట్లు, మిగతావారూ దుర్యోధనుని నాయకత్వంలో అర్జునుడిపై బాణాలు గుప్పించారు. అర్జునుడు గాండీవాన్ని ఎక్కుపెట్టాడు; అందుకు పదింతలు కురిపించాడు. శత్రువులు అతణ్ణి సమీపించినప్పుడు అతడి రథం మాత్రమే కనబడిందిట. అర్జునుని శౌర్యాన్ని చూసి, బెదురు పుట్టి కురుసైన్యం శక్తినంతటిని కోల్పోయింది. అర్జునుడు పన్నెండు బాణాలు దుశ్శాసనుడి మీదికి, మూడు బాణాలు కృపాచార్యుల మీదికి విసిరాడు. ఆరు బాణాలతో భీష్ముడి శరీరంలో తూట్లుపడేశాడు. ఆ తరువాత ద్రోణుడివైపు కదిలాడు.

ఉత్తరుడితో - చూడు, ద్రోణునిపట్ల నా భక్తి గౌరవాలు ప్రత్యేకమైనవి. కాబట్టి ముందు రథాన్ని ఆయన చుట్టూ ప్రదక్షిణం చేయించాలి ఆయనకు నేను వందనం చేయాలి.

ఆయన మొదట నాపై దెబ్బకొట్టి కవ్వించిన తరువాతనే నేను ఎదురుతిరుగుతాను - అప్పుడైతే ఆయనకి కోపంరాదు - అన్నాడు.

ద్రోణుడు అర్జునుడివైపు వేగంగా ఉరికాడు. అర్జునుడు సంతోషంగా చిరునవ్వు నవ్వాడు, నమస్కారం చేశాడు. ''గురుదేవా! మా వనవాసకాలం పూర్తయింది. కానీ, అన్యాయంగా తప్పుడు లెక్కవేసినందుకు మేమిప్పుడు పగదీర్చుకోవాల్సివచ్చింది. దయచేసి ఆగ్రహించకండి. మీరు మొట్టమొదట నామీద బాణప్రయోగం చేశాకనే, నే చేస్తాను. అంతవరకు చెయ్యను... ఇది నా శపథం'' అని మనవి చేశాడు.

అప్పుడిక ద్రోణుడు అర్జునుడిపై ఎన్నో బాణాలు ప్రయోగించాడు. వాటిని అర్జునుడు దరిదాపులవరకు రానిచ్చి నిర్వీర్యం చేసి ఖండించేస్తున్నాడు. వారిరువురూ కూడ పోరాటంలోనేమిటి... దివ్యాస్త్రప్రయోగంలో నేమిటి - సమ ఉజ్జీలు. ఎంతో చాకచక్యం, నైపుణ్యమూ కలవారు. వారు బాణాలతో ఒక వల పరిచారు.

అది గురుశిష్యుల మధ్య జరిగే పోరాటం. మిగిలిన సైనికయోధులు పదునైన బాణాల ననేకం అర్జునుని రథం మీదికి ప్రయోగించారు. అర్జునుని గాయపరిచినప్పటికి అతడూ అంతటి మొనతేలిన బాణాలనే అతివేగంగా ద్రోణునిపై విసిరాడు. పూర్తిగా ఆయన్ని అన్నివైపులా ప్రాణాంతకమైన అగ్ని బాణాలతో కమ్మేశాడు.

ద్రోణుడు మంటలమధ్య చిక్కిన కొండలా ఉన్నాడు. అప్పుడిక ద్రోణుడికి సాయంగా అశ్వత్థామ వచ్చాడు. అంతటి

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri



కోపధారే అయినప్పటికి అతడూ అర్జునుని శౌర్యాన్ని మెచ్చుకునే ఔదార్య మున్నవాడే. అతడి రాకతో ద్రోణుడు వెనక్కి తగ్గేందుకొక అవకాశం కల్గింది. అప్పుడు అర్జునుడు అశ్వత్థామను ఎదుర్కోవల్సి వచ్చింది. అయితే అతడు కూడ అర్జునుని ఎదిరించలేక పలాయితు డయ్యాడు.

ఆ పరిస్థితిని చూసి కర్ణుడు మళ్లీ రంగంలోకి దూకాడు. అప్పుడిక అర్జునుడు క్రుద్ధుడై బిగ్గరగా ఒక అంకెవేసి - ''ఓ. కర్ణా! రా... నీవు అందరి ముందు ఏదో అతిగా పేలావు - విన్నునీవే పొగడుకున్నావ్. అందుకే నీకు మరో అవకాశం కూడ ఇస్తున్నాను. యుద్ధవిద్యలో నన్నుమించిన వాడెవ్వడూ లేడు'' అంటూ కవ్వించాడు.

వారిద్దరిమధ్య బ్రహ్మాండమైన పోరాటం ప్రారంభమైంది. కర్ణుడు బాణాలతో కుండపోతలా వర్షం కురిపించాడు. అర్జునుడా విపరీతమైన ముట్టడిని సహించలేకపోయాడు. వెంటనే కర్ణుని వింటి నారిని ఖండించేశాడు. అంతట కర్ణుడు విల్లు లేకుండానే చేతులతోనే బాణాలు గుప్పించడం మొదలెట్టాడు. ఆ దెబ్బతో అర్జునుడి వింటి గురితప్పింది. అయినా వెనుకడుగు వేయలేదు. మరో శక్తివంతమైన బాణాన్ని కర్ణుడి గుండెలకి తాకేటట్లు కొట్టాడు ఆ బాధకు తట్టుకోలేక కర్ణుడు మరోసారి యుద్ధభూమి నుంచి పలాయనం చిత్తగించాడు.

అదిచూసి అర్జునుడు ఉత్తరుడు ఇరువురు కడుపుబ్బ నవ్వుకున్నారు.

అప్పుడిక దుర్యోధనుడు వింటిని ఒడుపుగా లాగి ఒక నాగాస్త్రాన్ని అర్జునుడిపై ప్రయోగించాడు. అది విషజ్వాలలు కక్కుతూ అర్జునుని నొసటిని తాకింది, రక్తం చింది పడుతూంది కానీ అతడేమాత్రం చలింపలేదు. క్రోధావేశంతో అర్జునుడు లెక్కకు మించిన సర్పబాణాల్ని దుర్యోధనుడిపై నిర్దయుడై ప్రయోగించాడు.

అంతట దుర్యోధనుడు తప్పించుకు పారిపోవాలనుకున్నాడు గానీ, అర్జునుడు కవ్వించి రెచ్చగొట్టేసరికి వెనక్కి మళ్లాడు... యథాప్రకారం యుద్ధానికి తలపడ్డాడు.

భీష్ముడు మొదలైన వారంతా తిరిగివచ్చి అతణ్ణి రక్షించేందుకు ప్రయత్నించారు. అర్జునుడు మాత్రం నదురూ బెదురూ లేని నిర్భయుడై పోరాటం సాగిస్తూనే ఉన్నాడు. చివరికి అదను కనిపెట్టి 'సమ్మోహన' మనే విచిత్రమైన అస్త్రాన్ని ప్రయోగించడంతో అంతా ఒక్కుమ్మడిగా మూర్ఛబోయారు. వారంతా అలా స్పృహకోల్పోయి పడి ఉన్న సమయంలో వారి వస్త్రాలను చింపి పేలికలు తీసుకున్నాడు. (తరువాత బొమ్మపొత్తిక లడిగిన వారి కిచ్చాడు.)

కొంచెం తేరుకుని దుర్యోధనుడు భీష్ముడితో - నీవు అర్జునుని చంపక ఎందుకు విడిచిపెట్టావ్... చంపలేదేమని అడిగాడు. భీష్ముడు నవ్వి - నీవు మామూలు ధ్వని వినబడితేనే, స్పృహ కోల్పోతావని నాకు తెలీదు - అంటూ అధిక్షేపించాడు. ఆ తరువాత అర్జునుడు ఉత్తరకుమారునితో ఇక మనం వెనుదిరిగి పోదాం. శత్రువుల్ని ఎదరించాం - గోగ్రహణం చేశాం... ఇక పోదాం పద - అంటూ దోవలో ఉత్తరునితో అర్జునుడు - చూడు రాకుమారా, మేము మీ తండ్రి నాశ్రయించి ఉంటున్నామని, పాండవులమని నీకుమాత్రమే ఇప్పటికి తెలుసు... ఈ విషయాన్ని నీవరకే రహస్యంగా ఉంచాలి సుమా. మీ తండ్రికి తెలిసిందంటే ఇంకేం లేదు - భయంతో అమాంతం ప్రాణాలు వదిలేస్తాడు. అందుకని నగరంలో ప్రవేశించిన తోడనే - ఇది నీవు సాధించిన విజయవార్తగా ప్రకటించాలి... ''కౌరవులు ఓడిపోయారు, గోగణాన్ని రక్షించానని వెల్లడిచేయాలి'' - అని చెప్పాడు.

వారు తిరిగి జమ్మిచెట్టున్న ఆ స్మశానభూమికి చేరుకున్నారు. అక్కడికి రాగానే రథం మీంచి కపికేతనాన్ని దీసి, సింహధ్వజం ఎగురవేయడం జరిగింది. మళ్లీ యథాప్రకారం ఆయుధాలన్నిటిని ముందుపెట్టిన చోటనే అమర్చేశారు.

వార్తాహరులను పంపి విరాటరాజుకు ఉత్తరుని విజయవార్తను అందజేసే ఏర్పాటు చేయవలసిందిగా అర్జునుడు ఉత్తరకుమారునికి సూచించాడు. ఆ పిదప ఉత్తరుని రథంమీద కూర్చొమని తాను ఎప్పటి బృహన్నలగా సారథ్యం చేస్తూ రథాన్ని రాజధానీ నగరానికి చేర్చాడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

11. నిజరూపాలలో పాండవులు

విరాటరాజుకి విజయవార్త చేరగానే ''బృహన్నల రథసారథ్యం వహించినప్పుడు - శత్రువులు గోగ్రహణం చేయడమే... ఎన్నటికీ జరగదంటూ'' యుధిష్ఠిరుడు ప్రత్యేకించి పేర్కొన్నాడు.

అప్పుడు విరాటుడు సభికులకు, గాయకులకు ర జధానీ పొలిమేరలకు వెళ్లి విజేతగా తిరిగివస్తున్న రాకుమారునికి స్వాగతం చెప్పవలసిందిగా ఆజ్ఞాపిస్తూ... తన సోదరునికి సుస్వాగతం పలికేందుకు రాకుమారి ఉత్తరని గూడ పంపించాడు - అప్పుడిక యుధిష్ఠిరుని చూసి, 'నే నిప్పుడెంతో సంబరంలో ఉన్నాను. ఏదీ... ఒక్క ఆట ఆడుదాం. పాచికలు పందెం వెయ్యమన్నాడు. అందుకు యుధిష్ఠిరుడు సంతోషం ఎక్కువ మోతాదులో ఉన్నప్పుడు జూదం ఆడరాదని వినికిడి... కాబట్టే నే నివాళ ఆడదల్చుకోలేదు. ఈ విషయంలో యుధిష్ఠిరుడి దురదృష్టాన్ని గురించి వినే ఉంటారనుకుంటా... జూదమాడి, రాజ్యాన్నీ - సోదరుల్నీ కోల్పోయాడు గదా! అయితే, మీరు కనుక, కాదు - కూడదు... ఆడితీరాల్సిందే, అని ఆజ్ఞాపిస్తే తప్పదుగదా - ఆడాల్సిందే అన్నాడు.

విరాటుడు బలవంతపెట్టగా ఆట ప్రారంభించాడు. ఆట మధ్యలో విరాటుడు - చూశావా, విరాట రాకుమారుడు కౌరవుల్ని గెలిచాడు.., అన్నాడు. ''ఔనుమరి - బృహన్నల సారథి అయితే...?'' అన్నాడు యుధిష్ఠిరుడు వెంటనే. ఆ ఎత్తిపొడుపుమాటకి క్రుద్ధుడై విరాటుడు - దుర్మార్గుడా! ఏమన్నావ్? నా అంతటి వాని పుత్రుడికి యుద్ధంలో గెలవాలంటే ఒక పేడివాని సాయంకావాలా? - ఛీ, మన స్నేహాన్ని పురస్కరించుకుని ఈ సారికి నిన్ను క్షమిస్తున్నా గానీ, ఇక ఎన్నడూ పొరబాటునైనా ఈ కూత కూయరాదు సుమా... అంటూ హుంకరించాడు.

దానికేంగానీండి, - ద్రోణుడు, భీష్ముడు మిగతా యోధాన యోధులంతా యుద్ధానికి ఒక్కుమ్మడిగా కూడివస్తే వారిని ఎదిరించడం - బృహన్నలకి తప్ప ఎవరికి సాధ్యమయ్యేను...? అతడితో సమాను లెవ్వరూ లేరు. ఇక ఉండరు గూడాను - అంటూ వక్కాణించాడు, యుధిష్ఠిరుడు

ఆ మాటనేసరికి విరాటుడు పాచికల్ని యుధిష్ఠిరుని మొహంమీదికి విసిరికొట్టాడు. అప్పుడు అవి ఆయన ముక్కుకు తగిలి గాయమై జొటజొట నెత్తురు కారింది. యుధిష్ఠిరుడు నెత్తుటిని నేలను పడకుండా ఒడుపుగా గుప్పెట పట్టి ఆపాడు. ఆయన వైఖరిని కనిపెట్టి, అంతలోనే సైరంధ్రి బంగారు కూజాతో నీళ్లుతెచ్చి గాయం తుడిచి, రక్తమంతా కడిగింది.

ఆ తరుణంలోనే ఉత్తరుడు రాజధానిలో అడుగుపెట్టాడు. కాపరుల్లు, పురజనులు అంతా మెచ్చుకుంటున్నారు. అతడో వార్తాహరుని ''మీ పుత్రుడు బృహన్నలతో నగరద్వారం



Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

దగ్గర వేచియున్నాడని'' చెప్పవలసిందిగా విరాటుని దగ్గరకు కబురు పంపాడు. ''వారిని వెంటనే ఇక్కడికి తోడ్కొని రమ్మని, తాను వారిని కల్సుకుందుకు ఆత్రంగా ఎదురుచూస్తున్నానని'' చెప్పి కబురుపంపాడు.

కానీ, యుధిష్ఠిరుడు ఆ వచ్చిన వార్తాహరునితో ఏదో గుసగుసలాడాడు. అదే, ''ఉత్తరుని మాత్రమే రమ్మని...'' ఎందుకంటే, ఎవరైనా యుధిష్ఠిరుని వేధించినా, యుద్ధంలోతప్ప ఆయనను గాయపరచి ఒక్క నెత్తురుబొట్టు చిందించినాగూడ వారిని ప్రాణాలతో వదలనని బృహన్నల శపథం... అంతేకాదు - ఆయన రక్తం చిందితే ఆ రాజ్యం అనావృష్టికి గురౌతుంది.

కోపోద్రేకంలో విరాటుడు పాచికలు విసరడంతో ముక్కుకి గాయమై రక్తం కారింది కాబట్టి బృహన్నల ఆ దృశ్యం చూశాడంటే వెంటనే విరాటుని అంతం చేసేస్తాడనే, ఉద్దేశంతో ''ఉత్తరుడు ఒంటరిగా రావడమే ఇప్పటికి క్షేమమని'' హెచ్చరిక చేశాడు.

ఉత్తరుడు రానేవచ్చాడు. అతడు రక్తం కారుతున్న యుధిష్ఠిరుని ముక్కువంక చూశాడు. ఏం జరిగిందని, తండ్రిని అడిగాడు. అప్పుడు విరాటుడు - నిన్నుకాదని, నీ కంటెకూడ ఆ పేడివాణ్ణే మెచ్చుకున్నందుకు సహించలేక నేనే ఆ పని చేశాను - అని ఒప్పుకున్నాడు.

అందుకు ఉత్తరుడు - ''అయ్యో! మీరు చాలా పెద్ద పొరబాటు చేశారు. ఆయన మనలనందర్ని శపించి ప్రాణాలు తీయకుండా ముందు ఆయన్ని మీరు చేసిన తప్పుకు క్షమార్పణ అడగండి'' - అంటూండగానే బృహన్నల రావడం, యుధిష్ఠిరుని గాయం రక్తం కారకుండా కట్టడం ఒక్కసారే జరిగాయి. మౌనంగా నిలబడ్డాడు. విరాటు డప్పటికి శాంతపడ్డాడు. 'అర్జునుని మాటను దృష్టిలో బెట్టుకుని ఉత్తరుని ప్రశంసించాడు.'

''ఓ రాకుమారా! శత్రువుల్ని హతమార్చి, గోగణాన్ని కాపాడితెచ్చిన నీ సాహస పరాక్రమాలు నా కెంతో ఆనందాన్ని చ్చాయి సుమా...'' అన్నాడు.

అప్పుడు ఉత్తరుడు - నేను కౌరవుల్ని ఎదుర్కోనూ లేదు... గోగణాన్ని రక్షించిందీ లేదు. నే నసలు భయపడి బెదిరిపోయి యుద్ధరంగం నుంచి పారిపోతూ ఉంటే, ఒక ఘనుడు నన్ను ఆపాడు. తాను నారథ మెక్కాడు, శత్రువుల్ని చెండాడాడు. యుద్ధంలో విజయం చేకూరగానే అతడు కాస్త అదృశ్యుడైపోయాడు. ఒకవేళ నేడో రేపో రానూ వచ్చు... ఏమోమరి, రాకనూపోవచ్చు. వస్తాడో, రాడో ఎవరు చెప్పగలరు... అన్నాడు.

నాటికి మూడోరోజున పాండవులంతా స్నానంచేసి తెల్లని ఉడుపులు, లెక్కలేనన్ని ఆభరణాలు ధరించి రాజాస్థానానికి వచ్చారు. వచ్చి రాజులకై అమర్చిన సింహాసనాల్లో కూర్చున్నారు. వారి ప్రవర్తన చూసి విరాటరాజు మండిపడ్డాడు.

ఓరీ కంకా! పాచికలాడుకు జీవించే నీవుపోయి ఒక రాజు కూర్చునే సింహాసనం మీద కూర్చుండుకు నీకెన్ని గుండెలు... అంటూ హుంకరించాడు.

అప్పుడిక అర్జునుడు నోరు చేసుకున్నాడు. ''ఆ యింద్ర సింహాసనమే అధిష్ఠించగల మహామహుడు, పాండునందనుడైన యుధిష్ఠిరుడికి కేవలమైన ఈ రాజసింహాసనం ఒక లెక్కలో నిదా?'' అని వాస్తవాన్ని వెలిబుచ్చడమే కాకుండా మిగతా సోదరుల పేర్లను గూడ సూచించాడు. అంతట విరాటరాజు వారే పాండవులని తెలియగానే, ఆశ్చర్యంతో నిశ్చేష్టుడైపోయాడు.

అంతటి వీరసింహాలను యింతకాలం తమ పరిచారకులుగా ఉపయోగించుకున్నందులకు ఎంతగానో దుఃఖించాడు. తక్షణమే వారితో బంధుత్వం కలుపుకోదల్చుకున్నాడు. తమ రాజ్యాన్నంతా కట్టబెడతానన్నాడు. తన కుమార్తె ఉత్తరను అర్జునున కిద్దామనుకున్నాడు. యుధిష్ఠిరు డందుకు అర్జును డేమంటాడో నని అతని వంక చూశాడు... అర్జునుడు - ''మీ కుమార్తెను నా కోడలుగా చేసుకుంటాను. అభ్యంతరమేం లేదు. అది యుక్తం...'' అన్నాడు.

అదికాదు అర్జునా! నీ సహధర్మిణిగా ఆమెను అంగీకరించవచ్చు గదా! నీకు అందులో ఏమిటి అభ్యంతరం? అనడిగాడు విరాటరాజు.

''నేను రాణివాసంలో ఉంటూ ఆమెను చూసినప్పుడు నా కామెపట్ల పుత్రిక భావమే కల్గింది. పుత్రికలాగానే చూశాను. ఆమెగూడ నన్ను తండ్రి భావనతోనే చూసుకుంది...'' కాబట్టి... అంటూ సమాధానం చెప్పాడు అర్జునుడు.

అర్జునుని పుత్రుడైన అభిమన్యుడితో రాకుమారి ఉత్తర వివాహవేడుకలు చూసేందుకు దగ్గరున్నవారే కాక, దూరతీరాలనున్న ఎక్కడెక్కడి రాజులంతా హాజరైనారు.

అందమైన పూలదండలు తీసుకుని కృష్ణుడు - బలరాముడు మిగిలిన వృష్ణికులజు లందరితో కలసి అక్కడికి వచ్చారు.

వైదికాచార విధుల ప్రకారం... సాక్షాత్తు శ్రీమన్నారాయణుడైన శ్రీకృష్ణపరమాత్మ, మరి కీర్తిమంతులైన బంధుమిత్రుల సమక్షంలో ఉత్తరాభిమన్యుల వివాహం అంగరంగవైభవంగా జరిగింది.

విరాటపర్వం సమాప్తం

★ ★ ★

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఉద్యోగపర్వం

12. ద్వారకలో - దుర్యోధనార్జునులు

ఉత్తరాభిమన్యుల వివాహమహోత్సవానంతరం పాండవులంతా విరాటరాజు కొలువుకూటంలో సమావేశమైనారు. యుధిష్ఠిరుడి ఒకవైపున కృష్ణుడు మరోవైపు విరాటుడు ఆసీనులయ్యారు. సభామర్యాదలన్నీ అయిన తరువాత కృష్ణుడు లేచి సభలోని వారందరిని ఉద్దేశించి-

''ధర్మరాజును పాచికలాటలో మోసగించి ఓడించారన్న విషయం మీ అందరికి తెలిసినదే. పాండవులను రాజ్యహీనులను చేశారు. పదమూడు సంవత్సరాలపాటు వారిని దేశం నుంచి తరిమేశారు కానీ, వారు బలాత్కారంగా ఏ సమయాన్నైనా తమ రాజ్యాన్ని పొందగలిగిన సర్వసమర్థులే అయినప్పటికీ అన్న మాటకు కట్టుబడి దేశం విడిచి అరణ్యాలకి వెళ్లిపోయారు. వారు పదమూడు సంవత్సరాలు ఎన్నోకష్టాలు ఎదుర్కొన్నారు, ఓర్చుకున్నారు. మంచిదే అయిందనుకోండి. ఓ భూపాలకులారా! ఆనాడు కౌరవసభలో చేసిన వాగ్దానాన్ని పాండవులు పాటించి తమ నిజాయితీని నిరూపించుకున్నారు.

అయినా దుర్యోధనుని ఆశయ మేమిటో ఇంతవరకు



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మనకు బోధపడటం లేదు. అందువల్ల యోగ్యుడైన ఒక వార్తాహరుని దుర్యోధనుడి దగ్గరకు పంపి, యుధిష్ఠిరుని రాజ్యాన్ని తిరిగి ఇయ్యవలసిందిగా కోరుతూ కబురు పంపుదాం''... అన్నాడు.

అంతట బలరాము డందుకున్నాడు - 'కృష్ణా! దుర్యోధనుడి అభిప్రాయ మేమిటో నాకు తెలుసు, అయినా నే చెప్పేది వినండి. మనం కోరేది శాంతియే కానీ - యుద్ధం కాదు. ఏ విషయానికైనా శాంతియుతంగా పరిష్కారం చేసుకోడమే లాభసాటి గానీ, యుద్ధం అనర్థాలకు దారితీస్తుంది'... అంటాను.

కానీ సాత్యకి - ద్రుపదుడు దుర్యోధనుడికి ఎట్టి శాంతి సందేశాన్ని పంపలేదు. దాన్నిబట్టి, వారు యుధిష్ఠిరుడు దుర్యోధనుని యద్విధమైనది యాచించనవసరం లేదని అభిప్రాయపడుతున్నారనుకోవాలా...? ఏది యేమైనా కృష్ణుడు దుర్యోధనుడికి ఒక అవకాశం - ఇద్దామనుకున్నాడు. మంచిదే, ఆతడి ఉద్దేశం బయటపడుతుంది. దాంతోపాటు ధృతరాష్ట్రుడికి కూడ ఎందుకైనా మంచిది... కబురు పంపడం ఉత్తమ మంటూ బలరాముడు సలహా చెప్పాడు.

''కౌరవులు కనుక శాంతియుతంగా రాజ్యంలో తమకున్న వాటాను తీసుకుందుకు అంగీకరించారా సరేసరి, లేదా అంటే మేము దానికి తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది...'' అని సూచించమన్నాడు. అలాగే కానీ, - మని కృష్ణుడు తన పరిజనంతో ద్వారకకు వెళ్లిపోయాడు.

తరువాత ద్రుపదుడు తమ రాజగురువును కౌరవుల వద్దకు పంపినప్పుడే... అదే తరుణాన, దుర్యోధనుని వేగుల వారు విరాటరాజసభలో జరిగిన సమావేశాన్ని గురించిన వార్తలు మోసుకొచ్చారు. అప్పుడిక దుర్యోధనుడు రాబోయే యుద్ధానికి సన్నాహాలు ప్రారంభించేశాడు. అంతేకాదు తమ మిత్రరాజ్యాల వారికి సైన్యాన్ని సిద్ధపరచవలసిందిగా కూడ కబురు పంపాడు.

పాండవులు గూడ తమకు యుద్ధంలో సాయపడతామన్న రాజులకు, తమ తమ సైన్యాలను సంసిద్ధం చేయమని వార్త నందించారు. అర్జునుడు కృష్ణుని సాయం కోరాలని ద్వారకకు వెళ్లాడు. దుర్యోధనుడూ కృష్ణుని సాయం అర్థిద్దామనే ద్వారకకు బయల్దేరాడు... దుర్యోధనార్జును లిరువురు ఒకే రోజు ఒకేసారి ద్వారక చేరుకున్నారు. వారు వెళ్లేసరికి కృష్ణుడు నిద్రపోతున్నాడు. దుర్యోధనుడు తిన్నగావెళ్లి కృష్ణుని తలవైపున మెత్తమీద కూర్చున్నాడు. అర్జునుడు మాత్రం చేతులు జోడించి పాదాలవైపున నిలబడి ఉన్నాడు.

కృష్ణుడు లేచాడు... లేస్తూనే మొట్టమొదట అర్జునినే చూశాడు తరువాతనే దుర్యోధనుని చూడటమైంది. కృష్ణుడు వారిరువురిని ఆహ్వానించాడు. ఏం పనిమీద వచ్చారంటూ ప్రశ్నించారు. అప్పుడు దుర్యోధనుడు - 'ఓ కృష్ణా! రానున్న యుద్ధంలో నీవు నాకు సహాయం చేయడం సముచితమని భావిస్తాను. మేమిరువురమూ నీకు కావలసినవారమే అయినప్పటికి నీ సాయం అర్థించేందుకు నేనే యిక్కడికి మొదట వచ్చాను. మొదట వచ్చినవారికి... మొదట తోడ్పడాలన్నది సంప్రదాయం గదా!' అన్నాడు.



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అందుకు కృష్ణుడు, 'నీవు మొదటే వచ్చి ఉండొచ్చు - కానీ, నా చూపులు మొట్టమొదట అర్జునుని మీదే పడ్డాయి గదా, మరి! ఆహా... నేను మీ ఇరువురికి సాయం చేస్తాననుకో. చిన్నవాళ్లడిగింది ముందు చెయ్యాలి. అందుకని నేను మొట్టమొదట - అర్జునుడేం కోరుతాడో అడుగుతాను. నాదగ్గర పదివేల మంది గోపాలు రున్నారు. వారంతా మహాయోధులు... యుద్ధనిపుణులు, నారాయణులే. వారంతా ఒకరికి, - నే నొంటరిగా ఒకరికి సాయపడేటట్లు నిర్ణయించాను.

నే నున్నానంటే, ఆయుధాలు అంటను, యుద్ధంలో పాల్గొనను. అయితే, కూడా ఉంటానంతే... అదీ విషయం.

అర్జునా! మొదట నీవు కోరుకో... నీకు నిరాయుధుణ్ణయిన నేను కావాలా? పదివేలమంది యాదవవీరులు కావాలా... చెప్పు?' కృష్ణుడలా అడిగిందే తరువాయి అన్నట్లు అర్జునుడు వెంటనే, ఏమాత్రం వెనకా ముందూ ఆలోచించకుండా - 'నీవు యుద్ధం చేయకపోయినాసరే, నాకు నీవు మాత్రం చాలు' - అన్నాడు.

దుర్యోధనుడికి బొలెడంత సైన్య. మొచ్చింది కనుక అతడెంతగానో సంతోషించాడు. ఎందుకంటే - ఆయుధసామగ్రులు, సైన్యం లేకుండా కృష్ణుడు వొంటరిగా ఏమంత సాయం చెయ్యగల్గుతాడు? అనుకున్నాడు. కృష్ణుడికి ఎంతగానో ధన్య

CC-O. In Public Domain. Digitized by eGangotri

వాదా లర్పించుకుని బలరాముని సాయం అడిగేందుకు వెళ్లాడు.

మహావీరుడైన బలరాముడు - ''దుర్యోధనా! నేను అభిమన్యుడి వివాహ మప్పుడు అన్నమాటలు వినే ఉంటావను కుంటా, కానీ ఇప్పుడు కృష్ణుడు విభాగాలు ఏర్పరచి పాండవుల పక్షం చేరాడే... అందువల్ల నేను నీవంక చేరలేను. అటు అర్జునుడికి అండకాలేను. కృష్ణుడికి ఎదురొడ్డి యుద్ధం చెయ్యనూ - నావల్లకాదు. నీ కేమిటి... నీ వెంతో ఘనతకెక్కిన కురువంశంలో పుట్టినవాడివి... వెళ్లి ధైర్యంగా పోరాడు. ఏమాత్రం ధర్మం తప్పక; ధర్మనియమాలకి అనుగుణంగా నడమకో...'' అన్నాడు.

అప్పుడిక దుర్యోధనుడు కృతవర్మ దగ్గరికి వెళ్లాడు. అతడు దుర్యోధనుడికి ఒక అక్షౌహిణి సైన్యాన్ని ఇచ్చాడు.

★ (అక్షౌహిణి అనగా - చతురంగ బలాలున్న సైన్య లెక్క: **1,09,350** కాల్బలం; **65,610** గుఱ్ఱాలు; **21,870** రథాలు, అన్ని ఏనుగులు = **1** అక్షౌహిణి)

· దుర్యోధనుడు వెళ్లిన తరువాత కృష్ణుడు - ''నేను యుద్ధం చెయ్యనని తెలిసిగూడ నీవు నన్నే ఎందుకు ఎన్నుకు న్నావు?'' అని అర్జునుని అడిగాడు. అందుకు అర్జునుడు-

''నీవు వారందర్ని నరికిపారేయగలవనడంలో సందేహం లేదు. నా వెంట నీవుంటే, నేనే ఒంటరిగా ఆ పని చేయగలనను కుంటా... ఈ ప్రపంచం మొత్తంలో ఘనుడవు నీవే. అటువంటి నీ అండ నాకు దొరికింది గదా... నీవు చేసేపని నా చేతనే చేయించి, ఏకైకవీరుడనే కీర్తిని నాకు దక్కించాలనుకున్నావని, ఆయుధం పట్టకుండా నా రథ సారథివై నన్ను యుద్ధంలో గెల్పించి విజయుణ్ణి చేస్తావనే... నాడు నేడూ కూడ నా కోరికదే. అందువల్ల నా కోరిక సఫలం చేయవయ్యా!'' - అన్నాడు.

అర్జునుడికి తనపై ఉన్న గాఢవిశ్వాసానికి కృష్ణుడెంతో సంతోషించాడు - 'ఓ, అలాగే... నేను నీకు రథ సారథ్యం వహిస్తాను. నీ కోరిక ఫలించుగాక' - అని దీవించాడు. తరువాత వారిరువురు యుధిష్ఠిరుని వద్దకువెళ్లారు.

మాద్రి సోదరుడైన శల్యుడు సేనాసహితుడై వచ్చి చేరువ ప్రదేశంలో విడిది చేసినట్లు విని, దుర్యోధనుడు ఆయన్ని కల్సుకుందుకు వెళ్లాడు. మర్యాదలు చేశాడు. ప్రశస్తమైన విందులు వినోదాలు చేశాడు.

శల్యుడెంతో సంతోషించి దుర్యోధనుని కౌగలించుకుని, - ''దుర్యోధనా! నావల్ల నీకేం సాయం కావాలో కోరుకో'' మని అడిగాడు. ''మీరు మా సేనాధిపతులు కావాలి'' అని దుర్యోధ నుడు కోరాడు. శల్యుడికి ఇష్టం లేకపోయినా ఒప్పుకున్నాడు.

అసలతడు పాండవులకు సాయం చేయాలనే ఉద్దేశంతో వారిని కల్సుకుందుకు వెడుతున్నవాడు... అనుకోకుండా అభి ప్రాయం మార్చుకోవాల్సిన పరిస్థితి తటస్థించింది.



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

13. సంధి ప్రయత్నాలు

ద్రుపద మహారాజు ఆస్థానం నుండి రాజగురువు హస్తినాపురానికి రాగానే, ధృతరాష్ట్రుడు - ద్రోణుడు, భీష్ముడు ఆయన్ని సగౌరవంగా ఆహ్వానించారు.

రాజగురువు తమ రాకకు గల ఉద్దేశాన్ని తెలుపుతూ, 'ఓ రాజా! ఇది కౌరవ పాండవుల వంశ మర్యాదకు సంబంధించింది... కుటుంబ విషయం. అందువల్ల నేనీ వ్యవహారాన్ని గురించి చర్చించను, కానీ ఒక్కసలహా మాత్రం ఇవ్వదలచాను - అదే, ఈ రాజ్యాన్ని కౌరవ పాండవులకు సరిసమానంగా పంచడం న్యాయమంటాను.

తీసుకున్న దేదో తిరిగి ఇచ్చేయమంటుంది ధర్మపక్షం. కాబట్టి చేసుకున్న ఒప్పందాన్ని నెరవేర్చడం న్యాయం...' అన్నాడు.

ఆ మాటలు విని భీష్ముడు - 'పాండవులు కౌరవుల మధ్య శాంతియుత పరిష్కారం జరిగితే మాకూ ఎంతో సంతోషమే. మీరు నిజాన్ని చక్కగా రుజువు చేస్తూ, వ్యవహారానికి చక్కని పరిష్కారాన్ని సూచించారు' - అని భీష్ము డంటూండగానే, కర్ణుడు కోపంతో రుసరుసలాడుతూ, విషయం మధ్యలో జొరబడి, 'ఓ బ్రాహ్మణుడా! మీరు చెప్తూన్నదేమీ కొత్తవిషయం కాదు. అందరికీ తెల్సిందే - అనుకునేదే... దాన్నే పదేపదే రెట్టించడంలో అర్థంలేదు.

పాండవులు సగం రాజ్యం తమకు రావాలనుకుంటే దుర్యోధనుని వత్తిడి చేయాలి. వారిదే పొరబాటు. వారసలు చేసుకున్న ఒప్పందం ప్రకారం కాకుండా అజ్ఞాతవాసం నుంచి పూర్తిగాకుండా ముందుగానే బయటపడిపోయారు. నియమానుసారమైతే వారు తిరిగి అరణ్యవాసం చెయ్యాలి' - అన్నాడు.

'అయిందా, ఇంకా మిగిలిందా? - నీ వాగుడు, ప్రేలాపన...' అంటూ భీష్ముడు, ''చూడు, విరాటరాజ్యంలో అర్జునుడు ఆరుగురు కౌరవవీరుల్ని గెల్చాడన్నమాట గుర్తుంచుకో. ఈ బ్రాహ్మణుడు సూచించిన హేతువును మనం అంగీకరించకపోయామో, అర్జునుడి చేతిలో హతమవక తప్పదు సుమా...'' అని హెచ్చరించాడు.

ధృతరాష్ట్రుడు భీష్ముని మాటల్ని సమర్థిస్తూ కర్ణుని వాదాన్ని ఖండించాడు. ''మీరు పాండవుల్ని కల్సుకుని, నేనీ విషయం పరిశీలిస్తా నన్నానని, అందరికి అనుకూలమైన పరిష్కారమార్గాన్నే ఆలోచిస్తామని, వెళ్ళి చెప్పండి. మా నిర్ణయం సంజయుని ద్వారా వాళ్ళకి అందజేస్తామని చెప్పండి - మీరిక బయల్దేరండి...'' అన్నాడు.

రాజగురువు తిరిగి వెళ్ళిపోయాడు. అప్పుడిక ధృతరాష్ట్రుడు సంజయుని పిలిపించి, ప్రక్కన బెట్టుకుని చెప్పవలసిన దానిని ఇలా ఆదేశించాడు: 'ఓ సంజయా! నీవు పాండుపుత్రుల దగ్గరకు వెళ్ళి, గౌరవాభినందనలు తెలియజేయి. వారి యోగక్షేమాలు విచారించు. వారెప్పుడు - బుద్ధిమంతులూ, వినమ్రులే... సహజంగా మనమంటే ఆపేక్షగలవారే. పగ, విరోధం, పోరాటానికి సంబంధించిన మాటలేవీ నీ నోటినుండి జారరాదు సుమా! నీ వివేకాన్ని ఉపయోగించు. ముఖ్యంగా కృష్ణునితో మర్యాదగా వ్యవహరించు. అతడు నిర్ణయం తీసుకున్నాడంటే, ఇక వారెవ్వరూ ఏమీ చెయ్యలేరు. అతడి అనుమతేవారికి సమ్మతి.'

14. సంజయ రాయబారం

ధృతరాష్ట్రుడు ఆదేశించిన ప్రకారం సంజయుడు పాండవులు బసచేస్తున్న ఉపప్లావ్యమనే చోటికి వెళ్ళాడు. యుధిష్ఠిరుడికి నమస్కరించాడు - ధృతరాష్ట్రుని తరపున వారి యోగక్షేమాలన్నీ విచారించాడు. అప్పుడు యుధిష్ఠిరుడు - 'ఓ సంజయా! చాలాకాలానికి నిన్ను కలుసుకున్నందుకు మా కందరికిగూడ ఎంతో సంతోషంగా ఉంది' - అన్నాడు.

''నేను ధృతరాష్ట్రుడు ఆదేశించగా, మీకో సందేశాన్ని తెచ్చాను...'' అన్నాడు సంజయుడు. 'దయచేసి మీరంతా దాన్ని జాగరూకులై వినవలసిందిగా కోరుతున్నాను. మీ నిజాయితీని, మీ విధేయతను ఆయన ఎంతగానో మెచ్చుకున్నారు. మీ ఆలోచన ఎన్నటికీ మంచిదిగానే ఉంటుంది. మంచి చేయాలనే - ఉంటుంది. హాని తలపెట్టినందువల్ల వంశమర్యాదకే అది కళంకంగా మీరు భావిస్తారని ఆయనకు తెలుసు. తెల్లని బట్టకు మరకైతే కొట్టొచ్చినట్లు కనబడేతీరున, చెడు తలబెడితే కుటుంబ గౌరవానికే ఇది గొడ్డలి పెట్టయ్యేనని ఇంగితమున్నవారు మీరు. ఆయన తరపున నేను కృష్ణునికి, ద్రుపదరాజుకి సాష్టాంగవందన మాచరిస్తున్నాను. మీరంతా మీ కుటుంబ క్షేమాన్ని - సమృద్ధిని కోరుతూ అందుకు తగినవిధంగా నడుచుకుంటారని ఆశిస్తున్నాను.'

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఆ మాట విని యుధిష్ఠిరుడు 'ఇదేదో వింతగా ఉందే! నే అన్న దేమిటి? మీ రర్థం చేసుకుందేమిటి? నే యుద్ధం కావాలని కోరానా? దుర్యోధనాదులతో మాకున్న బాంధవ్యం, మిగతా మా కథంతా మీకు తెలుసుగదా! మేము ఎప్పటి పాండవులమే... మే మిప్పటికీ మైత్రికోసమే ఎదురుచూస్తున్నాం. అయితే ఆ ఇంద్రప్రస్థపురం మాత్రం మాకిప్పించాల్సిందే...' అన్నాడు.

'మీ రదే కావాలని ఎందుకు పట్టుదలగా ఉన్నారు? చచ్చీ చెడీ సమరంచేసి, సామ్రాజ్యాలు గెల్చుకోడం కంటె, బ్రతికుండి బిచ్చమెత్తుకుతిన్నా ఫర్వాలేదు - అంటాను. పగ అన్నది విషపు మందు. అది తల్లోకి ఎక్కిందా అంటే అంతం చూడందే వదలదు. అందువల్ల చెప్పేదేమంటే యుద్ధం వల్ల అనర్థమేకానీ మేలు జరగదు. కనుక శాంతికోరడం మంచిది కదా!' అన్నాడు సంజయుడు.

అప్పుడు యుధిష్ఠిరుడు - 'దానికేం...? తప్పకుండాను. అయితే, ఈ విషయంలో తప్పెవరిదో - ఒప్పెవరిదో మీరు గమనించవలసి ఉంది. ఇడుగో... కృష్ణు డిక్కడే ఉన్నాడు. ఆయన ఇరువైపులవారి క్షేమం కోరుకునేవాడు. ఆయనేం చెబుతాడో విందాం... ఒకవేళ నాది తప్పు అంటే - నేను ఆయన సలహాప్రకారమే నడచుకుంటాను - ఎట్టి అభ్యంతరమూ లేదు.'

కృష్ణుడు - 'ఓ సంజయా! నేను కౌరవ పాండవులిరువురి సంతోషాన్ని - సమృద్ధిని కాంక్షించేవాడిని. ఆ దుర్యోధనుడు రాజ్యమంతా కావాలంటే మాత్రం... ఇచ్చేందుకు వొప్పుకుంటావా? చెప్పు. తప్పేదో, ఒప్పేదో నాకంటె - యుధిష్ఠిరుడికంటెగూడ నీకు బాగా తెలుసు - ఆలోచించు.

ఆ కామాతురుడైన దుశ్శాసనుడు ద్రౌపదిని పట్టి నిండు సభలోకి ఈడ్చుకు వస్తూన్నప్పుడు కౌరవు లెవ్వరూ నోరు విప్ప లేదేం... విదురు డొక్కమాటన్నా అన్నాడు గానీ, అక్కడే దుర్యోధనుడైతే నిలువెల్ల పగతో తానో మహావృక్ష మన్నట్లున్నాడు. కర్ణుడు ఆ చెట్టుకు బోదె, శకుని శాఖలు - దుశ్శాసనుడేమో దానికున్న లెక్కలేనన్ని పళ్లు, పూవులూ అయి కూర్చున్నారే... ఆ ధృతరాష్ట్రుడేమో - ఆ చెట్టుకి నాటుకున్న వ్రేళ్లూను.

ఈ యుధిష్ఠిరుడూ ఒక మహావృక్షమే. అయితే సుగుణాల రాశి. అర్జునుడు ఆ చెట్టు బోదె. భీమసేనుడు శాఖ. నకుల సహదేవులు పళ్లు - పూవులూను. సర్వాధీశ్వరుడనైన నేను, బ్రాహ్మణులు ఆ చెట్టుకి వ్రేళ్లు తెల్సిందా... నేనే స్వయంగా అక్కడికి వెళ్లి మాట్లాడతాను... వినయం, వివేకం, విశిష్టమైన గుణాలు, విధుల్ని గురించి చెబుతాను. నన్ను గౌరవించి, నా మాటలు వింటారనుకుంటాను. వినరూ... ఉండనే ఉండె,



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

భీముడూ అర్జునుడూ తల్చుకున్నారంటే... బలవంతాన ఊం... కొట్టించేస్తారు' - అన్నాడు.

అప్పుడు యుధిష్ఠిరుడు - ''సంజయా! నిశ్చింతగా వెళ్లు. దుర్యోధనుడితో నానంతు రాజ్యాన్ని నాకీయమని లేదంటే యుద్ధానికి సిద్ధంగా ఉండమని, నా మాటగా చెప్పవల సింది. దయచేసి ధృతరాష్ట్రునికి నా గౌరవాభివందనాలు... ఆయన కుశలమడిగినట్లు నా తరపున మనవి చేయవలసింది.

'మేము బాల్యదశలో ఉండగా మీరు మా కివ్వాలనుకున్న రాజ్యభాగాన్ని మాకిప్పుడు ఇచ్చేయడం మీ ఔదార్యాన్ని తెలుపుతుంది. ఒకప్పుడు మీరు నన్ను రాజుని చేశారు గదా! ఇప్పుడు మీరా మాటను కాదనరని, ఇతరుల దయాధర్మంమీద ఆధారపడి, అడుక్కుతినాల్సిన పేదబ్రతుకులు బ్రతికేటట్లు మమ్మల్ని ఇడుములు బెట్టరని ఆశిస్తాను.'

ఇంకా - భీష్మ, ద్రోణ, విదురులకు, తదితర పెద్దలకు నా అభివందనాల నందజేయవలసింది'' అని చెప్పి పంపాడు.

15. దుర్యోధనుని యుద్ధకాంక్ష

సంజయుడు అందరి దగ్గర సెలవుతీసుకుని హస్తినాపురాన్ని చేరుకున్నాడు. రాజభవనానికి వెడుతూనే ముందు ధృతరాష్ట్రుని కల్సుకుని - ''ఓ రాజా! యుధిష్ఠిరుడు క్షేమమే. మీకు అభినందనలు తెల్పమన్నాడు.

అతడికి రాజ్యం దక్కకుండా చేసినట్లయితే కౌరవవంశ వినాశానికి మీరే కారకులౌతారనీ, మీరు మీ దురహంకారి అయిన పుత్రుడి మీది పక్షపాతబుద్ధితో యుద్ధానికి సమ్మతించినా, జయాపజయాలు ఎలా ఉంటాయో! కాబట్టి ఇకనైనా ఈ పాచిక లాటను కట్టిపెట్టమని, లేకపోతే మీకు దుష్పరిణామాన్ని ఇక ఎదుర్కోక తప్పదని చెప్పాడు. సుదీర్ఘమైన ప్రయాణం చేసి నేను ఎంతో బడలికతో ఉన్నాను. దయచేసి నాకు విశ్రాంతి నిప్పించండి. రేపు రాజసభలో పాండవుల సందేశాన్ని అందిస్తా'' నని చెప్పి సంజయుడు వెళ్లిపోయాడు.

ధృతరాష్ట్రునికి మాత్రం మనోవ్యథతో ఆ రాత్రి కంటిన కునుకుపట్టలేదు. విదురుడికి కబురంపి పిలిపించి ఆ రాత్రంతా అతడితో మాట్లాడుతూ గడిపాడు. అప్పుడు విదురుడు - 'నీకు నిద్రపట్టడం లేదంటున్నావ్. నిద్రపట్టనివారెవరో తెలుసా? ఓడిపోయినవాడికి నిద్ర ఉండదు. దొంగకి నిద్ర పట్టదు. బలహీనుడు నిద్రపోడు. కామాతురుడు కునుకు తీయడు. ఇంకా వీరుడైన శత్రువు ఎదుర్కోడంవల్ల తన సర్వస్వాన్ని కోల్పోయినవాడు నిద్రపోడు. కాబట్టి పై జాబితాలో నీవు ఉండవనుకుంటాను. నీవు పరుల సంపదను ఆశిస్తున్నావా?' - అనడిగాడు.

మర్నాటి ఉదయం రాజసభ జనంతో కిటకిటలాడుతూంది. ప్రతివాక్కరు సంజయుడు చెప్పబోయే విషయానికై ఎదురుచూస్తున్నారు. అప్పుడిక ధృతరాష్ట్రుడు సంజయునితో - 'సంజయా! నీవు తెచ్చిన సందేశాన్ని ఉన్నది ఉన్నట్లు తు-చ తప్పక చెప్పమని ఆదేశిస్తున్నా' నన్నాడు.

అంతట సంజయుడు తన ఆసనంమీంచి లేచాడు - ''దుర్యోధనా! అర్జునుని సందేశాన్ని అవధరించవలసిందిగా కోరుతున్నాను.'' ''దుర్యోధనుడు కనుక రాజ్యాన్ని స్వాధీనం చేయకపోయినట్లయితే, అందుకు తగిన ఫలితాన్ని పొందగలడని, తాను - కృష్ణుడు, దుర్యోధనుని అతడి అనుచరబృందాన్ని హతమారుస్తామని సమూలంగా నాశనం చేస్తామని అర్జును డన్న మాట'' అని చెప్పాడు.

సంజయుడు చెప్పిన మాటలు విని, మహామహుడైన భీష్ముడు దుర్యోధనునితో-

'నా ప్రియమైన దుర్యోధనా! నీవు ఆ కృష్ణార్జునుల శక్తిసామర్థ్యాలు ఎరుగవు నాయనా! వారు నర - నారాయణులని ఋషుల వాక్కు. వారి శక్తి మన ఊహకందనిది. అందుకని వారితో పోరాడాలనే నీ మూర్ఖపు ఆలోచనను వదిలిపెట్టు. నీవసలు నీకు దుర్బోధచేస్తున్న ముగ్గురు వ్యక్తులమీద ఆధారపడి ఉన్నావు. వారే ఆ దురాలోచనపరులైన శకుని, పాపిష్ఠివాడు ఆ దుశ్శాసనుడు, పరశురాముని శాపం పొందిన కర్ణుడూను - వారి సాంగత్యం వద్దు' అని సలహా ఇచ్చాడు.

భీష్ముని మాటలు దుర్యోధనునికి రుచించలేదు. ద్రోణుడు భీష్ముడిలాగానే మాట్లాడాడు.

''భీష్ముని మాటలు అక్షరాలా నిజం బాబూ! పాండవులతో కలసిమెలసి శాంతియుతంగా ఉండటమే అన్నివిధాలా ఉత్తమం'' అంటూ వక్కాణించాడు. ధృతరాష్ట్రుడు ఊరుకోకుండా - పాండవుల బలపరాక్రమాలను గురించి వర్ణించి చెప్పమని సంజయుని పురమాయించాడు.

అప్పుడిక సంజయుడు స్పష్టంగా వ్యాఖ్యానించడం మొద

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

లెట్టాడు. ధృతరాష్ట్రుడు హడిలిపోయాడు. 'అబ్బ..., సంజయా! నీ మాటలు వింటూంటే నా పుత్రుల బ్రతుకులు ఏమికానున్నాయో అని భయంతో నా గుండెలు దడదడ లాడిపో తున్నాయి. సింహాన్ని చూసి బెదిరిపోయే జింక లాగా ఉంది నా విషయం. ఇక భవిష్యత్తులో నా కుమారుల క్షేమమెలా ఉంటుందో యేమో, అయ్యో! కౌరవుల వినాశమే స్పష్టంగా కనబడుతూంది సుమా. పాచికలాట ఆరంభం నుంచే కౌరవుల మీది కేదో ఉపద్రవం రానున్నట్లే తోస్తూంది. ఇప్పుడిక స్పష్టంగా, రూఢిగా తేలిపోయినట్లే.

దుర్యోధనా! ఐశ్వర్యాన్ని ఆశించి దుర్మార్గమైన కృత్యానికి పాల్పడ్డావ్ - అంతా నా ప్రారబ్ధం. నూరుగురు కుమారులు హతులైనారని వినాల్సిన యోగం నాకుంది గాబోలు... అప్పుడు నే చేసేదేముంది... వారి భార్యల ఏడ్పులు వింటూ అసహాయంగా పడి ఉండటమే - ఖర్మ...,

అర్జునుడికి విజయం తప్ప కావాల్సిందేమీ లేదు. మూడు శక్తులు ఉమ్మడిగా చేరి రానున్నాయి. అందులో కృష్ణుడు - అర్జునుడు... అతడి గాండీవ ధనుస్సు. అట్టి పరిస్థితుల్లో వారితో పోరుకి సిద్ధపడకుండా ఉండటమన్నది మన వివేకమనుకుంటూ, అదికాక, మనమే యుద్ధానికి దిగామో... కౌరవుల వినాశం తథ్యం. కనుక మనమూ శాంతికోసమే యత్నిస్తే...? యుధిష్ఠిరు డెంతో ఉత్తముడు. ప్రత్యేకంగా అతడితోనే లావాదేవీలన్నీ మాట్లాడి వ్యవహారాన్ని సంబాళించుకోవచ్చుగదా!' - అన్నాడు.

దుర్యోధనుడు ధృతరాష్ట్రుడు అంటున్నదంతా ఓపిగ్గా విన్నాడు. విని మొదలెట్టాడు. 'నాన్నగారూ! మీరెవ్వరికి భయపడ నవసరం లేదు. మేమెంత బలశాలురమో మాకు తెలుసు. మాకు గెలుపు తప్పదు. ఆ విషయం యుధిష్ఠిరుడికీ బాగా తెలుసు. రాజ్యమంతా ఎలాగూ లభించదనే నిరాశలోపడి కనీసం అయిదూళ్లయినా ఇవ్వమని యాచనకు దిగాడు. దీనిని బట్టి వారికెంత బెదురుపుట్టిందో అర్థం కావడం లేదూ - ?' అన్నాడు.

అప్పుడిక ధృతరాష్ట్రుడు పాండవుల బలమెంతో, వారికున్న సైన్యసహకార మెంతటిదో, సాయపడతామన్న రాజులెవరో, వారి పేర్లు వగైరా తెల్సుకోవాలనుకున్నాడు.

అప్పుడు అదంతా సంజయుడు ఏకరువు పెట్టాడు - వారికెంతటి సైనిక బలముంది... దాని సంఖ్యా పరిమాణం, ఉపప్లావంలో అప్పటికే సమావేశమైన ఆ వీరవరులైన రాజులెవరెవరో - అన్నివివరాలు పూసగుచ్చినట్లు చెప్పాడు. సంజయుడు చెబుతున్న ఆ వర్ణనంతా విన్న తరువాత ధృతరాష్ట్రుడికి మరోసారి గుండె గుభేలుమంది. అప్పుడు ధృతరాష్ట్రుడు - 'నాకు తెలుసు. నా మూర్ఖపుసంతానం, దుర్యోధనుడు - వీరికి వత్తాసుగా నిలబడనున్న ఆ పనికిమాలిన రాజులు అంతా కట్టకట్టుకు నాశనం కావాల్సిందే - తప్పదు. నా మనోనేత్రానికంతా స్పష్టంగా కనబడుతూనే ఉంది. మృత్యుదేవత గాండీవ ధనుస్సు రూపంలో వచ్చి అంతం చేయనుంది. నా సలహాని అలక్ష్యంచేసి దుర్యోధనుడు బలాబలాలు తెలియక శక్తి, ధర్మాచరణం, దైవికమైన అండదండ లున్నవారితో యుద్ధానికి తెగబడుతున్నాడే!' అని వాపోయాడు.

ఇక దుర్యోధనుడి ఓర్పు సన్నగిల్లింది. తండ్రిమీద విరుచుకు పడ్డాడు. ''నా ప్రియమైన నాన్నగారూ! దయచేసి నమ్మకం వదలుకోకండి. ఇరువాగులవారు ఒకే కులానికి చెందిన వారే - ఇరువురు ఒకే నేలమీదే నివసిస్తున్నారు. అటువంటప్పుడు మీరు వారికెందు కంతటి ప్రత్యేకతని ఆపాదిస్తున్నారో. అంత ఎత్తున ఎందుకు అంచనా వేస్తున్నారో అర్థం కావడం లేదు.'' ఎంత చెప్పినా ధృతరాష్ట్రుడికి దుర్యోధనుడి వైఖరి ఏమాత్రం నచ్చలేదు.

''సంజయుడు చెప్పింది అక్షరాలా నిజం. యుద్ధం తుచ్ఛమైనది. అనర్థదాయక మైనదీను. సగం రాజ్యమైతేనే నీకు సమృద్ధిగా సరిపోతుందే - మిగతా సగం పాండవులకు ఇచ్చేసెయ్. నే చెప్పడమైతే చెప్పాను. కానీ, అంత తేలిగ్గా వినే నైజం నీకు లేదు. నేనే కాదు... భీష్మ, ద్రోణ, సంజయాదు లెవ్వరికీ కూడ ఈ యుద్ధం ఇష్టం లేదు - 'వద్దు' అనే అందరి ఉద్దేశం. అందుకని యుద్ధం మానడం మంచిది'' - అన్నాడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

దుర్యోధనుడి ఆవేశానికి పట్టపగ్గాల్లేవు. ''ఎవరేమనుకున్నా సరే, ఎవరి సాయం నా కవసరం లేదు. మనస్ఫూర్తిగా సాయం చేశారా - చేస్తారు, లేదా నాకక్కర్లేదు. భీష్ముడు మిగతావారు, వారు కావాలనుకుంటే... దూరంగానే ఉండొచ్చు. నాకేం దిగుల్లేదు. ఆ పాండవుల్ని ఎదుర్కోడానికి కర్ణుడు, దుశ్శాసనుడు, నేనూ మాత్రమే చాలు... చాలు. పాండవుల్ని పడగొట్టి ఈ సామ్రాజ్యమంతా మే మనుభవించాలి. లేదా నన్ను కూల్చి ఆ పాండవులే పట్టం గట్టుకోనీ... అంతే. అందుకు నేను నా ప్రాణాల్ని, నా రాజ్యాన్ని, నా సంపదల్ని, ఆఖరికి నా సర్వస్వాన్ని త్యాగం చేసేందుకు సంసిద్ధమే - కానీ, సంధికి మాత్రం ఒప్పుకోను. ఆ పాండవులకి రాజ్యంలో కనీసం రవంత జాగా కూడ దక్కనీయను - అది ముమ్మాటికి నిజం. వారితో యుద్ధమే నా దృఢనిర్ణయం'' అని తన యుద్ధకాంక్షను వెల్లడించాడు.

పాండవులతో సంధి చేసుకోడమే సర్వోత్తమమైనదని భీష్ముడు దుర్యోధనుడికి మరోసారి హితవు చెప్పాడు. కానీ, ఆ మంచి సలహా దుర్యోధనుడికి గానీ, అతడి సహచరులకు గానీ ఏమాత్రం రుచించలేదు. వారు లక్ష్యపెట్టలేదు. సమావేశం పూర్తికాకుండా మధ్యలోనే వారంతా లేచి చక్కాబోయారు. అంతటా గందరగోళం పెల్లుబికింది. సమావేశానికి అంత రాయం కలిగింది. కొలువుకూట మంతా నిర్జనమైపోయింది. ఒక్క ధృతరాష్ట్రుడు, ఆయన సారథి తప్ప, అంతా శూన్యమే. ధృతరాష్ట్రుడు పరితపిస్తూ అక్కడే కూర్చుండిపోయాడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

16. సంధి ... సమరం – ?

పాండవులవైపు యుధిష్ఠిరుడూ ఎంతో విచారపడుతున్నాడు. అతడు యుద్ధం ఇష్టపడటం లేదు. కృష్ణుడితో - 'కృష్ణా! ఇక నిర్ణయం చేయాల్సిన తరుణం వచ్చేసింది. నీవే మాకు శరణ్యము. మేము ఏం చేయడం మంచిదో చెప్పు. మా క్షేమం కోరి దయచేసి హస్తినాపురానికి వెళ్లి ఆ ధృతరాష్ట్రుడితో చెప్పాల్సింది చెప్పు.

ధృతరాష్ట్రుడు, ఆయన కుమారులు మా విషయం ఏం నిశ్చయించారో సంజయుడి ద్వారా విన్నాం. మీ ఆదేశానుసారం మేము పన్నెండు సంవత్సరాలు అరణ్యవాసం ఒకయేడు అజ్ఞాతవాసం చేశాం. అయినా, మా రాజ్యం మాకు తిరిగి ఇచ్చేందుకు ఇంకా నిరాకరిస్తూనే ఉన్నారే. వారు ధర్మాన్ని, న్యాయాన్ని లెక్కించరా? నేను యుద్ధం కోరను. నాకు అయిదు ఊళ్లు ఇమ్మను చాలు... అక్కడ నేను నా సోదరులు ద్రౌపది ఉంటాం. మేమున్న ఈ కష్టదశలో మే మెవర్ని సంప్రదించగలం... మాకు నీవు తప్ప ఎవరున్నారు? మాకు ఆపుడివి నీవే - మా క్షేమం కోరేవాడివి నీవేగదా! ఏది ఎలా జరుగనున్నదో... పరిణామమేమిటో ఎవరి రుణం ఎలా తీర్చుకోవాలో ఎవరి కెరుక...' అన్నాడు.

కృష్ణుడు - ''యుధిష్ఠిరా! నేను తప్పకుండా మీ ఇరుపక్షాల క్షేమానికే ప్రయత్నిస్తాను. నా రాయబారమే ఫలించిందా, నేను ప్రపంచాన్నే వినాశం నుంచి రక్షించానన్న సంతోషం నాకు నిండుగా ఉంటుంది'' - అని సమాధానం చెప్పాడు.



అప్పుడు యుధిష్ఠిరుడు, 'అయితే కృష్ణా! నిన్నచ్చటికి ఒంటరిగా పంపాలంటే నాకు భయంగా ఉందిసుమా! ఎందుకంటే, మాకున్న అమూల్యమైన సంపద నీవేనయ్యా! ఆ దుర్యోధనుడు నీకు హానిచేయ తలపెట్టవచ్చు. అటువంటిదేదైనా నీకు సంభవించినట్లయితే... ఈ ప్రపంచమంతా దక్కినా. మాకిక సంతోషమన్నదే లేదనుకో' - అన్నాడు. కృష్ణుడు చిరునవ్వు నవ్వి, - ''నీవంటున్నది యథార్థమే. దుర్యోధనుడు నన్ను దూషించవచ్చు... హాని చేసేందుకు ప్రయత్నించనూవచ్చు. కానీ, ఒక్క సింహం ముందు చిట్టిపొట్టి జంతుజాలా లేవీ నిలువలేనట్లే, నాకు కోపం తెప్పించారా అంటే భూమిమీద ఉన్న రాజులంతా ఏకమై గుమిగూడి వచ్చినా ఎదిరించలేరన్న విషయం గుర్తుంచుకో కౌరవులు నన్ను అవమానించారనుకో - వారిని నేను హతమారుస్తాను.

సంజయుడు చెప్పిందంతా విన్నావ్ గదా... ఇంకా నీకు కౌరవులతో స్నేహంగా కలిసిమెలిసి ఉండాలనే ఉందా? అయితే, ఒక నిజమైన క్షత్రియుడైనవాడికి, అంత మరీ శాంతగుణం... కనికరం కూడదు. క్షత్రియుడైనవాడు యుద్ధంచేసి విజయాన్ని సాధించాలి, లేదా పోరాడి వీరమరణమన్నా పొందాలి. నాకు దుర్యోధనుడి విషయంలో గట్టి నమ్మకమే - అతడు రాజ్యాన్ని పంచి ఇచ్చేందుకు ఇష్టపడడు. అందువల్ల మీ సైనికబలాన్ని యుద్ధానికి సిద్ధం చేయించు.

నేను వెళ్లి తిరిగి వచ్చేసరికి - యుద్ధసన్నాహాలు పూర్తికావడమూ సరిగ్గా ఉంటుంది.''

అప్పుడు భీముడు - 'ఓ కృష్ణా! నీవు కనుక సంధికే ఒడంబడి వచ్చావంటే నేనెంతో సంతోషిస్తాను. మరొక్కమాట - యుద్ధం ప్రకటించి వారిని బెదరగొట్టకు... పాపం దుర్యోధనుడు స్వాభావికంగా దుర్మార్గుడే అనుకో - అయినా అతణ్ణి తూలనాడకు. శాంతియుత సహజీవనాన్ని మించిందేముంది కనుక... ఆ విషయంలో నేను నా సోదరుడితో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. మా తాతగారైన భీష్మాచార్యుల్ని యుద్ధం జోలిలేకుండా ఒప్పించడానికి వీలైనంతగా ప్రయత్నించు.

నా సోదరుడు అర్జునుడు గూడ నామాటతో ఏకీభవిస్తాడనుకుంటాను. అతడికీ యుద్ధం గిట్టదు - కానీ, అదీ మనం యుద్ధం వద్దనుకుంటేనే సుమా...' కృష్ణుడు భీముడు మనస్ఫూర్తిగా వెల్లడించిన అభిప్రాయాన్ని విని ఎంతో సంతోషించాడు. భీముడి నుంచి కృష్ణుడు ఎదురుచూసిందీ ఆ మాటే.

అయితే - నిప్పుకి చల్లదనం, కొండకి వెలుగు ఉంటుందంటే గూడ నమ్మవచ్చేమోగానీ, భీముడిలో అంతటి సుతిమె

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

త్తని హృదయముండడం చూసి కృష్ణుడు విస్తుపోయాడు.

అప్పుడు కృష్ణుడు, 'నే వింటున్నది నిజమేనా భీమా? నిన్నటివరకు యుద్ధమే కావాలన్నవాడివి - గడిచిన పదమూడు సంవత్సరాలు నీకు ఒక్క రాత్రిగూడ కంటినిండా కునుకే లేదే, మనస్సుకు నెమ్మది లేదే, పగబట్టిన పాము బుసకొట్టినట్టు నిట్టూర్చే నీవు కోపోద్రేకంతో ఉవ్వెత్తునలేవడం, ఏం చేయ్యాలో తోచక నిస్సహాయంగా చేతులు నులుముకుంటూ ఉండడం... నీ అగ్రజుడు నిన్ను శాంతింపజేయడంగా ఉండేదే... ఇప్పుడీ శాంతి... సంధి అని మాట్లాడుతూంది నీవా? ఏవిటీ విడ్డూరం... అనిపిస్తూంది. భగ్గుమనాలి గానీ, దైన్యానికి లొంగ రాదు. జడత్వం నీకు తగదు. అసలు నీ చేరువకే రారాదు సుమా' - అన్నాడు. కృష్ణుని హెచ్చరికలు విని భీముడు - 'కృష్ణా! నీవు నన్ను అపార్థం చేసుకున్నావ్. ఏళ్ల తరబడిగా నీవు నన్నెరుగున్నావ్... ఎన్నడూ నీవు నన్ను పిరికిపంద అనలేదు. కౌరవుల్ని కాలరాచి పారేసేందుకు చాలినంత శక్తి నాకు లేకపో లేదు. ఒకవేళ నీకు నాశక్తి తెలీనట్లయితే రానున్న యుద్ధంలో చూడవచ్చులే.

ప్రస్తుతం జరుగుతున్న సంధి ప్రయత్నాల్ని చెడగొట్టద ల్చుకోలేదు, అందుకని...' - అన్నాడు. అతడి మాటలకు కృష్ణుడు నవ్వి, 'నీ గురించి నాకు తెలును భీమా! నీమీద నాకున్న గాఢమైన ఆపేక్షతో అలా అన్నానే గానీ, అహ... నీలోని శౌర్యాన్ని రెచ్చగొట్టాలనీ, అంతే. మన పక్షంలోని మహాబలిష్టు డైన వ్యక్తి నీవేనని నాకు తెలుసు. అంతేకాదు - పాండవులంతా నీ శక్తిపై ఆధారపడినవారే ననీ తెలుసు...' అని ఉన్న యథా ర్థాన్ని చెప్పాడు. భీముడు శాంతించాడు.

అప్పుడిక అర్జునుడు, ''కృష్ణా! యుధిష్ఠిరుడు నీకు చెప్పవలసిందంతా ఈపాటికి చెప్పేశాడు. కానీ, నీ మాటలను బట్టి సంధి - ఒడంబడిక సాధ్యంకాదనే స్పష్టమవుతూంది. అయినా నీవు తల్చుకుంటే సాధించలేనిదంటూ యేదీ లేదు. ఏదియేమైనా సరే, నీ సలహా ఎట్టిదైనా మాకందరికీ శిరోధార్యమే సుమా... నేను భవిష్యత్తును గురించి చింతించడం లేదు. కౌరవ వినాశమే నీ నిర్ణయమైతే తక్షణమే యుద్ధం ప్రారంభిద్దాం. నీకేది మంచి - అని తోచిందో అదే చేద్దాం. అది మాకే కాదు, లోకమంతటికీ 'మంచి' అవుతుంది. నీవు మా పక్షాన ఉన్నం దుకు మా కెంతో ఆనందంగా ఉంది. అంతటి అదృష్టం మాకు చాలు'' అన్నాడు.

అందుకు కృష్ణుడు - ''అర్జునా! నీవన్నది వాస్తవమే. దైవనిర్ణయమూ, మానవ యత్నమూ రెండూ ఒనగూడాలి. 'నేను తల్చుకుంటే వారికేమైనా చెయ్యగలను' - అనే నీ ఆలోచన తప్పు అంటాను. ఏం - ?

దుర్యోధనుని, - అనుచరుల్ని హతమార్చకుండానే నీ రాజ్యాన్ని నీవు పొందగలవనుకుంటున్నావా? కౌరవులు రూఢీగా శిక్ష ననుభవించి తీరాల్సిందే. వారిని రక్షించేందుకు నేనే లీలలు ప్రదర్శించలేను. నా వరకు నేను యుద్ధం జరగ కుండా ప్రయత్నించి చూస్తాను. కానీ, శత్రువుతో సంధిని గురించి ఎక్కువగా ఆశించకు. యుధిష్ఠిరుడు చెప్పమన్న విష యాన్ని నేను వారికి అందజేస్తాను...'' అన్నాడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri



17. ద్రౌపది విన్నపం

ద్రౌపది కళ్లవెంట ధారగా కన్నీరు కారుస్తూ, నల్లనైన నిడుపాటి కురులను అరచేతపట్టి కృష్ణుడితో - ''ఓ కృష్ణా! పాండవులు జీవితంలో సంతోషమన్నదే లేకుండా చేశారన్న సంగతి నీ వెరిగిందే గదా! ఆ కౌరవులపట్ల ఎటువంటి కనికరం చూపించరాదని నా పట్టుదల. వారు చేసిన అక్రమచర్యలకి వారిని శిక్షించాల్సిందే నంటాను. వారిని శిక్షించడంవల్ల నీకుగానీ, పాండవులకు గానీ యే పాపమూ అంటదు. ఈ లోకంలో నాలాటి స్త్రీ ఎవరైనా ఉన్నారా చెప్పు? నాలాగా అంతటి అవమానం పొందిన స్త్రీ ఎక్కడైనా ఉంటుందా? నన్ను నా భర్తల యెదుటే కొప్పుపట్టుకు ఈడ్చుకువచ్చారే! నన్నొక మామూలు దాసీమనిషిగా చూశారే... దుర్మార్గమంతా మూర్తీభ వించినట్లున్నవారు... రాజసభలోకి లాక్కొచ్చిపడేశారే... నా భర్తలైన పాండవులు ప్రేక్షకులై చూస్తూనే ఉన్నారే! ఆ దుర్యోధ నుణ్ణి ఇంకా బ్రతకనిచ్చారంటే, ఆ అర్జునుడు ధనుర్విద్యానిపు ణుడని, భీముడు బలశాలి అని చెప్పుకోవడం గూడ సిగ్గుచేటు అనాలి. నీకు కనుక నాపై జాలి ఉంటే దయచేసి కౌరవనాశనమే - నీ లక్ష్యంగా పెట్టుకోవాలి - అంటూ నల్లతాచులా నిగనిగలాడు తున్న నిడుదైన తన శిరోజాలను ఎడమచేత గుప్పెటపట్టి చూపుతూ, చూడు - ఈ కేశపాశాన్ని చూడు... ఆనాడు దుశ్శాసనుడి హస్తస్పర్శతో మలినమైపోయినందువల్ల వాటిని దువ్వలేదు... ముడిపెట్టలేదు.

శత్రువులతో సంధి చేసుకోవాలనుకుంటున్న వారంద రికి - చిరస్మరణీయమైన పరాభవాన్ని నెమరువేసుకొని సిగ్గుపడ మను. భీమార్జునులకు సంధిపట్ల అంతటి మక్కువే ఉంటే, ఉండనీ, నా తండ్రిగానీ, నా పుత్రులు గానీ వెళ్లి ఆ కౌరవులతో యుద్ధం చేస్తారులే... ఈ పగదీర్చుకుందుకు పదమూడు సంవ త్సరాలు ఓపికపట్టి ఎదురు చూశాను - ఈ తరుణం కోసం,'' అంటూ ద్రౌపది ఇక దుఃఖాన్ని ఆపుకోలేక బోరున విలపించింది.

కృష్ణుడు - 'ద్రౌపదీ! నీ వనుకున్న తరుణం రానే వచ్చింది. దగ్గరపడిందిలే. రాణివాసంలో కౌరవస్త్రీల ఏడ్పులు, పెడబొబ్బలూను, బంధుమిత్రుల్ని - అయినవాళ్లందరిని పోగొ ట్టుకొని ఎలా గోడుగోడుమంటారో చూస్తావ్‌గా... పాండవుల సాయంతో నేను తప్పకుండా నీ వడిగింది సాధిస్తాను. దైవం అనుకూలించకపోదులే' - అని ఓదార్చాడు.

ఆ మర్నాడు కృష్ణుని హస్తినాపుర ప్రయాణానికి సన్నా హాలు ప్రారంభమయ్యాయి. కృష్ణుడు సాత్యకితో - 'నా రథం సిద్ధం చెయ్ - శంఖ, చక్రాలు, గదాదండమూ గూడ...,

దుర్యోధనుడు దుర్మార్గుడు... ఆ కపటికి సాయం

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కర్ణుడు శకుని - ఇక చెప్పాలా! బలహీనుడైన శత్రువు ఆలోచనలూ అడ్డదిడ్డంగానే ఉంటాయి. బలవంతుని ఆలోచనల్లా తిన్నగా ఉండవుగదా...' అన్నాడు.

యుధిష్ఠిరుడు మిగిలినవారు అతని వెంట రథం దాకా వచ్చారు. కృష్ణుడు వారందరి దగ్గర సెలవు పుచ్చుకున్నాడు. సాత్యకితో కలసి కృష్ణుడు హస్తినాపురానికి పయనమైయాడు.



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

18. కృష్ణునికి ఘనస్వాగతం

ధృతరాష్ట్రుడు తమ వేగులవారి ద్వారా కృష్ణుడు రాయబారిగా వస్తున్నట్లు కబురు అందుకున్నాడు. వెంటనే భీష్మ, ద్రోణ, విదుర, సంజయ, దుర్యోధనుల్ని పిలిపించాడు. వారితో -

'పాండవ పక్షాన రాయబారియై సాక్షాత్తూ ఆ శ్రీకృష్ణుడే రానున్నవాడు. ఈ చరాచర ప్రపంచ విధానమంతా అతడిపైనే ఆధారపడి వుంది. సంధియో, సంగ్రామమో తేల్చేందుకే అతడు ఇక్కడికి రానున్నాడు. అతణ్ణి మనం యథావిధిగా గౌరవించాలి. అన్ని విధాలా సంతోషపరచాలి. అతడు బస చేసేందుకు తగిన వసతులు కల్పించాలి. అతడి శుభాకాంక్షలు మనకెంతో అవసరం. అతణ్ణి మనం సంతుష్టుని చేస్తే, అతడి సాయం మనకుంటుంది. అతడికి మిక్కిలి ఘనంగా స్వాగతమివ్వాలని పురజనులను ఆదేశించండి. కట్టడాలపై జెండాలు ఎగురవేయించండి. స్తుతివచనాలతో ప్రకటనలు తగిలించండి. వీథులన్నీ ఇరుదెసల పరిశుభ్రం చేయించండి. నీళ్లు చల్లించండి' - అని హెచ్చరికలు చేశాడు.

భీష్ముడు మిగతావారంతా గూడ ఆయన సూచనల నంగీకరించారు.

దుర్యోధనుడు కావలసిన ఏర్పాట్లన్నీ చేయించాడు. ధృతరాష్ట్రుడు విదురునితో - 'కృష్ణుని నేటిరాత్రికి కుశస్థలంలో విడిదిచేయించండి. రేపటికి హస్తినాపురం వస్తాడు. నే నతడికి మణులు, విలువైన కానుకలిచ్చి గౌరవించాలి. నే నతణ్ణి సంతృప్తి పరచాలని ఎంతో నాకు ఆరాటంగా ఉంది' - అన్నాడు. అందుకు విదురుడు, 'కృష్ణుడు ఈ భూమ్మీద అవతరించిన దివ్యపురుషుడు. నీవు చెప్పిన అన్ని మర్యాదలు, ఇంకా ఎక్కువగా కూడ పొందేందుకు అతడు అర్హుడు. కానీ ఇక్కడ అదికాదు విషయం. నీ బాల్యం నుండే నేను నిన్నెరుగున్న వాణ్ణి గదా! ఎంతసేపు, అవతలవారిని వల్లో వేసుకుందుకు రకరకాల ఎత్తులు, జిత్తులు ప్రయోగించడమే అలవాటుగా పెట్టుకున్నావే! వారిని నీవైపు తిప్పుకోవాలనే నీ తహ తహ.

నీకు ఆ పాండవు లడిగిన కేవలం అయిదు ఊళ్లిచ్చేందుకు కూడ మనసు రాలేదే...! అటువంటి నీలో ఉన్నట్లుండి ఇంతటి ఔదార్యం ఎలా పుట్టుకొచ్చిందబ్బా! ఆశ్చర్యం. ఏమైనాగానీలే, ఆ కృష్ణుడి దృష్టి దేనిమీద పడదు.. అతడు ఒక ముంతెడు నీళ్లతో కాళ్లుకడిగేందుకు మాత్రం అంగీకరిస్తాడనే నా నమ్మకం. ఆ పాండవులు నీ తమ్ముని బిడ్డలే కదా! వారిపట్ల గూడ ఆపేక్ష, ప్రేమ - చూపించవచ్చుగదా... పెత్తండ్రిగా ఆపాటి ప్రేమ, ఆదరణ చూపలేవా' - అనడిగాడు.

అంతా వింటూ దుర్యోధనుడు - 'విదురుడు కృష్ణుని గురించి చెప్పింది నూటికి నూరుపాళ్లు నిజమే. అతడికి పాండవులంటే వల్లమాలిన ఆపేక్ష. అనవసరంగా ఆతడి కేవో కానుకలు గట్రా ముట్టజెప్పాలనుకోవద్దు. మనమేదో అతడికి జంకి, గౌరవమర్యాదలు చేస్తున్నామని భావిస్తాడు' - అన్నాడు...

అందుకు భీష్ముడు - 'నీ వతణ్ణి గౌరవించావా లేదా అన్నది ఆ శ్రీకృష్ణుడికి ముఖ్యమెంతమాత్రం కాదు. అతడు పాండవులకు జరిగిన అన్యాయాన్ని పురస్కరించుకుని, వారికి న్యాయసమ్మతమైన హితాన్ని చేకూర్చేందుకై చర్చించడానికి వస్తున్నాడు.

మనం కనుక పాండవులతో సంధికి ఒడంబడితే అతడు సంతోషిస్తాడు...' అనేసరికి దుర్యోధనుడు కోపంతో మండిపడుతూ, 'ఓ తాతగారూ! నా పథకం వినండి. నే నిక్కడ కృష్ణుణ్ణి ఖైదు చేస్తాను. అది నా యెత్తు - తెల్సిందా? కృష్ణుడు లేకుండా పాండవు లేం చేయగలరు? - చెప్పండి,' అన్నాడు రౌద్రంగా.

ధృతరాష్ట్రుడు దుర్యోధనుడి నిర్ణయం విని హడలెత్తిపోయాడు. మనసెంతో నొచ్చి, ''సంధి ప్రయత్నంకోసం రాయబారియై శాంతిదూతగా వస్తున్నవాడే, - దూతని ఖైదు చేయడం ధర్మవిరుద్ధమైన పని. అదిగాక అతడు మనకి చేసిన చెరుపేమీ లేదే'' - అన్నాడు ధృతరాష్ట్రుడు.

భీష్ముడు - ''దుర్యోధనుడు దుర్మార్గంగానే ఆలోచించ గలడు.. మన సలహాలు అతడి చెవి కెక్కవు. అందుకని పుత్రవాత్సల్యంతో నీవూ అతణ్ణే అనుసరించాలి. అతడి మాటే వినాలి. నేనిక యిక్కడ ఒక్కక్షణముండను'' - అంటూ భీష్ముడు రాజసభ నుంచి నిష్క్రమించాడు.

మర్నాడు ఉదయం కృష్ణుడు హస్తినాపురానికి వచ్చాడు.

ధృతరాష్ట్రుడు - భీష్మ, ద్రోణ; కృపాచార్యులను వెంటబెట్టుకుని వెళ్లి - స్వాగతమిచ్చాడు. పురజనులంతా శ్రీకృష్ణపరమాత్మ దర్శనానికి తరలి వచ్చారు.

అప్పుడు కృష్ణుడు రాజభవనానికి వెళ్లాడు. పెద్దలందరిని సగౌరవంగా అభినందించాడు. సభామర్యాదలు, పలకరింపులు అన్నీ అయిన తరువాత కృష్ణుడు విదురుడితో అతడి యింటికి వెళ్లాడు. కుంతి విదురుని యింట ఉంది. బాధవల్ల పూడుకుపోయిన కంఠంతో అతణ్ణి పలకరించింది. పాండవుల యోగక్షేమాల నడిగి కనుక్కుంది. అప్పుడు కృష్ణుడు ఆమెకు... ''పాండవులు అన్నేళ్లు అరణ్యవాసంలో ఎలా గడిపిందీ చెబుతూ, ఎప్పుడూ నిన్నుగురించి అనుకునేవారు. నీ పేరే జపించేవారట'' - అంటూ, 'పాండవులు ద్రౌపది నీకు తమ వందనాలు తెల్పమన్నారు, త్వరలో నీవు వారిని కల్సుకోబోతున్నావు, వారికి సకల సౌభాగ్యాలు చేకూరుతాయి. నీకు - నీ సంతానానికి సంతోషమైన కాలం రానున్న' దని వివరంగా చెప్పారు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

19. విదురుని ఆతిథ్యం

కృష్ణుడు దుర్యోధనుని రాజభవనానికి వెళ్లాడు. అది దేవేంద్ర భవనంలాగా ఉంది. రకరకాల మణులు, మాణిక్యాలతో అలంకరింపబడి ఉంది. దుర్యోధనుడొక సింహాసనం మీద కూర్చున్నాడు. కర్ణుడు, దుశ్శాసనుడు, శకుని ప్రక్కన వారి వారి ఆసనాల నలంకరించారు. కృష్ణుని చూచి వారంతా లేచి నిలబడ్డారు. కృష్ణుడు వారందరికి హృదయపూర్వకమైన శుభా కాంక్షలు తెలిపాడు.

కృష్ణుడు కూర్చుండుకు ఒక ప్రత్యేకమైన ఆసనం - అమూల్యమైన మణులతో తాపబడినదై లోపల దంతం, బంగా రపు నగిషీ పనితనంతో అమర్చబడింది. కృష్ణుడు చిరునవ్వుతో ఆసనాన్ని ఆలంకరించాడు.

అప్పుడు దుర్యోధనుడు - 'మేము నీకోసం ఒక విందు ఏర్పాటు చేశాం... ఇక్కడే ఉండేందుకు కూడ చక్కని వసతు లతో బసగూడ ఏర్పరచాం. కానీ, నీవు విదురుని యింటికి ఆతిథ్యానికి వెడతానంటున్నావ్... కారణం?' అనడిగాడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అందుకు కృష్ణుడు - ''దుర్యోధనా! నేను మీరిచ్చిన ఘనస్వాగతానికి ఎంతో సంతుష్టుడ నయ్యాను. నేనిప్పు డిక్కడకి ఒక మధ్యవర్తిగా వచ్చాను. వచ్చిన వ్యవహారం ముగియగానే తప్పకుండా మీ ఆతిథ్యా న్నందుకుంటాను సరా?'' అన్నాడు.

దుర్యోధనుడు - ''అది ఔననుకో, నీవు రాయబారిగా వచ్చి ఉండవచ్చు కానీ నీవు మా చుట్టానివి. మనలో మనకి ఎట్టి విరోధాలు, విభేదాలు లేవు. మాకందరికీ నీవంటే ఎంతో ఇష్టం - నీకేమిటీ అభ్యంతరం?'' అన్నాడు.

అప్పుడిక కృష్ణుడు - ''నేను మీ అతిథిగా ఉండదల్చుకో లేదు. ఎందుకంటావా? అధర్మవర్తనుని యింట భోజనం నాకు రుచించదు కనుక. గడిచిన అనేక సంవత్సరాలుగా - అకారణంగానే మీరు పాండవుల్ని ద్వేషిస్తున్నారు. వారు నాకెంతో ఇష్టులు. అత్యాశకు దాసులైనవారు, ఇతరులను అవమానించేవారు నా దృష్టిలో అయోగ్యులు. పాండవుల్ని ద్వేషిస్తే - నన్నూ ద్వేషించినవారే అవుతారు. కారణం - పాండవులతో నాకంతటి బలమైన బంధుత్వం ఉంది'' అని నిర్మొహమాటంగా చెబుతూ - లేచి సరాసరి విదురుని ఇంటివైపు నడుస్తూ వెళ్లిపోయాడు.

అప్పటికీ, కృష్ణుణ్ణి తమ అతిథిగా ఉండమని ఎంతో బ్రతిమాలాడారు. కానీ కృష్ణుడు అంగీకరించలేదు. విదురుని యింటికే వెడతానన్నాడు. ఓహ్... విదురుడు పరమానందభరితుడైపోయాడు. పరిపూర్ణమైన భక్తిప్రపత్తులతో ఆయనకు ఆతిథ్య మిచ్చుకున్నాడు. ఆ రాత్రి కృష్ణుడు - విదురుడు పరస్పర సంభాషణలు జరిపారు.

విదురుడు - ''ప్రభూ! నీవీ సంధి ప్రయత్నానికి రాయబారివై వచ్చి ఉండకూడదు. ఆ దుర్యోధనుడు వట్టి నయవంచకుడు, మూర్ఖుడు - ఎవ్వరి సలహాను చెవిన బెట్టడు. అతడు ఎంతసేపు యుద్ధం వైపే మొగ్గి ఉన్నాడు. తాను భీష్మ, ద్రోణ, కృపా, అశ్వత్థామ, కర్ణ ఇంకా జయద్రథుల సాయంతో యుద్ధంలో జయించగల ననుకుంటున్నాడు. అహంకారం పెల్లుబికింది. లెక్కలేనంత భారీసైన్యాన్ని సమకూర్చిపెట్టుకున్నాడు. విజయం తనదే నన్నట్లు భావిస్తున్నాడు. అంతదాకా యెందుకు - తన శత్రువుల్నందరిని హతమార్చేందుకు కర్ణు డొక్కడే చాలని కూడ గట్టినమ్మకంతో ఉన్నాడు. అందువల్ల అక్కడ 'సంధి' ని గురించిన ప్రసక్తే లేదనుకో. అందుకనే నీవసలు అక్కడికి వెళ్లేందుకు కూడ నే నిష్టపడటం లేదు. వారెంతకైనా తెగించారు. నిన్నవమానించనూ గలరు. కృష్ణా! అటువంటప్పుడు నేను చూస్తూ ఊరుకోగలనా? చెప్పు...'' అన్నాడు.

అందుకు కృష్ణుడు - ''నీవు చెప్పిందంతా అక్షరాలా నిజమే. అందుకేమాత్రం సందేహం లేదు. ఏమి జరిగినా... నే



నొచ్చింది ఆ పనికే గదా! యుద్ధానికి దిగితే, ఈ కౌరవులు మృత్యువు నోట పడే ప్రమాదముంది. అది తప్పించాలనే, నే చెయ్యాలనుకున్న ప్రయత్నమంతవరకే. నేను కనుక అంతపని చేయగలిగితే ఆనందమే. అనుకున్నది సాధించానని సంబరపడతాను. సంధి కోసం మనస్ఫూర్తిగా ప్రయత్నించి చూస్తాను. కౌరవ వంశంమీద మృత్యువు తాండవిస్తూంది. అది తెలిసి గూడ, దాన్ని ఆపడానికి దానినుండి వారిని తప్పించేందుకే నే కనుక ప్రయత్నించకపోతే, నేను వారికి మిత్రుణ్ణి ఎలా అవుతాను? మిత్రుడు చూస్తూ వదిలిపెట్టి ఊరుకుంటాడా? అందువల్ల కౌరవులకు ఈపాటి సాయం చెయ్యాలని నాకెంతో పట్టుదలగా ఉందిసుమా! నాకు యుధిష్ఠిరుడంటే ఎంతో యిష్టం ఉండొచ్చు... అది వేరే సంగతి. అతడూ ఈ భూమ్మీద జన్మించిన ఒక మహానుభావుడు. అతడు సంధినే కాంక్షిస్తూన్నాడు. అందువల్ల అతని మాటకు విలువ నిచ్చి పాటించడం ఘనమైన విషయం. ఆ కారణంగానే నేనిక్కడికి రావడం తటస్థించింది'' - అని స్పష్టం చేశాడు.

ఈ విధంగా యిరువురు మహాజ్ఞానుల సంభాషణతో ఆ రాత్రి గడిచింది.

20. కౌరవసభలో - కృష్ణుడు

మర్నాడు ఉదయానే కృష్ణుడు విదురుడితో కలిసి కౌరవ రాజసభకు వెళ్లాడు.

ధృతరాష్ట్రునితో సహా సభలోని అశేషప్రముఖులు తమ తమ ఆసనాల నుంచి లేచి నిలబడి కృష్ణుని పట్ల తమకుగల ఆదరాభిమానాలను వెల్లడించారు.

నారదుడు ఇంకా తదితర ఋషులు మహర్షులు గూడ జరుగనున్న ఆ తతంగాన్ని దర్శించేందుకు సభకు విచ్చేశారు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సభలో నున్న వారందరి చూపులు ఆ కృష్ణుని మీదే కేంద్రీకృతమై ఉన్నాయి. కృష్ణుడు గూడ తన అందము, అపురూపమైన కంటి వెలుగుల్ని ఆ మహాసభ అంతటా వెదజల్లాడు.

అతడి కత్యంత ప్రియమైన కౌస్తుభమణి వక్షస్థలం మీద తళతళ మెరిసిపోతూంది. ఆతడు, తన నీలమేఘ శరీరంపై పసుపుపచ్చని దుస్తుల్లో, బాలసూర్యుని బంగారు కిరణకాంతులు ప్రసరిస్తున్నప్పటి నీలాద్రిలాగా చూపరులకు కనువిందుచేశాడు.

సభాభవనమంతా మిక్కిలి నిశ్శబ్దం నిండింది. కృష్ణుడు ధృతరాష్ట్రుని వంకచూసి, ''ఎంతోమంది మహావీరుల్ని మృత్యువు నుంచి కాపాడాలనే నే నిక్కడికి వచ్చాను. నేనిప్పుడు క్రొత్తగా చెప్పాల్సిన విషయమేమీ లేదు... అంతా మీకే తెలుసు. అన్నివంశాల్లోకి కురువంశం ఎంతో శ్రేష్ఠమైంది గదా! అది జాలికి, దయకి, న్యాయానికి, నిజాయితికి, ప్రేమ - ఔదార్యాలకి ఎంతగానో ప్రసిద్ధి చెందింది. కానీ, నీ కుమారులు పాండవుల్ని మోసం చెయ్యాలనే తలంపుతో ఉన్నారు. మీరు కనుక వారిని సరిదిద్ది అదుపులో పెట్టకపోతే, లోకమంతటికి చేటుగలుగుతుంది.

మీరు వారిని నిజంగా అదుపు చేయాలనుకుంటే, వారిని పాండవులతో సంధికి ఒప్పుకోమని చెప్పాలి. అందరి క్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని, నేనైతే మీరాపని చేయడమే మేలంటాను.



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మీకు దృఢమైన ఆత్మవిశ్వాస మున్నట్లయితే, మీ రదీ సాధించగలరు. స్థిరబుద్ధి కలిగి ఉండండి... మీ పుత్రులపై మీ ప్రభుతని చూపండి.

మీరు మధ్యవర్తులుగా ఉండి ఈ వ్యవహారంలో కొంతైనా కల్పించుకుంటే కౌరవులకి, పాండవులకీ కూడ క్షేమం కల్గుతుంది'' - అని తగినట్లు చెప్పాడు. ప్రతి ఒక్కరూ ఆ మాటలన్నీ శ్రద్ధగా ఆలకించారు.

ఆ తరువాత అదేతీరుగా పరశురాముడు, కణ్వుడు, నారదాది మహర్షులంతా గూడ ధృతరాష్ట్రుడికి, దుర్యోధనుడికి పాండవులతో సంధి చేసుకోడమే వారికి క్షేమమని సలహా ఇచ్చారు.

అంతా సంధి చేసుకోమనే సలహా ఇవ్వడంతో ధృతరాష్ట్రుడు ఆలోచించి, కృష్ణుడితో - 'కృష్ణా! నీ సలహా ఎంతో ఉత్తమమైంది. సహేతుకమైందే. కానీ, నా నిస్సహాయస్థితిని నీవు గమనించలేదు సుమా! నా పుత్రుల ఉద్దేశం నీకు బాగా బోధపడింది గదా! నీవు అతడికి చెప్పి సంధికి ఒప్పించగల్గితే నా కెంతో ఆనందం. అతడికి ఎవరు చెప్పినా, ఎంత మంచి సలహా యిచ్చినా గిట్టదు - వినడు.

వాళ్లతల్లి గాంధారి, విదురుడు, భీష్ముడు - అంతాగూడ అతడికి నచ్చజెప్పి అతడి అభిప్రాయం మార్చాలని ఎంతగానో ప్రయత్నించారు. కానీ, ఏం లాభం... అంతా నిష్ప్రయోజనమే. వారందరిమాటా అటుంచి, ఈ విషయంలో నీవు నెగ్గావా అంటే, నాకు అంతకుమించిన ఆనందం మరోటిలేదు' - అన్నాడు.

అప్పుడు కృష్ణుడు దుర్యోధనుడితో - ''దుర్యోధనా! నే చెప్పేది శ్రద్ధగా ఆలకించాలి. నీ మంచికోరే చెబుతున్నా. నీవు విద్యావంతుడివి. మేధావంతుడివీను. ఎందు కీ విధంగా ప్రవర్తిస్తున్నావ్? నీ మొండితనం, మూర్ఖపుపట్టుదల నీకే అపాయం సుమా! యుద్ధమే సంభవిస్తే భయంకర వినాశం తప్పదు. అందుకని పాండవులతో సంధి కుదుర్చుకో... రాజీపడితేనే నీకూ క్షేమం, లోకానికీ క్షేమం.

ఏదైనా సందిగ్ధస్థితి యేర్పడినప్పుడు పెద్దల సలహా పాటించడం ఉత్తమం. ఈ ప్రపంచంలో మూడు రకాల మనుష్యులున్నారు. స్వాభావికంగానే సత్యవర్తనులు మొదటి రకానికి చెందినవారు. కేవలం స్వార్థపరులైన వారు రెండో రకం వారు. వారికి తమరి గురించే గానీ, ఇంకెవరి జోలీపట్టదు. నీ వా రెండో రకానికి చెందినవాడివా? అయితే నీకు పాండవులతో సంధికి దిగడం లాభసాటే అవుతుంది.

ఇకపోతే మూడో రకం వారున్నారు. వారు కేవలం చెడుసావాసాలు, చెప్పుడుమాటలు వినడమే వారికానందం. కాబట్టి ఆ మూడో జాబితాలోమాత్రం నీవు చేరకు. నీ విప్పటికే పాండవులకు చేయరానంత అన్యాయాన్ని చేశావ్. అంత జరిగినా వారిప్పటికీ ఎంతో ఉదారచిత్తులై, మీ అపరాధాల్ని మన్నించేందుకు తమకు జరిగిన అవమానాల్ని మరిచేందుకు సిద్ధంగా ఉన్నారు...'' అంటూ హెచ్చరించాడు.



కృష్ణుడు చెప్పదల్చుకుంది చెప్పి ముగించాడు. కానీ... ఆ మాటల ప్రభావం దుర్యోధనుడి మనస్సులో ఏమాత్రం నాటుకున్నట్లు లేదు. అతడి ముఖకవళికల్ని భీష్ముడు గమనిస్తూనే ఉన్నాడు...

అప్పుడు భీష్ముడు - ''నీ మూర్ఖపు పట్టుదలను మానరా తండ్రీ! కృష్ణుడి మాట లక్ష్య పెట్టరా బాబూ! నీ కదే క్షేమం. లేకపోతే నీ తండ్రి బ్రతికి ఉండగానే నీకు వినాశం తప్పదు. నీతోబాటు భరతవంశం యావత్తూ నశించిపోతుందిరా'' - అంటూ బ్రతిమాలి చెప్పాడు.

అదేవిధంగా దుర్యోధనుడికి ద్రోణుడు బోధించాడు - ''ఓ దుర్యోధనా! కృష్ణుడు చెప్పినట్లు విన్నావా, నీ జీవితం సుఖమయ మవుతుంది. అలక్ష్యం చేయటం తగదు'' అని బుద్ధి చెప్పాడు. విదురుడు - ''దుర్యోధనా! నీపట్ల నా కెట్టి సానుభూతిగాని లేదు. నాకు గాంధారీ ధృతరాష్ట్రుల్ని చూస్తేనే జాలిగా ఉంది. వారు నిస్సహాయులై దిక్కులేని బ్రతుకు బ్రతకాల్సిన కాలం దగ్గరపడుతూందన్న మాట. ఈ విశాల ప్రపంచంలో వారిని పలకరించే దిక్కుండదు... వారి బ్రతుకులు దుర్భరమైపోతాయి'' అన్నాడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri



21. దుర్యోధనుని వితండవాదం

దుర్యోధనుడు అందరి బోధలు, సలహాలు అన్నీ మౌనంగా ఆలకించాడు. చివరికి కృష్ణుడితో - 'కృష్ణా! నీ కెప్పుడూ నాలోనే తప్పు కనబడుతుంది. ఇప్పుడిక నన్ను విమర్శించడంలో మా తండ్రి - కురువృద్ధుడు, భీష్ముడు గూడ నీతోనే చేరి... నీకు చేతులు కలుపుతున్నారు. మీరంతా ఒక్కటై నన్నింతగా నిందించడానికి నే చేసిన అంత పెద్ద నేర మేమిటి? మీ వరకు నావల్ల కల్గిన అపచారమేమిటో చెప్పండి. ఆ యుధిష్ఠిరుడు కావాలనే వచ్చి మా మేనమామతో పాచికలా డాడు. రాజ్యాన్ని పణంగా పెట్టి కోల్పోయాడు. అందుకు నేనా బాధ్యుణ్ణి? నన్నెందుకు తిడుతున్నారు? ఏమైతే అయిందని... మా తండ్రిగారిచ్చిన సలహా పాటించి వారి రాజ్యం వారికి తిప్పి ఇచ్చేశాను. మళ్లీ దాన్ని పందెంలో పెట్టి ఓడిపోతే... అందుకూ నేనేనా కారకుణ్ణి? నా కెందుకొచ్చిన శాపనార్థాలు? వారు ఆటలో ఓడిపోయారు. అందుకని అడవులకు పోయారు. ఇప్పుడు మత్స్య, పాంచాలాది రాజులతో సంబంధ మేర్పరచుకుని, నాతో పోరేందుకు సేనలు కూడ సమకూర్చుతున్నారు గదా!

వారు తమ మాటలతో, చేతలతో నన్ను బెదిరించాలని చూస్తున్నారు. నేను క్షత్రియుణ్ణి. ఇంద్రుడొచ్చి యుద్ధానికి కాలుదువ్వినా నే నెన్నటికి బెదరను, వెనుకాడను. నా పక్షాన, నావెంట భీష్ముడు, కృపుడు, ద్రోణుడు, కర్ణుడు - ఉన్నారు. నే నున్నాను... నాకేం భయం. నన్నెదిరించి గెల్చే ధైర్యంగానీ, నాతో పోరాడేందుకు తగినంత బలంగానీ ఎవరికుంది? ఏ ఒక్కరికీ లేదు. అనవసరంగా నాతో పోరాడాలని కాచుక్కూర్చు న్నవారితో క్షత్రియుడుగా నా విధినిర్వహణకై నేనే సంసిద్ధుడ నవుతున్నాను. నా శత్రువు చేతుల్లో లొంగిపోవడం కన్న... వీరోచితంగా పోరాడి యుద్ధంలో మరణించి వీరస్వర్గం పొందడం మిన్న. నే నెప్పుడూ రాజులాగానే జీవించాను. నేను పెద్దలయందున్న గౌరవంకొద్దీ వారిముందు మాత్రం తల వొంచుతాగానీ, భయపడి శత్రువు కెన్నటికీ తల వొంచను సుమా!

రాజ్యానికి సంబంధించినంత వరకూ ఇంద్రప్రస్థం వారి కేనాడో మాతండ్రి కట్టబెట్టాడు. ఆ సంగతి నాకు తెలుసు. అయితే అప్పటికి నేను చాలా చిన్నవాడిని. అప్పటికి నేనే ఒకరిపై ఆధారపడి ఉన్నాను...

ఆ ఇంద్రప్రస్థాన్ని ఇవ్వడమూ కేవలం వారి అవివేకమూ, భయమే కారణం. కానీ, ఇప్పుడు నేను దాన్నిగూడా ఇచ్చేం దుకు ఒప్పుకోను. ఆఖరికి కనీసం సూదిమొన మోపేటంత నేలను ఆ పాండవుల కిచ్చేందుకు కూడ నేను సమ్మతించను... ఇవ్వను. ఇదే నా తుది నిర్ణయం' - అని కుండబద్దలు కొట్టినట్లు చెప్పేశాడు.

దుర్యోధనుని రోషం కృష్ణుడు గ్రహించాడు. నవ్వి, ''దుర్యోధనా! ఇటీవల నీవు చేసిన అమానుష కృత్యాలకు కూడ నిన్ను దూషించరాదనా నీ ఉద్దేశం...? నీవు చెప్పినదాంట్లో ఎంతవరకు నిజానిజాలున్నాయో పెద్దల్నే నిర్ణయించనీ.

పరువు ప్రతిష్ఠకాని ఆ పాచికలాట నీవు యే పెద్దలను సంప్రదించి చేసిందికాదు. పాండవుల్ని రాజ్యవిహీనుల్ని చేయా లనే ఒకేఒక ఉద్దేశంతోనే ఆ ఆట ఆడించావ్. అంత చేసీకూడా వారి కే హానీ, ఏం చెయ్యలేదంటున్నావ్.

సరే ద్రౌపది విషయమేమిటి? కురువంశీయు లెన్నటికి మర్చిపోలేని అమానుషచర్య అది. అదే ద్రౌపదికి నీవు, నీ సోదరులు చేసిన పరాభవం... నిండుసభలో అవమానించారే...? నీకు - నీ తల్లి, నీ తండ్రి, భీష్మ, ద్రోణ - ఇంకా విదురుడు మొదలైన వారంతా పాండవులతో సంధి చేసుకోమనేగదా పోరి పోరి చెబుతున్నారు? కానీ నీ వెన్నడైనా వారి సలహాను లక్ష్యం చేశావా? ఇదేనా నీవు పెద్దలకిస్తున్న గౌరవం?'' అని మొహం

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri



వాచేటట్లు అడిగాడు.

కృష్ణుడన్న మాటలు విని దుశ్శాసనుడు లేచి, ''ఓ సోదరా! నీవంటున్న మాటలనుబట్టి చూస్తే, మాచేత నీవు సంధికి ఒప్పించకపోయావంటే, నీ వాళ్లే నిన్ను నీ కాళ్లూ చేతులు మూటగట్టి పాండవులకి అప్పగిస్తారన్నట్లుంది. మనం ఇక్కడ ఉండటం అనవసరం... పోదాం పదండి...'' అన్నాడు ధీమాగ.

దుర్యోధనుడు సోదరులందరితో కలసి, కోపంతో రుస రుస మంటూ రాజసభనుండి బయటికి వెళ్లాడు.

అప్పుడు కృష్ణుడు వారందరి వైఖరి పరిశీలించాడు. ''ఇక్కడ సమావేశమైన మీ అందరిలోను తప్పుందంటాను. నేను మీ కుటుంబ క్షేమం కోరే చెబుతున్నాను. ఈ పాపం యింత ముదిరిపోకుండా ఆనాడే వారిని తగినంత అదుపాజ్ఞల్లో ఉంచితే ఇంతగా బరితెగించక పోదురే? కనీసం ఇప్పటికైనా ఆ నలుగురినీ, దుర్యోధన, దుశ్శాసన, కర్ణ శకునులు నలుగుర్ని పాండవులకి అప్పగించండి... చాలు. మీరంతా నే చెప్పింది వింటున్నారని, విన్నది ఆచరిస్తారని ఆశిస్తాను...'' అన్నాడు.

కృష్ణుడు క్రుద్ధుడై అన్న యీ మాటల్ని విని - ధృతరాష్ట్రుడు విదురుని వంక తిరిగి, ''వెళ్లి గాంధారిని సభకు పిల్చుకురా. ఆమె సాయంతో దుర్యోధనుణ్ణి దారికి తేగలమేమో ప్రయత్నిస్తాను'' అన్నాడు.

గాంధారి సభకు వచ్చింది. దుర్యోధనుడూ వచ్చాడు. కోపంతో కళ్లు ఎఱ్ఱగా జేవురించి ఉన్నాయి. గాంధారి మళ్లీ ఆరంభించింది... తండ్రి సలహాను కాస్త చెవిన బెట్టమని - పదే పదే చెప్పింది. దుర్యోధనుడు - ఊహూ... అంటూ మళ్లీ సభాభవనం నుంచీ చక్కాబోయాడు. సరాసరి కర్ణుడు, శకుని, దుశ్శాసనులతో సంప్రదించేందుకు వెళ్లాడు. తమరు ముందు ముందు తీసుకోవాల్సిన చర్యల్ని గురించి నిర్ధారించేందుకై వెళ్లాడు.

''నాకు బాగా తెలుసు. వారంతాగూడ మనల్ని లోబరచుకోవాలని, పాండవులకు మనల్ని పట్టివ్వాలనే అభిప్రాయంలోనే ఉన్నారు. ధృతరాష్ట్రు డెలాగూ నిస్సహాయుడేగదా... అందుకు'' - అన్నాడు దుశ్శాసనుడు, దుర్యోధనుడు... చిరాకుపడుతూ, నిట్టూర్చాడు.

కొద్దిసేపు సంభాషించిన తరువాత దుర్యోధనుడు - 'కృష్ణుడు మనల్ని బంధించాలనుకుంటున్నాడు గదూ... దానికి బదులు మనం కృష్ణుణ్ణే బంధించేద్దాం... కృష్ణు డిక్కడ బందీ అయినాడని తెలియగానే అక్కడ పాండవులంతా చచ్చుబడిపోతారు. అప్పుడైతే మనం తేలిగ్గా వాళ్లని ఎదుర్కోవచ్చు. కాబట్టి త్వరపడండి, లేవండి, అనుకున్నది చేసేద్దాం...' అన్నాడు.

22. శ్రీకృష్ణుని విశ్వరూపం

మేధావియైన సాత్యకి దుర్యోధనాదుల చేష్టల్ని బట్టి వారి పన్నాగాన్ని ఇట్టే పసిగట్టాడు. వెంటనే కృతవర్మ దగ్గరకు వెళ్లి-

''దుర్యోధనుడు కృష్ణుణ్ణే బంధించేందుకు మిత్రులతో జేరి కుట్రపన్నుతున్నాడు. తక్షణమే మన సైన్యాన్ని తెప్పించాలి. అంతలోపల నేను పోయి కృష్ణుడి కీ విషయం తెలియజేస్తాను'' అని చెప్పాడు.

సాత్యకి అక్కణ్ణుంచి బయల్దేరి సభలో ఉన్న కృష్ణుడి వద్దకు ఒక పరుగున వెళ్లాడు. అక్కడ కృష్ణుడు ధృతరాష్ట్రుడు ఇంకా సభలోని వారందరి ముందు దుర్యోధనుడి పన్నాగం వెల్లడి చేశాడు. విన్నవారంతా విస్తుబోయారు.

విదురుడు గాబరాపడ్డాడు. కృష్ణుడు మాత్రం చలించ లేదు. నవ్వుకున్నాడు. విదురుని సమాధాన పరుస్తూ ''ఏం భయం లేదు. నన్ను బంధించడం అంత తేలిక కాదు. వారి మొండిపట్టు, క్రౌర్యం వదలకపోతే వారికే చేటు. యుధిష్ఠిరుడికది మంచి తరుణం. విజయానికి దోహదం...'' అన్నాడు

ఆ మాటలు విన్న ధృతరాష్ట్రుడు విదురుడితో - ''ఆ దుర్మార్గుణ్ణి దుర్యోధనుని - అతగాడి పాపిష్ఠి మిత్రుల్ని నా ఎదటికి రమ్మను'' అన్నాడు. దుర్యోధనుడు వచ్చాడు - ధృతరాష్ట్రుడు క్రోధంతో వురిమాడు - 'కృష్ణుణ్ణే బంధించాలని ఎత్తువేశావ్? నీ కేమైనా మతిపోయిందా? చిన్నపిల్లలు చందమామని పట్టుకుందుకు చిట్టిచేతులు జాపినట్లుందిరా... నీ ఆగడం' - అని చీవాట్లు పెట్టాడు. కృష్ణుడు ఫక్కున నవ్వి, దుర్యోధనునితో - ''దుర్యోధనా! నిజంగా నీవు మూర్ఖుడివే. నీవు నేను ఒంటరివాణ్ణి అనుకున్నావ్ కదూ... అందుకని నన్ను బంధించగలననుకున్నావ్, ఔనా? అయితే నీ కళ్లు తెరిచి నావంక చూడు... పాండవులు, అంధకులు, వృష్ణులు, పన్నెండుగురు సూర్యులు, పదకొండుమంది రుద్రులు, ఎనమండుగురు వసువులు, ఇంకా మహర్షులు - అందర్నీ నా దేహంలో చూడవచ్చు''

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri



అంటూ పెద్దపెట్టున నవ్వాడు. అలా అట్ట హాసం చేస్తూనే కృష్ణుడు శరీరం పెంచసాగాడు. అతడి దేహంలో దేవతలంతా కదలాడు న్నారు. చూస్తూ చూస్తూండగా బ్రహ్మాం మైన ఆకారమైపోయింది. అప్పుడా వేలు లంతా అతడి చేతిబొటనవేలి కంటె చిన్న ఆకృతితో ఉన్నారు. ఫాలభాగాన సృష్టికర్త యిన బ్రహ్మదేవుడు, వక్షస్థలాన విరూపాక్షు డైన శివుడు - అఖిలాండకోటిబ్రహ్మాండ మంతా అతడి భుజాల్ని ఊతగాచేసుకు నిల్చింది. వదనాన వహ్ని, పన్నెండుమంది సూర్యులు, ఎనమండుగురు వసువులు, అశ్వినీదేవతలు, వాయువులు, స్వర్గాధిదేవతలు - అంతా ఆయన శరీరంలోనే ఉన్నారు. ఆయన ఎడమచేతిపై వీరవరులైన రాజులు, కుడిచేతిపై గాండీవిధారియైన అర్జునుడు, మూపున యుధిష్ఠిరుడు, భీముగ [illegible] ుల సహదేవులు,

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

పార్శ్వాన ఇంద్ర, యమ, వరుణ, కుబేరులు; ఊరువులపై వృష్ణి అంధకవంశ వీరులు, కాళ్లముందు... ఆయుధపాణులైన యోధాగ్రేసరులు, కళ్లు, ముక్కుపుటాలు, చెవుల్లోంచి అగ్నిజ్వాలలు - భుగ భుగ మంటలూను...

రాజులంతా కృష్ణుని ఆ విశ్వరూపాన్ని చూసి దిగ్భ్రాంతులయ్యారు. భయంతో కళ్లుమూసుకున్నారు. భీష్ముడూ, ద్రోణుడు, విదురుడు తక్కిన మహర్షులు మాత్రం రెప్పవాల్చకుండా తదేక ధ్యానంతో భక్తి సంభ్రమాలతో చూడసాగారు.

కృష్ణపరమాత్మ అపురూపమైన ఆ దృశ్యాన్ని చూసేందుకు వారికి దివ్యదృష్టిని ప్రసాదించాడు. అదే సమయంలో మరోవిచిత్రం జరిగింది. అదే - కృష్ణుడు తన విశ్వరూపాన్ని చూసేందుకు పుట్టంధుడైన ఆ ధృతరాష్ట్రుడికి ఆ క్షణాన కంటిచూపును అనుగ్రహించాడు.

కృష్ణునిపై స్వర్గలోకం నుంచి ఎడతెరిపిలేని పూలవాన కురిసింది. దేవదుందుభులు మ్రోగాయి.

ధృతరాష్ట్రుడు ఆ విశ్వరూప సందర్శనం చేసుకుని, ''హే జగద్రక్షకా, పరాత్పరా! నిన్ను చూసే భాగ్యం నాకు కల్గించావ్ - ధన్యుణ్ణి. నిన్ను చూసిన ఈ కళ్లతో నాకిక మరిదేనినీ చూడాలని ఆశలేదు. నాకీ అదృష్టం చాలు స్వామీ! దయచేసి నీవిచ్చిన నా కళ్లవెలుగును మరి తీసేసుకో తండ్రీ!'' అని వేడుకున్నాడు.

కృష్ణు డందుకంగీకరించాడు. ఆ తరుణాన భూమి కంపించింది. సాగరాలన్నీ ఏకమయ్యాయి. నీటి వెల్లువైంది. సమావేశమైన రాజులంతా ఆశ్చర్యచకితులై లేచి నిలబడ్డారు.

అప్పుడిక కృష్ణుడు తన విశ్వరూపాన్ని ఉపసంహరించి, నిజరూపాన్ని ధరించాడు. సాత్యకి విదురులతో చెట్టాపట్టాలేసుకుని సభాభవనం నుంచి నిష్క్రమించాడు.

నారదునితోబాటు మహర్షులంతా వెళ్లిపోయారు. కృష్ణుడు తన రథాన్నెక్కి రాజభవనం నుంచి బయల్దేరాడు.

దోవలో ఆగి, విదురుని ఇంట నున్న కుంతిని కల్సుకున్నాడు. సభలో జరిగిన కాండంతా కుంతికి వివరంగా చెప్పాడు. 'నే బయల్దేరుతున్నాను. నీ దగ్గర సెలవు తీసుకుందుకే వచ్చాను. పాండవులకు నీ వీయదల్చుకున్న సందేశ మేదైనా ఉందా...?' అనడిగాడు.

అప్పుడు కుంతి ''మీరు సుక్షత్రియులు, మహావీరులు, కుంతీపుత్రులు - అన్ని విషయం మరువకుమని, ద్రౌపదికి శుభాశీస్సులు'' అన్న తన మాటగా చెప్పమంది.



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

23. కర్ణుడికి - వాసుదేవుని ఉపదేశం

కృష్ణుడు కుంతివద్ద సెలవుతీసుకుని ఉపప్లావ్యానికి వెళ్ల బోతూ, మధ్యలో కర్ణుని రథంపై కూర్చోబెట్టుకుని కొద్ది దూరం రథం పోనిచ్చి - కర్ణుడితో, ''కర్ణా! నీవెంతో బుద్ధిమంతుడవు. వేదాలన్నీ నేర్చావు. నీ వొక అవివాహితయైన కన్యకు జన్మించావు. కన్యకు జన్మించినవాడు, ఆ కన్య తరువాత వివాహమాడిన యే పురుషునైనా తన తండ్రిగానే స్వీకరించవచ్చని వేదాలు ఘోషిస్తున్నాయి గదా!

మీ తల్లి కుంతి. నీవు పాండుపుత్రుడవు. వారికి నీవు పెద్దకుమారుడవు. యుధిష్ఠిరుడి కంటె ముందుపుట్టినవాడవు. నేనీ విషయం కనుక పాండవులకు తెలియజేసినట్లయితే వారంతా అమాంతం నీ కాళ్లమీదపడతారు. నీకీయవలసిన మర్యాదలన్నీ ఇస్తారు''- అని చెప్పాడు.

అంతా విని కర్ణుడు నవ్వి, కృష్ణుడితో - ''నేను న్యాయం ప్రకారం పాండుపుత్రుణ్ణే కావచ్చు. అయినా నా తండ్రి సూర్యుడు. నేను సూర్యనందనుణ్ణే - అని నాకు తెలుసు... అయినప్పటికీ మా తల్లి నా యోగక్షేమాలతో సంబంధం పెట్టుకోకుండా, నేను పుట్టగానే నన్ను వదిలిపెట్టేసింది. అందువల్ల అతిరథుడు రాధ నన్ను చేరదీసి పెంచిపెద్దచేశారు. నాకు వారే తల్లిదండ్రులు... వారే నాకట్టి ఆపేక్షను, ప్రేమను ఇచ్చారు. కాబట్టి వారితో బాంధవ్యాన్ని నేను వదులుకోలేను. నీవు నాకీ భూభాగమంతా ఇచ్చినా, బంగారు రాశులిచ్చినా, లౌకిక భోగాలన్నీ కట్టబెట్టినా నే పుచ్చుకోను. అక్కర్లేదు. నన్నింతవాణ్ణి చేసిన నా తల్లిదండ్రులకు నేనిప్పుడు ద్రోహం చెయ్యను...

CC-O. In Public Domain. Digitized by eGangotri

చెయ్యలేను కృష్ణా! అంతేకాదు - నేను దుర్యోధనుడికి మాట యిచ్చాను.

లోకం నన్ను సూతపుత్రుడని వెలివేసినా నేనీనాడు అంగదేశానికి అధిపతినై ఆనందంగా ఉన్నానంటే అందుకు దుర్యోధనుడే కారణం. నేను తల్చుకుంటే ఒక్కవ్రేటుతో అర్జునుని హతమార్చగలను. కానీ, నా చుట్టరికాన్ని ఎవ్వరికీ బహిరంగం చేసి చెప్పవద్దని నిన్ను ప్రార్థిస్తున్నాను. ఒకవేళ యుధిష్ఠిరుడికి నేను తనకి అన్ననని తెలిస్తే, అతడు ఆ రాజ్యాన్నంతా తెచ్చి నాకే అప్పగించేస్తాడు గానీ, యుద్ధంచేయడు. నేను పాండవుల్ని అనరానిమాట లన్నానని నాకు తెలుసు. అందుకు నేనెంతో విచారిస్తున్నాను. దుర్యోధను డాదేశించింది చేయడమే నా కర్తవ్యం - అంతే'' అన్నాడు.

కృష్ణుడు - ''కర్ణా! నీవు నా సలహా పాటించికపోతే లోకానికే ముప్పునుమా...'' అన్నాడు. కానీ, కర్ణుడు - ''చూద్దాం... యుద్ధమయ్యాక ఉంటే భూమ్మీద. లేకపోతే స్వర్గంలో కల్సుకుందాం'' అంటూ కర్ణుడు కృష్ణుని గాఢంగా కౌగలించుకుని, రథం దిగి, సెలవుతీసుకున్నాడు.

వెళ్లిన పని సానుకూలం కాకుండానే కృష్ణుడు ఉపప్లావ్యానికి తిరిగివచ్చేశాడు.

ఆ మధ్యలో - విదురుడు కుంతితో, 'నాకు నిద్రపట్టడం లేదు. ధృతరాష్ట్రుడికి పుత్రవ్యామోహం - దుర్యోధను డాయన మాట వినడు. పాండవులు యుద్ధసన్నాహాలు జరుపుతున్నారు...' అని మొరపెట్టుకున్నాడు. ''అయినవారంతా అంతరించాక ఐశ్వర్యం ఏం చేసుకోను'' అంటూ కుంతి దీర్ఘంగా నిట్టూర్చింది.



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

24. కుంతి - కర్ణుడు

కర్ణుడు నిత్యమూ గంగాతీరాన అనుష్ఠానం ఆచరించి సూర్యుడికి అర్ఘ్యమిచ్చుకుంటాడు. అది ఆతడి నిత్యవిధి. కుంతి తిన్నగా గంగాతీరానికి వెళ్లింది. గంగవొడ్డున జపం చేసుకుంటున్న దయా - సత్యస్వరూపుడైన తన కుమారుని చూసింది. నెమ్మదిగా వెళ్లి, జపం అయ్యేవరకు ఎదురుచూస్తూ అతడి వెనకే నిలబడింది.

అతడు సర్వమూ మరచి ధ్యానంలో నిమగ్నుడై, సూర్య కిరణాలు వచ్చి తన వెన్నును స్పృశించేవరకు అలా ధ్యానంలోనే ఉంటాడు. అది అతడి నియమం. నాటి అనుష్ఠానం ముగిసింది. వెనుదిరిగేనరికి కుంతి నిలబడి ఉంది. ఆమె తన చీరె చెరగును అతడిపై ఎండ పడకుండా కాపుదలగా ఎత్తిపట్టుకునుంది.

శౌర్యాభిమానాలు గల కర్ణుడు, ఆశ్చర్యపడి, చిరున వ్వుతో - ''నేను కర్ణుణ్ణి. రాధ అతిరథుల పుత్రుణ్ణి - ప్రణా మాలు. ఏం కావాలి'' అనడిగాడు.

అందుకు కుంతి, ''నీ సాయం కావాలి నాయనా! నీవు రాధేయుడవు కావు... కౌంతేయుడవు, ఈ కుంతీ పుత్రుడవు. మీ తండ్రి అతిరథుడు కాడు, నీవు సూతనందనుడవు కావు - సూర్యనందనుడవు... ఔను. అప్పటికి నే నవివాహితను - కన్యగా ఉండగానే నీవు జన్మించావు. నీవే నా మొదటి సంతానం. నీవు కుంతిభోజుని భవనంలో జన్మించావు. ఓ కర్ణా! నీవు మహాయోధుడవు, నీవు సూర్యవరప్రసాదివి. నీ జన్మ అపూర్వ మైంది నాయనా! నీవు పుట్టుకతోనే సహజ కవచ - కుండలాలతో పుట్టావు. ఆ విషయం నీకు తెలీదనుకో. నీ విక్కడ దుర్యోధను డికి సహాయ సంపదలుగా ఉంటున్నాగూడ నీవు ఫలానా అని నీ సోదరు లెవ్వరికీ తెలీదు. తెలిసేందుకు కూడ అవకాశం కలగలేదు.

తనను కన్నవారిని సంతోషపరచమనే గదా ధర్మం చెబుతూంది. దుర్యోధనుడు యుధిష్ఠిరుడి రాజ్యాన్ని అన్యా

CC-O. In Public Domain. Digitized by eGangotri

యంగా ఆక్రమించుకున్నాడు. ఆ రాజ్యాన్ని అతడి చేతుల్లోంచి వదిలించి హాయిగా అనుభవించు, ఆనందించు. కర్ణుడు - అర్జునుడు సోదరులే నన్న సత్యం నేటికిక లోకం తెలుసుకుంటుందిలే. నీ సోదరులంతా నీ కనుగుణంగానే మసులుకుంటారు.

కర్ణార్జునులు గూడ ఆ కృష్ణబలరాములల్లే కలిసి మెలసి సఖ్యతగా ఉంటే ఇక లోకంలో పొందలేని దేముంది? నీవు నా పెద్దకుమారుడివి. సూతపుత్రుణ్ణనకు నాయనా! నీవు జగద్విఖ్యాతుడవైన కుంతీపుత్రుడవు'' అన్నది.

అప్పుడు సూర్యబింబం నుంచి - ''కుంతి చెప్పిందంతా నిజమే. మీ తల్లి సలహాను పాటించు. దానివల్ల నీకెంతో మేలు జరుగుతుంది'' అంటూ పితృవాత్సల్యంతో ఎంతో మన్ననగా అనడం వినిపించింది.

కానీ కుంతి మాటలకు, తండ్రి వాక్కుకి కూడ కర్ణుడు చలించలేదు. తన నిశ్చయాన్ని మార్చుకోలేదు.

కర్ణుడు కుంతితో - 'పాండు మహిషీ! నేను నీ మాటను మన్నించను. నేను పసికందునైనపుడు నిర్దయతో కూడిన నీ ప్రవర్తనని, అదే - కన్న బిడ్డను కనికరం లేకుండా నీట వదిలి వెళ్లావే... అది ఏమాత్రం క్షమించరానట్టిది సుమా. నేను క్షత్రియుడిగా జన్మించినప్పటికీ, నేను నా క్షాత్రాన్ని కోల్పోవాల్సి వచ్చింది నీవల్లనే గదా! క్షత్రియుడికుండే హక్కులు అర్హతలు లేనివాణ్ణి అయ్యానే... ఒక శత్రువుగూడ ఇంత దారుణంగా ఉండదే! నన్ను ఆపేక్షగా చూడవలసిన సమయంలో నీకు రవంత లేకపోయిందా... నన్ను కులవిహీనుణ్ణి, సంస్కారరహితుడిగా చేశావ్. ఇంతకాలమైన తరువాత ఇప్పటికి వచ్చి ఎక్కడ లేని ప్రేమను ఒలకబోస్తున్నావ్. ఔన్లే - ఇప్పుడు నాతో అవసరముంది కాబట్టి....,

కృష్ణార్జునులు ఒకటై వస్తున్నారంటే ఎవరుమాత్రం భయపడరు? నే నొకవేళ పాండవుల్ని రక్షించేందుకై ఇవాళ వచ్చి వారితో చేరినా... లోకమేమనుకుంటుంది? నేను వారికి ఝడిసి వారితో చేరాననుకోదూ?

ధృతరాష్ట్రుని కుమారులందరికి నేను కావాలి. వారంతా నా కోర్కెలు మన్నించారు. నన్ను గౌరవించారు. నేను సుఖంగా, ఆనందంగా ఉన్నానంటే వారివల్లనే. వారిప్పుడు యుద్ధాన్ని ప్రకటించారు. వారికి సాయం కావాలి. ఇంద్రుడంటే వసువులకి ఎంత గౌరవమో వారికి నామీద అంత గౌరవం. తమ శత్రువుల్ని ఎదుర్కొనేందుకు వారు నన్ను సాయం కోరారు. వారు నన్నంత గౌరవంగా ఆపేక్షగా చూస్తున్నప్పుడు వారి కోరికను ఎలా కాదనను? నా ప్రాణాల మీద ఆశ వదులుకొనైనా నేను వారికి సాయపడతాను. నా గొంతులో ఊపిరి ఉన్నంతవరకు నేను వారేది కోరినా చేస్తాను. నేను ఉన్న[illegible]న్నాను. నేను దుర్యోధనుని పక్షాన ఉన్నాను. నీ కుమారులతో అతడి తరపున నా శక్తినంతా ఉపయోగించి పోరాడతాను. ఏది యేమైనా నిన్ను నేను నిరాశ పెట్టాలనుకోడం లేదు. నీ అభిప్రాయాన్ని మన్నిస్తాను. నీ కుమారుల్లో యుధిష్ఠిరుడు, భీముడు, నకుల సహదేవుల జోలికి నే పోను. ఒక్క అర్జునుడితో తప్ప నే మిగతావారితో - తేలిగ్గా రాలిపోయేవారితో యుద్ధం చెయ్యను. యుధిష్ఠిరుడి దండులో నాకు సమ ఉజ్జీ అయినవాడు అర్జును డొక్కడే. నేను అర్జునునైనా చంపాలి లేదా అర్జునుడు నన్ను చంపాలి. అదే ఘనమైన ముగింపు. అదే నాకు పరువు. అప్పటికీ ఏవిధంగా చూసినా నీ అయిదుగురు కుమారులు నీ కుంటారులే' - అన్నాడు.

కుంతి కర్ణుడన్న ఆ మాటలు విన్నది. భయంతో గజగజలాడిపోయింది. ఆమె తన పుత్రుని కౌగలించుకుంది. ''విధివిలాస మెట్లుందో! నీవన్న మాట నిజం కావాలి. కౌరవ సంహారం జరిగి తీరుతుంది. కానీ నీ విచ్చిన మాట మరువరాదు సుమా... నలుగురు పాండవుల్ని నీకు వలసినప్పుడు అస్త్ర శస్త్ర పరికరాలుగా వాడుకో'' - అంటూ కర్ణుని, 'నీవు సకలసౌభాగ్యాలతో వర్ధిల్ల' మని దీవించి, వెళ్లిపోయింది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

25. యుద్ధ సన్నాహాలు

కృష్ణపరమాత్మ ఉపప్లావ్యాన్ని చేరుకున్నాడు. హస్తినాపురంలో జరిగిన సంఘటనలన్నీ పాండవులకు వివరించాడు: 'మంచేదో, చెడేదో చెప్పాను. తమరేం చెయ్యాలో, ఏం చేస్తే తమకి క్షేమం కల్గుతుందో పదేపదే బోధించాను. కానీ ఏమీ ప్రయోజనం లేకపోయింది:... అంతా బూదిలోపోసిన పన్నీరే అయింది. ఇప్పుడిక యుద్ధం తప్ప వేరే మార్గమేమీ లేదు.

ఆ మూర్ఖుడు దుర్యోధనుడు ఎవరు చెప్పిన సలహాను చెవిని పెట్టందే! కాబట్టి మనమూ కాలాన్ని వృథాపుచ్చకుండా యుద్ధానికి కావాల్సిన సన్నాహాలు మొదలుపెట్టాలి' - అన్నాడు.

పాండవులు కృష్ణునితో సంప్రదించి ధృష్టద్యుమ్నుణ్ణి తమ సైన్యాధిపతిగా ఎన్నుకున్నారు. సైన్యాన్ని కురుక్షేత్రం వైపు తరలించారు.

ద్రౌపది మిగతా స్త్రీజనమంతా ఉపప్లావ్యంలోనే ఉన్నారు. పాండవులు కురుక్షేత్రపు సరిహద్దుల్లోనే శిబిరాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఆ ప్రదేశమైతే విశాలంగా, వీలుగా, నెమ్మదిగా, పసుగ్రాసానికి, వంటచెఱుకుకి సదుపాయంగా ఉన్నందువల్ల అక్కడ విడిదిపెట్టారు. ఒకరాత్రి విశ్రాంతి తీసుకుని సైన్యం ముందుకి కదిలింది.

ఆ విధంగా బయల్దేరి - కురుక్షేత్రాన ప్రవహించే హిరణ్వతి అనే పవిత్ర తీరాన్ని చేరుకున్నారు. అక్కడో కందకం త్రవ్వించవలసిందిగా కృష్ణుడు ఆదేశించాడు. ఎన్నో డేరాలు బిగించారు. వందలకొలది శిల్పులు, వైద్యులు, శస్త్రవైద్యులు అక్కడికి వచ్చారు. ప్రతి గుడారానికి ఆనుకుని కొండలాగా ఒక ఆయుధశాల - అందులో ధనుర్బాణాలు, రొమ్ము కవచాలు, గండ్రగొడ్డళ్ళు, బల్లాలు, ఈటెలు, కత్తులు - కటారులు, అమ్ములపొదులు, అమ్ములు కోలలు - ఇంకా ఇతరమైన ఆయుధ సామగ్రులన్నీ కట్టిపెట్టుంచారు.

అటు కౌరవపక్షాన దుర్యోధనుడు భీష్ముణ్ణి సమీపించి, చేతులు జోడించి ఎదుట నిలచి, ''సరైన నాయకుడు లేకపోతే, యుద్ధంలో ఎంతటి సైనికబలమున్నప్పటికి అది కుంటువడుతుంది. కాబట్టి నీవు పూనుకోకపోతే మేము నిస్సహాయులమే'' అని ప్రాధేయపడుతూ అడిగాడు.

అప్పుడు భీష్ముడు ''నాయనా! నీవు ఏది కోరినా నే చేసేందుకు సిద్ధమే. అయితే నాకు మీరంటే యెంత ఇష్టమో, పాండవులన్నా అంత ఇష్టమే. కానీ, నేను నీ కిచ్చిన మాట ప్రకారం నీ సైన్యానికి నాయకత్వం వహిస్తాను. నా విధిని నిర్వహిస్తాను. ప్రతిదినమూ నేనో పదివేలమంది యోధుల్ని కూలుస్తాను. కానీ, పాండవుల జోలికి మాత్రం పోను. మరొక్క విషయం: యుద్ధంలో కర్ణుడు తలపడేట్లయితే నేను తప్పుకుంటాను. ఎందుకంటే, ఈ పక్షాన మే మిరువురమూ కలిసి వారిని ఎదిరించటం అంత సబబు కాదు'' - అన్నాడు.

అప్పుడిక దుర్యోధనుడు ఎటూతోచని సందిగ్ధస్థితిలో పడిపోయాడు. తక్షణమే కర్ణుడు మధ్యన కల్పించుకుని - 'అయితే భీష్ముడు సజీవంగా ఉన్నంతవరకూ నేను యుద్ధభూమికి దూరంగానే ఉంటాను, భీష్ముడు నేల కొరిగాకనే నేను యుద్ధరంగంలో ప్రవేశిస్తాను'' అని - చెప్పాడు.

అంతట దుర్యోధనుడు భీష్ముని కౌరవ సేనాధ్యక్షునిగా నియమించాడు. రణభేరీలు మ్రోగించి, శంఖాలు పూరించి యుద్ధాన్ని ప్రకటించారు. పెద్ద వెల్లువలాగా కౌరవ సైన్యమంతా భీష్ముని నేతృత్వంలో కురుక్షేత్రంవైపు కదిలివెళ్ళింది. కౌరవులు భీష్ముని సేనాధ్యక్షునిగా నియోగించినట్లు పాండవులకి తెలిసింది.

యుధిష్ఠిరుడు తన ఏడుగురు సేనాధిపతుల్ని సిద్ధంగా ఉండమని హెచ్చరికలు చేశాడు. అర్జునుడు ప్రధానయోధుడై వచ్చాడు. కృష్ణుడు అర్జునుడి రథ పగ్గాలు పుచ్చుకున్నాడు. సైనికులు జయజయధ్వానాలు చేశారు. రణదుందుభులు ఘోషించాయి. శంఖారావాలతో మార్మోగిపోయింది.

కృష్ణుని అగ్రజుడు బలరాము డొచ్చాడు. యుధిష్ఠిరుడుతో ఇంకా ఎంతోమంది వృష్ణివంశపు వారు ఉన్నారు. యుధిష్ఠి



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

రుడు తన సోదరులతో కలిసి బలరాముడికి ఘనంగా స్వాగతం చేశాడు. అందరూ అతడికి తమ గౌరవాభివందనాలు తెల్పుతూ సాష్టాంగపడ్డారు.

అప్పుడు బలరాముడు - 'ఒక ఘోరయుద్ధం జరగబోతూందని, అందులో రాజులందర్నీ నిర్దాక్షిణ్యంగా సంహరిస్తారని విన్నాను. మీరంతా యుద్ధం నుంచి క్షేమంగా తిరిగి రావాలని కోరుతూ, ఎదురుచూస్తుంటాను. యుద్ధం జరిపి తీరాల్సిందే అనే నిర్ధారణకు రావడమైందిగదా! పక్షపాతం చూపించరాదని ఇరువుర్నీ సమదృష్టితో చూడమని కృష్ణుడికి గూడ నేను పదేపదే చెప్పాను. మీరంతా ఒకే కుటుంబం; రక్తసంబంధంతో మమ్మల్ని బిగించేశారు. ప్రత్యేకమైన ప్రేమాభిమానాల్ని చూపించవద్దని... ఎంతగానో సలహా చెప్పిచూశాను. కానీ, మీయందున్న ప్రీతితో నా మాటలు లక్ష్యపెట్టందే! కాబట్టి తప్పకుండా విజయం మీదే... అర్జునుడి రథం పగ్గాలు కృష్ణుడి చేతిలో ఉన్నాయిగదా... మరింకేమిటి? కృష్ణుణ్ణి మీరి ఎవరైనా గెల్వగలరా? కల్లోమాట. భీముడంటే మాత్రం నా కిష్టం. దుర్యోధనుడన్నా అంత యిష్టమే. అందువల్ల నేనిక్కడ ఉండను. తీర్థయాత్రలకు వెళ్లాలనుకున్నాను. సరస్వతీ నదీ తీరానున్న పవిత్ర క్షేత్రాలన్నీ సందర్శించాలనుకున్నాను. ఇక్కడుండి... ఈ విభేదాలు ఈ హోరాహోరీ పోరాటాలు, కౌరవుల మరణకాండ చూసి భరించలేను. అందుకే', అంటూ బలరాముడు - కృష్ణుడు... మిగతావారందరి దగ్గర వీడ్కోలు తీసుకుని పుణ్యస్థలాల్ని సందర్శించేందుకై యాత్రలకు బయల్దేరాడు.

ఆ తరువాత కుండిన పురాధీశుడైన రుక్మి పాండవుల దగ్గరకు వచ్చాడు. అతడు కృష్ణుని సతి అయిన రుక్మిణి అగ్రజుడు. వచ్చేటప్పుడు తనతో ఒక అక్షౌహిణి సైనికబలాన్ని వెంటతెచ్చాడు. యుధిష్ఠిరుడు అతణ్ణి హృదయపూర్వకంగా ఆహ్వానించాడు.

అప్పుడు రుక్మి - 'అర్జునా! యుద్ధం ఆరంభం కానున్న ఈ తరుణంలో నీలో అధైర్యం కనబడుతూంది. కావాలంటే నేను నీకు సాయపడతాను. ఈ లోకంలో నన్ను మించి, నాతో సరిసమానులైన బలాఢ్యు లెవరున్నారు? ఈ యుద్ధంలో మీ శత్రువు లందరినీ ద్రోణ, కృప, భీష్మాదులు మొదలు అందర్నీ చండాడగల సమర్థుణ్ణి' - అంటూ అందరి వంక తేరిపార జూసి అక్కర్లేని ఒక చిరునవ్వు నవ్వి, లేనిపోని ఆత్మవిశ్వాసాన్ని ప్రదర్శించాడు. అది చూసి అర్జునుడు - 'ఏయ్ రుక్మీ! ముందు

Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నేనడిగిందానికి సరిగ్గా సమాధానం చెప్పాలి. నా చేతిలో గాండీవం చూశావ్ గదా? నేను అధైర్యపడటమా... నేను మాత్రం ప్రత్యేకంగా భయపడుతున్నట్లుందా, ఎలా అనుకున్నావ్? నీ సాయం మే మెన్నడూ కోరలేదు. మాకూ అక్కర్లేదు. ఉంటే ఉండు - పోతే పో...' అని మొహం వాచేటట్లు వాతపెట్టాడు.

దాంతో రుక్మికి ఎక్కడలేని రోషం వచ్చింది. బాగా తలవంపులై అక్కణ్ణుంచి ససైన్యంగా దుర్యోధనుడి శిబిరానికి వెళ్లాడు. దుర్యోధనుడితో - 'ఆ పాండవులకి నా సాయం అక్కర్లేదట. కావాలంటే, నా సేనని నీవు వినియోగించుకో...' మన్నాడు. కానీ, దుర్యోధనుడు కూడ రుక్మి సాయాన్ని నిరాకరించాడు. ఈ విధంగా ఆ ఇరువురు - బలరాముడు, రుక్మి కురుక్షేత్ర యుద్ధంలో పాల్గొనలేదు.

26. రాయబారిగా ఉలూకుడు

హిరణ్వతీనది ఇరువైపులవారికి సరిహద్దుగా నిలిచింది. దుర్యోధనుడు తన సహచరులతో సంప్రదించి, శకుని కుమారుడైన ఉలూకుని రప్పించి అతడితో - ''తక్షణమే పాండవ శిబిరానికి వెళ్లు... వెళ్లి, అందరిముందు యుధిష్ఠిరుడితో అను - మీ బడాయిలు, డాబుసరి మాటలు మా కందరికీ తెలుసు. పధ్నాలుగేళ్ల క్రిందట కౌరవసభలో మీరు చేసిన శపథం గుర్తుచేసుకోండి. ఇప్పుడు మీ శపథాన్ని నెరవేర్చవలసిన తరుణం వచ్చేసింది.

మీ అందరికి నీకు, నీ సోదరులకు, కృష్ణుడికి విడి విడిగా సందేశాలు పంపుతున్నాను. వాటికి సమాధానా లివ్వాలని అడుగు'' - అని చెప్పాడు.

ఉలూకుడు పాండవుల శిబిరాలకి వెళ్లాడు. దుర్యోధనుడు చెప్పమన్న మాటలు అక్కడవారితో చెప్పాడు. పాండవులంతా కోపంతో భగ్గుమన్నారు. వారికి కల్గిన కోపావేశంలో - దుర్యోధనుడి తలపొగరు సందేశాలకి సమాధాన మేం చెప్పేం పాలో తోచలేదు. అటువంటి సందేశాన్ని మోసుకొచ్చినవాణ్ణి చంపిపారెయ్యాలనుకున్నారు. కాని అది తప్పు.

అప్పుడిక అందుకో సందేశానికి సమాధానంగా మరో సందేశాన్ని పంపించాడు. ఏమనంటే -

''శూరు లెన్నడూ తమ శపథాల్ని మాటలతో కాదు... చేతల్లో చూపిస్తారు'' - అని.

వారు సమాధానంగా ఇచ్చిన సందేశాన్నందుకుని ఉలూకుడు దుర్యోధనుడి దగ్గరకు వచ్చాడు. అప్పటికి దుర్యోధనుడు, రణభూమిలో సైన్యాన్ని సమావేశపరచి కురుక్షేత్రంలో జరగబోయే చారిత్రాత్మక యుద్ధానికి సిద్ధమవుతున్నాడు.

ఎదురువైపు దుష్టద్యుమ్నుడు సేనాధిపత్యంలో యుధిష్ఠిరుడు తన సైన్యంతో ముందుకి కదిలివస్తున్నాడు.

ఇరువైపులవారికి ఆ రాత్రంతా పూర్తిగా దిగులు ఆందోళనే.

భీష్ముడు కౌరవసైన్యానికి ఆధిపత్యం వహించాడు. దుర్యోధనుడితో తన అభిప్రాయాన్ని ఆయన మొట్టమొదటే వెల్లడించాడు. సహజమైన ఆయన శౌర్యము, శక్తి, ప్రసన్నత, ఆత్మవిశ్వాసం దుర్యోధనుని ఎంతగానో ఆకట్టుకున్నాయి.

మాటల సందర్భంలో కర్ణుడి ప్రసక్తివచ్చింది. అప్పుడు భీష్ముడు - ''కర్ణుడు నీకు మార్గదర్శి, మిత్రుడు, సలహాదారుడాయె. అతగాడు యుద్ధంలో రథుడు కాజాలడు - అతిరథుడు కాలేడు. అతడికి పరశురాముడి శాపముంది. యుద్ధంగూడ కర్ణార్జునుల మధ్యనే జరుగుతుంది. అర్జునుడి చేతిలోనే కర్ణుడికి మరణముంది. డాంబికంగా ఎన్నో చెబుతూంటాడు. మళ్లీ అట్టే చూస్తూండగానే వెనక్కి తగ్గుతుంటాడు. నిరాశ, నిస్తబ్ధత ఆవరించుకుంటుంది'' అన్నాడు. భీష్ముడితోబాటు ద్రోణుడు వకాల్తా పుచ్చుకుని కర్ణుణ్ణి మరింత న్యూనపరచాడు. వారి పరుషవాక్కులతో క్రుద్ధుడై కర్ణుడు - భీష్ముని వంక తిరిగి ధైర్యంచేసి తీవ్రంగా ఎదిరించాడు. ''ఓ తాతా! నీవు నన్నెప్పుడూ అవమానించాలనే చూస్తున్నావ్. మాటలతో పోట్లు పొడుస్తున్నావ్. నీకు నేనంటే అంతులేని ద్వేషం... ఎందుకనో? దుర్యోధనుని చూసి ఊరుకుంటున్నాను, ఓర్చుకుంటున్నాను. జరుగనున్న యుద్ధంలో నేనెందుకు పనికిరానని కదా మీ ఉద్దేశం..., దానికి కారణమేమిటో నే చెప్పనా... మీకు కౌరవుల్ని గురించి కించిత్తయినా ఆసక్తిలేకపోవడమే -



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అంటాను. మీ గురించి నాకున్న నిశ్చితాభిప్రాయాన్ని గూడ వినండి:

ఈ విషయం మీకు సంబంధించింది - నాకు కాదు. నాకు దుర్యోధనుడికి మధ్య మీరు జొరబడాలని చూస్తున్నారు. నన్ను ద్వేషిస్తున్నారు. కౌరవుల్ని చాటుచేసుకుని గూడ నష్టపోయేదెవరో ఆలోచించారా? దుర్యోధనుడికి నామీద ద్వేషం కలిగించాలని ప్రయత్నిస్తున్నారు, కాదూ...?'' అంటూ దుర్యోధనుని వైపు చూసి, -

'ఓ రాజా! వయస్సునుబట్టి, వారి అనుభవాన్నిబట్టి పెద్దలను గౌరవించడం విధాయకమే. అది నిజంగా క్షేమమూ, లాభమే. అయితే ఆపట్టున ఒక్కవిషయం మాత్రం గమనించాల్సి ఉందిసుమా... అదే - చాదస్తం వొంటబట్టిన ముసలివాళ్లు ఎందుకు పనికిరారని - శాస్త్రాలు మనకి చెబుతున్నాయి. అయినా నీవు భీష్మణ్ణి సేనాధ్యక్షపదవిలో కూర్చోబెట్టావ్ గదా! ఆయన ఇతరుల నిమిత్తమై గొప్ప సాహసకృత్యాలు చేసి కీర్తి సంపాదించవచ్చు. నేను మాత్రం ఆ భీష్ముడు జీవించి ఉన్నంతవరకూ యుద్ధం చెయ్యను... ఆయన కూలిపోవాలి - నేను రావాలి... అంతే' అంటూ తన నిర్ణయాన్ని నిర్భయంగా చాటిచెప్పాడు.

అంతట భీష్ముడు కోపాన్ని తమాయించుకుని, - ''ఓ కర్ణా! ఇప్పుడీ ప్రళయంలో ఉండబట్టి నిన్ను ప్రాణాలతో వదిలిపెడుతున్నాగానీ, లేకపోతేనా... నేను హతమార్చే మొట్టమొదటి వ్యక్తివి నీవే అయ్యుండేవాడివి... జాగ్రత్త'' అని హుంకరించాడు.

దుర్యోధనుడు ఎటూకాని సంకటంలో పడ్డాడు. భీష్మణ్ణి శాంతింపజేసేందుకు ప్రయత్నించాడు.

''ఓ తాతా! నాకు మీ ఇద్దరి సాయం కావాలి. మీ రిరువురు మహాయోధులని నాకు బాగా తెలుసు. సందేహమే లేదు. రేపు తెల్లవారగానే ఎలాగూ బ్రహ్మాండంగా యుద్ధం జరగబోతోంది. ఇంతలో ఈ చిట్టిపొట్టి జగడాలెందుకు చెప్పండి... వద్దు - చాలించండి'' అని సర్దిచెప్పి సమాధానపరిచాడు.

తరువాత పాండవుల బలాబలా లెట్టివో చెప్పమని దుర్యోధనుడు భీష్ము నడిగాడు.

అప్పుడిక భీష్ముడు పాండవుల్లో ఒక్కొక్క వీరుడి సాహస పరాక్రమాల్ని - బలాబలాల్ని వర్ణించి చెప్పాడు.

27. భీష్ముని ఏకైక శత్రువు

భీష్ముడు మహాబలవంతులైన వీరయోధుల్ని గురించి చెబుతూ...,

''పాంచాల రాజకుమారుడైన 'శిఖండి' అగ్రేసరుడైన శౌర్యఖని - పాండవుల వైపునున్నాడు. అతడు యుద్ధంలో అద్భుతమైన ఘనకార్యాలెన్నో చేయగలవాడు... అతడు నా కెదురునిల్చి నన్ను దెబ్బకొట్టజూచినా... నే నతణ్ణి వధించను''

అని వివరించాడు.

అనేసరికి దుర్యోధను డది విని నిర్ఘాంతపోయాడు - ''ఎందుకని? పాంచాలరాజుల్ని చంపదలచిన వాడివి, పాంచాల రాకుమారు నెందుకు చంపవ్?'' అనడిగాడు.

అందుకు భీష్ముడు - ''అదో పెద్దగాథ. అయితే నే చెప్పేదంతా విను: నీకే అర్థమవుతుంది'' - అంటూ, భీష్ముడు చెప్పడం మొదలెట్టాడు. ''చిత్రాంగద, విచిత్రవీర్యు లనే సోదరు లుండేవారు. చిత్రాంగదుడు మరణించిన తరువాత విచిత్రవీర్యుడు రాజయ్యాడు. విచిత్రవీర్యుడు గుణవంతుడు. అన్ని విషయాలకి నామీదే ఆధారపడి ఉండేవాడు. తగిన సంబంధం చూసి వివాహం చెయ్యాలనుకుంటూండగా, అదేసమయంలో కాశీరాజు కుమార్తెలైన అంబ, అంబిక, అంబాలికల స్వయంవర మహోత్సవం జరుగనున్నట్లు తెలిసింది.

ఆ కాలంలో అదోసంప్రదాయం ఉండేది. ఆ ముగ్గురు కుమార్తెల్ని బలవంతాన నా రథం మీదెక్కించుకుని - బయల్దేరుతూ, అక్కడికి వచ్చిన రాజులందరితో 'నేను భీష్మణ్ణి, శంతనుని పుత్రుణ్ణి. మీ భూపాలు రందరిముందే వీరి ముగ్గుర్ని బలవంతాన తీసుకువెడుతున్నాను - చేతనైతే మీ శక్తిని ప్రదర్శించి వారిని విడిపించేందుకు యత్నించండి' అంటూ యుద్ధానికి కవ్వించాను.

దాంతో అప్పుడో పెద్దయుద్ధం వచ్చిపడింది. అంతా అన్ని వైపులనుంచి సైనికబలం తీసుకుని, రథాలపై వచ్చి నాపై దండెత్తి నన్ను చుట్టుముట్టేశారు. నేను మహాశక్తిమంతుణ్ణయి ఉన్నందువల్ల, బాణవర్షం కురిపించి వారి ఉధృతాన్ని అరికట్టాను... అవలీలగా అందరిని ఓడించేశాను. వారు నా శౌర్యం ముందు నిలవలేకపోయారు. అంతా యుద్ధాన్ని విరమించుకుని, వెనుదిరిగి చక్కాపోయారు.

దారిలో నన్ను సాళ్వుడు వచ్చి మరోసారి ఎదుర్కొన్నాడు. అతడికీ బుద్ధిచెప్పి నేను తిన్నగా హస్తినాపురాన్ని చేరుకున్నాను. విచిత్రవీర్యుడి వివాహ సన్నాహాలన్నీ అయ్యాయి. వివాహ ముహూర్తం నిశ్చయమైపోయింది. అంతలో

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అంబ నాతో - 'ఓ మహావీరుడా! నీవు గొప్పపట్టుదల, శౌర్యం, సౌశీల్యం గలవాడవు. నేను సాళ్వుని వరించాను. అతణ్ణే వివాహ మాడదలచాను. అందువల్ల నన్ను అతడి దగ్గరకు పంపించి పుణ్యంగట్టుకో' - మని బ్రతిమాలింది.

ఆ సంగతి తెలియగానే సకలమర్యాదలతో ఆమెను సాళ్వుని చెంతకు పంపేందుకు తగిన ఏర్పాట్లన్నీ తక్షణమే చేయించాను. కానీ, సాళ్వుడు ఆమెను స్వీకరించలేదు. కారణం... తనని ఓడించి, ఆమెను మరొకరు తీసుకువెళ్ళారని - నిరాకరించాడు, వెళ్ళిపొమ్మన్నాడట. అప్పుడామె అతడిని - ''భీష్ముడు తాను వివాహమాడదలచి మమ్మల్ని తీసుకుపోలేదు. తన సోదరుడి కిచ్చి చెయ్యాలనే మమ్మల్ని తీసుకువెళ్ళాడు. ఆయన చాలా యోగ్యుడు. ఎట్టి దుశ్చింత లేనివాడు. నేను నా విషయం చెప్పగానే సగౌరవంగా నన్ను నీవద్దకు పంపించాడు. అటువంటప్పుడు నన్ను స్వీకరించేందుకు నీ కేమిటి అభ్యం తరం'' అనడిగింది.

కానీ, సాళ్వుడు తన మొండిపట్టు విడువలేదు - ఆమెను పంపించేశాడు.

అప్పుడు అంబ మిక్కిలి దుఃఖించింది. ''ఎందుకు - ఎందుకని - ఏమిటీ విధివైపరీత్యం. ఏ తప్పు చెయ్యకుండానే నా కింతటి శిక్ష? నన్ను నిందించుకోనా... నన్ను పుట్టించిన ఆ బ్రహ్మదేవుని అనాలా...? శౌర్యమే శుల్కంగా చెల్లించగల వరుని ఎన్నుకునేందుకు ఇట్టి స్వయంవరం ఏర్పాటుచేసిన నా మూర్ఖపు తండ్రినే దూషించనా? ప్చ్...

నేను సాళ్వుని వరించిన విషయం నా తండ్రికి తెలీదు కనుక, నన్నూ పెళ్లికుమార్తెలా అలంకరించి స్వయంవర మండపానికి రప్పించడంవల్లనే యింత ముప్పు కల్గింది గదా? ఎవరిని దూషించను? ఏ మొహంతో తిరిగి వెళ్లను - ఎక్కడికని వెళ్లను...'' అని ఆలోచించింది.

అసలు దీనికి కారకుడు భీష్ముడు. భీష్ముడు బలవంతాన తీసుకురాబట్టే గదా సాళ్వుడు నిరాకరించాడు. పరపురుషుడి చేజిక్కిన స్త్రీని స్వీకరించనన్నాడు. అందువల్ల ఆ భీష్ముడితో పగసాధిస్తాను, ఊరుకోను. అతణ్ణి యుద్ధంచేసి గెల్వడం అసాధ్యం కనుక తపస్సుతో గెలుస్తాను - అని నిర్ణయం తీసుకుని తిన్నగా తపోవనానికి వెళ్లింది. అక్కడున్న ఋషులను, తపస్వులను కలుసుకుంది. వారితో తన కథంతా ఏకరువుపెట్టి చెప్పింది. భీష్ముడు బలాత్కారంగా తీసుకువెళ్లడం, సాళ్వుని దగ్గరకు సగౌరవంగా పంపడం, సాళ్వుడు నిరాకరించడం - వగైరా, వగైరా... అంతా విని ఆ ఋషులు - 'ఓ కుమారీ! మేము సాధువులం. తపోధ్యానాల్లో కాలం గడిపేవారం... రాజులు నీకు చేసిన ఈ అవమానాన్ని పోగొట్టడం మావంటి సాధువులచేత నేమవుతుంది?' అనడిగారు.

అందుకామె, 'నేను తపస్సు చేసి సాధిస్తాను. తపస్సుతో సాధించలేని దేముంది?' - అన్నది. అప్పుడు తపస్వులు పరస్పరం సంప్రదించుకుని ఎలాగైనా మాన్పించాలని ప్రయత్నిం చారు.

''అమ్మా! నీవు రాజకుమార్తెవు. తపస్వినిగా జీవించడం ఎంతో కష్టం... తపస్సు అంత తేలికైంది కాదు. తిరిగి నీ తండ్రి దగ్గరకు వెళ్లడం మంచిది. అంతటి రక్షణ నీకింకెక్కడా దొరకదు. అదే సరియైనచోటు. తప్పకుండా నీ మంచి కోరి చేసేవాడు నీ తండ్రే. స్త్రీకి తండ్రి లేదా భర్త రక్షణే రక్షణ. భర్తయితే పరిస్థితులన్నీ అనుకూలంగా ఉన్నప్పుడైతే కాపాడు తాడు.

పరిస్థితులు తారుమారై ప్రతికూలించినప్పుడు అండయై ఆదుకుంటాడు తండ్రి'' - అని నచ్చజెప్పారు. కానీ, అంబ మాత్రం పట్టిన పట్టు విడువలేదు. అదే సమయంలో అక్కడికి హోత్రవాహనుడనే మహర్షి ఒకరు వచ్చారు. ఆయన ఆమె కన్నీటి గాథనంతా మౌనంగా ఆలకించి, ఆమెతో - ''ఓ అమ్మాయి! నేను నీకు తాతగారిని (తల్లితండ్రి). నీకోదారి చెబుతాను అలాచెయ్. నీవు తిన్నగా వెళ్లి పరశురాముని కలుసుకో... ఆయనో గొప్పఋషి. ఆయన తప్పక నీకు కల్గిన దుఃఖాన్ని నివారించగలడు. నీకు న్యాయం చేకూరుస్తాడు. తల్చుకున్నాడంటే ఆ భీష్ముని సైతం చంపగలవాడు... నీకు జరిగిన అన్యాయానికి ప్రతీకారం చేసి పగ సాధించగలవాడు'' అని చెపుతూండగానే అకృతవ్రణుడనే పరశురాముని శిష్యుడు అక్కడికి రావడం, పరశురాముడు ఆశ్రమానికి రానున్నాడని వర్తమానం తేవడం జరిగింది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

పరశురాముడు వచ్చాడు. ఆయన హోత్రవాహనునికి మిత్రుడు. చాలాకాలం తరువాత మిత్రుని చూసేందుకు ఆశ్రమానికి వచ్చాడు. హోత్రవాహనుడు అంబని పరిచయం చేశాడు. అంబ మళ్లీ యథాప్రకారం తనకు జరిగిన అవమానం, తన వృత్తాంతమంతా దాచకుండా చెప్పింది. పరశురాము డంతా సావధానచిత్తుడై విన్నాడు. ఆమె స్థితికి చాలా జాలిపడ్డాడు. 'యువతీ! అయితే భీష్ముడికి కబురు పంపుతాను' అన్నాడు.

అందుకు అంబ, - ''మహానుభావా! అన్యపురుషుని ప్రేమించిన స్త్రీని తన తమ్ముని కిచ్చి వివాహం చేసేందుకు ఆయన సమ్మతించనని, తన అభిప్రాయం అప్పుడే చెప్పేశాడు. అందుకనే, నే తిరిగి సాళ్వుని దగ్గరకు వెళ్లడం - అతడు నన్ను నిరాకరించడం జరిగింది. ఇన్నిటికీ కారకుడు ఆ భీష్ముడే... అతడిపైనే నాకు పగ'' అన్నది.

అయితే 'భీష్ముని హతమార్చమంటావా? సాళ్వుని సమాధాన పర్చమంటావా? నీకేది అభీష్ట' మని పరశురాముడు ప్రశ్నించాడు.

భీష్ముని వధించడమే తన ఇష్టమన్నది. తరువాత పరశురాముడు అంబను వెంటతీసుకుని హస్తినాపురం చేరి సరస్వతీ నదీతీరాన నివసించి, తానక్కడికి వచ్చియున్నట్లు నాకు కబురు పంపాడు. కబురందిన తోడనే నేను నదీతీరానికి వెళ్లి మహర్షిని

Sri Vidyabharati ... Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కల్సుకుని, నేను పాటించాల్సిన మర్యాదలు పాటించి విధిపూర్వకంగా సత్కరించాను.

అప్పుడు పరశురాము డడిగాడు గదా! 'ఓ భీష్మా! నీ వివాహం కోసం కానప్పుడు నీ వెందుకా 'కన్నెపడుచులను తీసుకువచ్చావ్? - తెచ్చినవాడివి అంబ నెందుకు పంపించేశావ్? ఆమె జీవితాన్ని నీవు నాశనం చేసినవాడివయ్యావే? నీ వామెను స్పృశించావ్? అప్పుడిక ఆమె నెవరు వివాహమాడతారు? సాళ్వుడు తిరస్కరించాడంటే... ఎందుకు తిరస్కరించడు? కాబట్టి ఆమెను నీవే స్వీకరించి ఆమెకు న్యాయం చేకూర్చు' - మన్నాడు.

అప్పు డాయనకి నే నెన్నోవిధాల నచ్చజెప్పి సమాధానపరచాలని చూశాను. కానీ, ప్రయోజనం లేకపోయింది. ఒప్పుకోకపోతే పోరుకు సిద్ధం కమ్మన్నాడు. ఇక నేరే గత్యంతరం లేక... ఇష్టంలేకపోయినా యుద్ధానికి అంగీకరించాను.

ఆ సమయంలో పరమపవిత్రురాలైన మాతల్లి గంగ నాకు ప్రత్యక్షమై - 'ఏ మాలోచించావ్? నేను పరశురాముని దగ్గరకు వెళ్లి ఈ యుద్ధం వద్దని ఆయన్ని ప్రాధేయపడి అడగదలచాను' - అంది.

అందుకు నే నామెతో పరశురాము డన్నదంతా చెప్పాను. కానీ ఆమె ఆ యుద్ధాన్ని వారించాలని శతవిధాల ప్రయత్నించింది... 'అయినా ఆమె కృతార్థురాలు కాలేకపోయింది. యుద్ధం తప్పలేదు. పరోపకారార్థమై గురు - శిష్యుల మధ్య సంభవించిన అపూర్వ పోరాటం అది, ఇద్దరు సమ ఉజ్జీల మధ్య జరిగిన ఘోరమైన సుదీర్ఘపోరాట మది. చివరికి మా గురువు, తాను ఓడిపోయినట్లు అంగీకరించాడు. నేనిక అప్పుడాయన చెంతకు వెళ్లి వందనం చేశాను. ఆయన నన్ననుగ్రహించాడు - మన్నించాడు.

అంబను పిలిచి - ''నేను చేయగల్గినదంతా చేశాను. నా శక్తియింతే... భీష్మునే శరణువేడుకో... అదొక్కటే నే చెప్పగలిగింది'' అన్నాడు.

అంబ సమ్మతించలేదు. ఆమె ఎంతోకాలం ఘోరతపం చేసింది. ఒకనాడు మాతల్లి గంగ ఆమెకు సాక్షాత్కరించి, ''ఎందుకమ్మా! నీవింతటి కఠోర తపమాచరిస్తున్నావని'' అడిగిందట - అప్పుడు అంబ - ''శివుని మెప్పించేందుకు, వరం పొందేందుకు... నేను భీష్ముని వధించాలి'' అందుకు,

''భీష్ముని వధించడమా... ఎందుకు''?

''నాకు జరిగిన అన్యాయానికి ప్రతీకారం తీర్చుకుందుకు, తనతో పోరాడిన పరుశురాముని యుద్ధంలో ఓడించినందుకు.''

''ఓసి దురాత్మురాలా! నీ మనస్సెంతటి దురాలోచనల్లతో నిండింది! దుశ్చింతతో చేస్తున్న తపం కాబట్టి నీ వెన్నటికీ అనుకున్నది సాధించలేవు. నీ వింతవరకూ చేసిన నీ తపమంతా కరిగి, నీరై - ఏరై ప్రవహించిపోవుగాక!

వర్షాకాలంలో ఏరై మిగతా ఎనిమిది మాసాలు ఎండి యేరింపులై పడి ఉందువు గాక! నీవో ఏరుగా, ఎవ్వరికీ తెలియకుందువు గాక! నీ నీరూ ఏ ఒక్కరికీ ఉపయోగపడకుండుగాక! ఇది నీకు నా శాపం...'' అంటూ అంబను శపించి గంగతల్లి అదృశ్యమైంది.

అంబ మత్స్యదేశంలో సిద్ధాశ్రమ భూముల్లో తపశ్చర్యలో ఉంటూండగా, ఒకనాడు గంగశాప ఫలితంగా ఆమె నీరుగా మారిపోయింది. కానీ తన తపోమహిమ వల్ల సగమే ఏరుగా మారింది. మిగతా సగభాగంతో తపశ్చర్య కొనసాగించింది.

అక్కడున్న ఋషులు ఆమె తపస్సును మాన్పించాలని ఎంతో ప్రయత్నించారు. కానీ, అంబ పట్టుదలతో తపం సాగించి, తన కఠిన తపస్సుతో పరమేశ్వరుని మెప్పించింది.

చివరికి శివుడు ఆమె ఎదుట ప్రత్యక్షమయ్యాడు.

''విచారించకు... నీ వీ జన్మలో కాదు - మరుజన్మలో భీష్ముని వధించగలదానవు'' - అన్నాడు. ఆమె అందుకు సంతృప్తిచెందలేదు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

''మరుజన్మలోనా? ఏం ప్రయోజనం? నాకప్పటికి నాలో ఈ ద్వేష స్ఫురణ ఉంటుందా? నే నతణ్ణి ఒకవేళ హతమార్చినా, పగతీర్చుకోగలిగానన్న ఆనందాన్ని పొందగలనో లేదో... ఇప్పుడే చంపి పగతీర్చుకుంటాను'' - అనేసరికి పరమేశ్వరుడు నవ్వి, 'ఏమాత్రం విచారించకు. నీ మరుజన్మలో నీకు నీగతం గుర్తుంటుందిలే. నీవు ద్రుపదుని యింట దుహితగా జన్మిస్తావు. కానీ, తరువాత పురుషుడుగా మారుతావు. భీష్ముని వధిస్తావ్'' - అని చెప్పి అదృశ్యమయ్యాడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఇక అంబ ఓపికపట్టలేకపోయింది. ఆమె సహనం సన్నగిల్లింది. ఆమె ఒక చితిని రగిల్చి, అందులో దగ్ధమైపోయింది.

ఆ తదనంతరం, ఆమె ద్రుపదుని యింట కుమార్తెయై జన్మించింది. తల్లికి ఆడ శిశువై జన్మించినా మగబిడ్డని ప్రకటించడం జరిగింది. ఆ విషయాన్ని తన భర్తకుగూడ తెలియకుండా గుట్టుగా ఉంచారు. 'శిఖండి' అని పిల్చేవారు. ఆమె ద్రోణుని వద్దనే విద్య నేర్చింది. లోకంలో అందరు ఆమెను పురుషుడుగానే గుర్తించారు. సంవత్సరాలు గడిచాయి. ఒక యక్షుడి దయవల్ల అంబకు పురుషరూపం కల్గింది... ఆ విధంగా ఆమెకు పురుషాకృతి లభ్యమైంది... ఆమె ద్రుపదుని యింట పెరిగి పెద్దవుతున్నట్లే, ఆమె గుండెల్లో నాపట్ల ద్వేషం, పగ రగిలి రగిలి సెగలవుతున్నాయి.

దుర్యోధనా! అదీ అంబ కథ. ద్రుపదుని కుమారుడనబడే... స్త్రీ పురుషుడూకాని ఆ శిఖండి స్త్రీగా ముందు పుట్టి పురుషుడైంది. నన్ను తాను చంపాలని వచ్చినా... నేను శిఖండి తో పోరాడను - అదీ నా శపథం. నేను స్త్రీతో యుద్ధం చెయ్యనన్నది నా శపథం కనుక శిఖండి తరువాత పురూషుడిగా మారినప్పటికి, పుట్టుకలో స్త్రీ, స్త్రీ పేరున్నా... స్త్రీ కవళిక లున్నా గూడా పోరాడనని నా ప్రతిజ్ఞ. అట్టివారిపై ఆయుధం ప్రయోగించను. శిఖండిని చంపననడంలో అదీ ఉద్దేశం.

'యుద్ధ ఘడియలు దగ్గరపడుతున్నాయి. సమయం పరుగులు తీస్తూంది... రేపటి ఉదయమే - యుద్ధం ప్రారంభం గదా! ఇవాల్టికి నిద్రపోదాం' - అన్నాడు భీష్ముడు.

ఉద్యోగపర్వం సమాప్తం

★ ★ ★





Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

బాలల మహాభారతం

నాల్గవ భాగం



భీష్మ పర్వం

మరియు

ద్రోణ పర్వం

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri



Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

Balala Mahabharatam Vol.3 (Telugu) Rs.25.00
ISBN 81-7120-673-5
ISBN 81-7120-318-3



Sri Vidyabharathi Book Centre, Sringeri